# Poḍapōtula kaḷārūpaṁ - sāhitya adhyayanaṁ

A Dissertation Submitted to the University of Hyderabad in Partial fulfilment of the Degree of Master of Philosophy in Telugu


By

PALLE PREMKUMAR

(reg.no 20HTHL07)

Supervisor

Dr. D. VIJAYA KUMARI

Department of Telugu

School of Humanities

University of Hyderabad

Hyderabad -500046

Telangana, India.


2022

# పొడపోతుల కళారూపం – సాహిత్య అధ్యయనం

(ఎంఫిల్ పట్టా కోసం హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వారికి సమర్పిస్తున్న పరిశోధన వ్యాసం)


**పరిశోధకుడు**

పల్లె ప్రేమ్ కుమార్

(20HTHL07)

**పర్యవేక్షకులు**

డా. డి. విజయ కుమారి

తెలుగు శాఖ

మానవీయ శాస్త్రాల విభాగం

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం

హైదరాబాద్ – 500046.


2022.

# DECLARATION

I, Palle Prem Kumar hereby Declare that this Dissertation Entitled "Podapotula kalarupam – Sahitya Adhyayanam" Submitted by me under the Guidance and Supervision of Dr. D. Vijaya kumari is my bonafide Research work and is free from Plagiarism. I also declare that is has not been submitted previously in part or in full to this university or any other university or institution for the award of any degree or diploma. I here by agree that my Dissertation can be deposited in Shodhganga/ INFLEBNET.

PALLE PREM KUMAR

(REG. NO. 20HTHL07)

DATE:

# CERTIFICATE

This is to certify that the dissertation entitled " **Podapotula Kalarupam – Sahitya Adhyayanam"** Submitted by **Mr. Palle PremKumar** bearing Regd. No. **20HTHL07** in partial fulfilment of the requirements for the awards of **Master of Philosophy** in Telugu bonafide work carried out by him under my supervision and guidance.

The dissertation has not been submitted previously in part or in full to this or any other university or institution for the award of any degree or diploma.

Further the student has passed the following courses towards fulfilment of course work required for MPhil (recommended by Doctorial Committee) on the basis of the following courses passed during his MPhil program.

| **Course code** | **Name of the Course** | **Credits** | **Pass/Fail** |
|---|---|---|---|
| HT600 | RESEARCH METHODOLOGY | 4 | PASS |
| HT601 | HISTORY OF TELUGU RESEARCH | 4 | PASS |
| HT602 | RESEARCH AND PUBLICATIONS ETHICS | 4 | PASS |
| HT603 | BROAD FIELD SPECIALIZED | 4 | PASS |

**DR.D. VIJAYA KUMARI**

(Research supervisor)

**Head, Department of Telugu**

**Dean, School of Humaities**

# కృతజ్ఞతలు

నాకు జన్మనిచ్చిన నా తల్లిదండ్రులు పల్లె లింగయ్య, వజ్రమ్మ, నా గురించి నిత్యం ఆలోచించే మా అక్కలు కళ్యాణి, సుజాత, మా బావలు వెంకటేశ్, సతీష్ గార్లకు ఆజన్మాంతం ఋణపడి ఉంటాను.

నా పరిశోధనకు మార్గదర్శిగా, పర్యవేక్షకులుగా నా జీవిత పాఠాలు నేర్పించిన డా॥ దాసరి విజయకుమారి గారికి, నా పరిశోధనాంశాన్ని అనుమతించి ముందుకు నడిపించిన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

డాక్టోరల్ కమిటి మెంబర్లుగా నాకు నిత్యం విలువైన సూచనలు ఇస్తూ ధైర్యాన్ని నింపిన ఆచార్య పిల్లలమర్రి రాములు గారికి, ఆచార్య జి. అరుణ కుమారి గారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు.

యం.ఎ.లో నాకు భోధన చేసిన మా తెలుగు శాఖ అధ్యాపకులు ఆచార్య శరత్ జ్యోత్స్నా రాణి గారికి ఆచార్య రేమిళ్ళ వెంకటరామకృష్ణ శాస్త్రి గారికి, ఆచార్య ఎండ్లూరి సుధాకర్ గారికి ఆచార్య యం. గోనానాయక్ గారికి, ఆచార్య పమ్మి పవన్‌కుమార్ గారికి, ఆచార్య డి. విజయలక్ష్మి గారికి, డా॥ బి. భుజంగరెడ్డి గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.

తెలుగు సాహిత్యంపై మక్కువ కలిగేలా నన్ను ప్రోత్సహించిన డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు డా॥ తండు కృష్ణ కౌండిన్య గారికి, ఆంగ్ల అధ్యాపకులు డి.ఎస్.ఎస్.ఆర్. కృష్ణ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

యూనివర్శిటిలో నాతో ఉండి నా బాగోగుల గురించి పరిశోధనలో నా వెన్నంటి సహకారం అందించిన పంబాల పర్వతాలు అన్న గారికి, క్షేత్ర స్థాయి పర్యటనలో నాకు సహాయం అందించిన నా మిత్రులు తూర్పాటి ఎల్లయ్య, చిత్తారి లక్ష్మణ్‌కు అలాగే నా తమ్ముడు కాంపెల్లి యశ్వంత్, అల్లుడు మనోజ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు.

మా తెలుగు శాఖలో ఇతర బోధనేతర సిబ్బంది మధు, విరేశం, కృష్ణ, సంజీవ గార్లకు, ఎంతో ఓర్పుతో నా వ్యాసాన్ని డిటిపి చేసిన వీనస్ ప్రింటర్స్ అధినేత వేణు జల్దా గారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు.

పల్లె ప్రేమ్‌కుమార్
పరిశోధకుడు

# ముందుమాట

"పొడపోతుల కళారూపం – సాహిత్య అధ్యయం" అనే అంశాన్ని పరిశోధనకు ఎంచుకున్నాను. విషయ సేకరణలో ఎదురైన ఇబ్బందులను ఎదుర్కొని, అందరి సహాయ సహకారాలతో ముందుకు నడిచాను. నిరంతరం విద్యార్థిగా ఎన్నో కొత్త విషయాలను పొడపోతుల వారికి గురించి తెలుసుకున్నాను. ఈ పొడపోతుల వారి గురించి సమాజానికి అంతగా తెలియదు. వారి ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సాంప్రదాయాలు వైవిధ్యమైనవి. వీటన్నిటిని ఎంతో శ్రమకూర్చి సేకరించాను.

నా పరిశోధన పరిధి నల్లగొండ జిల్లా, ఈ జిల్లా అనేక సాహిత్య విలువలకు ప్రతీకగా ఉంది. ఈ జిల్లా పరిధిలో నేను క్షేత్ర స్థాయి పర్యటనను చేసి వారి నుండి వాయిస్ రికార్డు రూపంలో, ఇతర మార్గాల ద్వారా స్వయంగా పొడపోతుల వారి నుండి విషయాన్ని సేకరించగలిగాను.

"పొడపోతుల కళారూపం – సాహిత్య అధ్యయం" అనే సిద్ధాంత వ్యాసాన్ని నాలుగు అధ్యాయాలుగా విభజించాను.

మొదటి అధ్యాయంలో పొడపోతుల వారు జంగమ కులంలో ఉప కులంగా ఉండడం, జంగమ పద వివరణ, చారిత్రక, సాహిత్య ఆధారాలు, ఆశ్రిత వ్యవస్థలో జంగములు, వారిలో ఉండే వివిధ శాఖల పరిచయాన్ని వివరించాను.

రెండవ అధ్యాయంలో కళా సాంప్రదాయంలో పొడపోతుల వారు, వారి పరిచయం, పొడపోతుల పద వివరణ, పొడపోతుల వారి కులోత్పత్తి గాథను, ఆశ్రిత వ్యవస్థలో వారు ఆచరిస్తున్న సాంప్రదాయాలను వివరించాను.

మూడవ అధ్యాయంలో పొడపోతుల కళారూపం యొక్క సాహిత్యాన్ని విశ్లేషణ చేశాను. వారు ఆరాధనతో ప్రదర్శించే ఈదమ్మ కథ, ప్రదర్శన రీతి, వారు ప్రదర్శనలో వినియోగించే వాయిద్యాల తయారీ, వారు చెప్పే కథలను వివరించాను.

నాల్గవ అధ్యాయంలో పొడపోతుల వారి సాంఘిక జీవన విధానాన్ని తెలిపాను. పుట్టుక, వివాహం, కుటుంబ జీవన విధానం, చావు తంతు, మిరాశి హక్కులు వంటి అంశాలను తెలిపాను.నేను క్షేత్ర స్థాయిలో స్వయంగా సేకరించిన అంశాలను యధాతథంగా పొందుపర్చాను.

ఇప్పుడు పొడపోతుల వారి గురించి తెలిపిన విషయాలు ఇవే పరిపూర్ణం కాకపోవచ్చు. ఈ పరిశోధనకు నేను పడిన శ్రమ వర్ణణాతీతం, ఎందుకంటే దాదాపుగా మారిన పరిస్థితుల మూలాన మౌఖిక సాహిత్యం దాదాపుగా అంతరించిపోయింది. కొన్ని ప్రాంతాలలో పొడపోతుల వారు బ్రతుకుదెరువుకోసం కళావృత్తిని వదిలి ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిపోయారు. కావున ఇంకా ప్రస్తావనకు రాని అంశాలు చాలానే ఉండి ఉండవచ్చు. పొడపోతుల వారి జీవన స్థితిగతులకు, సంస్కృతికి సంబంధించిన అంశాలు ఇంకా వెలుగు చూడాల్సిన అవసరం ఉంది.

పరిశోధకుడు

(పల్లె ప్రేమ్‌కుమార్)

# విషయ సూచిక


అధ్యాయం : 1 జంగమ వ్యవస్థ పరిచయం (1-17) పేజీ నెం

1.1. జంగమ వ్యవస్థ స్థూల పరిచయం 1

1.2. జంగమ సాహిత్య ఆధారాలు 1-6

1.3. జంగమ పురాణ ఆధారాలు 6

1.4. జంగమ వ్యవస్థలో వివిధ శాఖలు 6-10

1.5. ఆశ్రిత వ్యవస్థలో జంగములు 11-13

1.6. జంగమ చారిత్రక ఆధారాలు 13

1.7 జంగమ కులాల ప్రదర్శనా రూపాలు-కథలు 14-17

అధ్యాయం : 2. కళాసాంప్రదాయంలో పొడపోతుల వారు (18-22)

2.1. పోడపోతుల వారి పరిచయం 18

2.2. పొడపోతుల పద వివరణ 19

2.3 పొడపోతుల కళారూపము 20

2.4. ఆశ్రిత వ్యవస్థలో పొడపోతుల వారు 21-22

అధ్యాయం : 3. పొడపోతుల వారి కళారూపం - సాహిత్య విశ్లేషణ (23-111)

3.1. పొడపోతుల వారి ఈదమ్మ కథ 23-106

3.2. వాయిద్యాలు తయారీ 107-109

3.4. రంగస్థలం 109-110

3.5. పొడపోతుల వారు చెప్పే కథలు 110

3.6. పొడపోతుల వారి కథలు వాటి విశ్లేషణ 110-111

అధ్యాయం : 4. పొడపోతుల వారి సాంఘిక జీవన విధానం (112-130)

4.1. పుట్టుక 112-117

4.2. సమర్త ఆచారాలు 117-122

4.3. నిశ్చితార్థం 123

4.4. వివాహం 123-127

| | | |
|---|---|---|
| **4.5.** | కుటుంబ జీవన విధానం | **128** |
| **4.6.** | మిరాశి హక్కులు | **128** |
| **4.7.** | చావు తంతు | **129-130** |
| **5.** | ఉపసంహారం / ముగింపు | **131** |
| అనుబంధాలు.... | | |
| **1.** | ఇంటర్వ్యూ | **132-133** |
| **2.** | ఉపయుక్త గ్రంథ సూచి | **134-136** |
| **3.** | ఛాయ చిత్రాలు | **136-140** |

# పొడపోతుల కళారూపం - సాహిత్య అధ్యయనం

## 1. జంగమ వ్యవస్థ స్థూల పరిచయం

సమాజంలోని అసమానతలను నిరసిస్తూ ప్రజల మధ్య ఐక్యత భావాన్ని నెలకొల్పడానికి ఏర్పడినది వీరశైవం. వీరు బహుదేవతారాధన నిరసిస్తూ దేవుడిగా, శివభక్తునికి "జంగం" అనే పేరు వచ్చింది. జంగం అనే పదానికి వివరణ చూస్తే "తిరుగునది, భ్రమించునవి" అనే అర్థాలున్నాయి. జంగం అనే శబ్ధం "స్థావర అనే పదానికి వ్యతిరేకంగా ఏర్పడినా వీరశైవంతో, తర్వాత దీని అర్థం మారటం జరిగినది. జంగముడు అనగా శివరాధికుడు, శివభక్తుడు, లింగధారి లింగం ధరించి శివుని మాత్రమే పూజించే వారు అనే నిఘంటువు అర్థాలు కనిపిస్తున్నాయి. వీరశైవమతంలోని "గురు, లింగ, జంగమసేవ"' త్రిపుటిదాసోహమంటారు. శరీరాన్ని గురుసేవకి, మనసుని లింగారాధనకి, సంపాదన జంగాలకి అర్పిస్తేనే ఆధ్యాత్మికమై పరిపూర్ణత్వం ఏర్పడిన వారే జంగములు. అలాగే సర్వ వ్యాప్తి అయినవాడు. అహంకారాన్ని విడిచిపెట్టినవాడు, సర్వాన్ని ఆలింగనతో అధిగమించినవాడు సహజ జాగృతి ద్వారా సమాజంలో విలీనమైన తన వ్యక్తిత్వాన్ని త్యజించిన వాడు జంగముడని బసవేశ్వరుడు జంగమ పదాన్ని నిర్వచించాడు.[1] జంగములకు శివద్విజులు, శివబ్రాహ్మణులు అనే పేర్లు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం వీరు "జంగములు, జంగాలు, జంగాలలు" అనే పేర్లతో పిలవబడుతున్నారు.

### 1.2. సాహిత్యాధారాలు :

జానపద సాహిత్యంలో ప్రత్యేక స్థానాన్ని పొందిన కళాకారులు జంగములు. వారికి సంబంధించిన ఆధారాలను పరిశీలిస్తే వారి వృద్ధి, వారు సాహిత్యంలో ఏర్పరచిన కళాసంపద మనకి కనిపిస్తుంది. 12వ శతాబ్ధంలో విచ్చల విడిగా ఏర్పడిన కులాల మధ్య అసమానతలను తొలగించడానికి కులరహిత సమాజంగా తీర్చటానికి బలమైన సంకల్పంతో ఏర్పడినది వీరశైవం. వీరశైవ మతస్థులు ఆరాధించే దైవం శివుడు. అంటే ఈశ్వరుడిని ఆరాధించే వారి మతం వీరశైవం. వీళ్ళు వీరశైవాన్ని స్వీకరించిన నాటి కాలంలో "జంగం"లు గా పిలువబడినారు. వీరి ఏర్పాటుకు సంబంధించిన సాహిత్య ఆధారాలను 12వ శతాబ్ధంలో పాల్కురికి సోమనాథుడు పండితారాధ్య చరిత్ర పర్వత ప్రకరణంలో తమ వృత్తిని గానంగా ఎంచుకొని ప్రదర్శిస్తూ జీవనాన్ని సాగించే జానపద కళాకారులైన జంగాలను ఈ విధంగా వర్ణన చేశాడు.

---

1. బుడిగె జంగాల భాషా సాహిత్య సంస్కృతికాంశాల పరిశీలన - (పుట.15-16)

"భారతాధి కథల చీరమఱుగుల

నారంగా బొమ్మలనాడించువారు

కడునద్భుతంగా కంబసూత్రంగా

లడరంగా బొమ్మలనాడించువారు (పుట : 435)

లో ప్రస్తావన చేశారు.

పండితారాధ్య చరిత్రలో పాల్కురికి సోమనాథుడు "వృద్ధ జంగాలు, మిండ జంగాలను" వీరశైవులనే అర్థంలో వాడినట్లు తెలుస్తుంది. అలాగే మిండ జంగాలపై ఈ విధంగా వివరణ చేశారు.

"వినుతింప బసవన్న వెలసే లోకమున

వెండియొ మరియొక్క మిండ జంగముము

దండియై బసవన్న తరుణి గంగాంబ

గట్టిన హోలబట్టు పుట్టంబు వేడ" (పుట : 218)

కొఱవిగోపరాజు తాను రాసిన సింహాసన ద్వాత్రింశికలో మహేశ్వరుడిని జంగంగా వర్ణిస్తూ వారు శరీరంపై పులితోలును ధరించి, పామును మెడలో వేసుకొని, జడలు కలిగి సాక్షాత్తు పరమ శివుడిగా సుత్తి చేశారు.

"మొలపులి తోలును మేనం

బలుచని వెలిపూత యఱత పాములు పేరున్

తల మిన్నేరును జడలను

చలి వెలిగం గలుగు మేటి జంగము గొలుతును"

వేటూరి ప్రభాకర శాస్త్రి తాను రాసిన చాటుపద్యమణిమంజరిలో, వినుకొండ వల్లభరాయుడు జంగముల గురించి కొత్తెమ జంగమ బోడి తలకుం గ్రేగంటి చూపుసన్న దనరాక యేరింగింపుచు అని జంగముల ప్రస్తావ చేశారు.

పాల్కురికి సోమనాథుడు "జంగము" అనే పదాన్ని తమ కృతులలో వారి గురించి నీటిగా విభూతి రేఖలు పెట్టుకొని, నిలువు అంగి తొడిగి, తలకు రుమాల్‌ను బిగించి, సితారను వాయిద్యాన్ని భుజాన వేసుకొని సభలో నాట్యం చేస్తూ ప్రజలను ఆనంద పరుస్తారని, జంగముల దేషధారణని వివరించాడు.

"నీటుగా విభూతి రేఖలు దీర్చియు నిల్వుటంగీల్దొడిగి
వేటురుమాలాల్ పేటు పాగాల్వాల్లె వాటు లోనరదాల్చు
పొదమిగా చేబూని సితారా భుజమున ధరించీ
తరుణత తకయని నాట్యము సల్పుచు తంబుర మీటుచును
సంగతిగా సభ వారికెలాత్ల ప్రసంగ పూర్వకంగా
చెంగున దుముకుచు జంగములకు జీవనధముగా"

కూచిమంచి తిమ్మకవి తాను రాసిన వివిధ రచనలలో జంగముల వేషధారణ గురించి. పులితోలును ధరించి, శంఖములను గంటధారణను, చెవులకు కుండలములు రుద్రాక్షలను చెవులకు కుండలములు రుద్రాక్షలను కలిగిన జంగముల వేషధారణను వివరించాడు. అలాగే సమాజ జీవనంలో ఏర్పడిన జంగం,మాల దాసరి వంటి కులాల ప్రస్తావన చేశారు.

సీ. కక్షపాల పైడినట్లు చెత్తంబు
శంక సంఖ్యల మించు శంఖములను
పిండి గంటలును కేకి పించపు కుందెలు
ఛత్రముల్ పులితోళ్ళు చామరములను
యోగదదండంబులు యోగపట్టెడలను
గండ పెండేరములు కుండలములు
తనునవుల భూతి పూతలుకాని వస్త్రముల్
మేలైన రుద్రాక్ష మాలికలును

గీ. శ్వేత కేతనములు రుద్ర వీణియలును
పాత్రమగునట్టి రజతంపు పాత్రికలును
కేలుదామర బలువైన శూలములను
మొలక బంగారు గిలుక పావలును కలిగిన" [2]

ఈ విధంగా జంగాల గణం వచ్చిందని కవి వర్ణించాడు. అలాగే పార్వతి వల్లభ శతకం. కుక్కుటేశ్వర శతకంలో కూడా వివరణ చేశారు.

"అబ్బబ్బా కిందటే దప్పయ్య తీర్తాన
జోలె జంగమ కిస్తి సోలెడప్ప
సాతాని జియ్యల సతికితే పోయిస్తి
కొల్లగా గుల్లేడు సల్ల బొట్టు

2. రాజశేఖర విలాసం – (పుట : 1–167)

లంక సత్తెల వాడు పొందకాస పొగిడితే
మాలదాసరి కిస్తి మానే దూడ
లేదాలు వాగితే యెల్లుబొట్టయ్యకు
కొలకుండా దోసెడు కొర్రలిస్తి ”

అని కొన్ని కులాల ప్రస్తావన కనిపిస్తుంది.

బసవేశ్వరుడు మరణించిన తర్వాత ఏదైతే కులరహిత సమాజం కోసం ఏర్పడిన వీరశైవం 13వ శతాబ్దికి ఒక కులంగా స్థిరపడిపోయింది. ఈ విధంగా కులాలుగా ఏర్పడిన విధానం పైనే కవులు తన రచనలలో పేర్కొన్నారు. క్రీ.శ. 16వ శతాబ్దంలో బైచరాజు వేంకటనాథ కవి రాసిన పంచతంత్రం కావ్యంలో జంగాలలోని రెండు రకాల కులాలను పేర్కొన్నారు. వారిలో ఒకరు శివపారాయణులని, తెరనాటకపు జంగాలను జానపద కళలను ప్రదర్శించే వారిగా గుర్తించవచ్చని వివరించారు.

కీ॥శే॥ 17వ శతాబ్దాంలో పాలవేకరి కదిరిపతి శుకసప్తతి లో జంగమురాలను (మహిళ) అతిసహజంగా వివరించాడు. మహిళ జంగమురాలు మగ్రిపూలు పుసిన జడల దిండు, చింతకాంతా విభూతి రేఖ, సందిట రుద్రాక్ష పూసలు, నాగబెత్తం, తామ్రపు నంది ముద్ర ఉన్న ఉంగరం, జన్నిదపు వాటు యోగపెట్టె కలిగిన వేషధారణ కలదని వివరించాడు.

క్రీ॥శ॥ 18వ శతాబ్దంలో అయ్యలరాజు నారాయణమాత్యుడు రాసిన “హంసవింశతి”లో జాతర సందర్భంలో జంగమ కులాలలో “ఊర జంగాలు, తెరనాటకపు జంగాలు” అని రెండు వర్గాలు ఉన్నట్లు ప్రత్యేకంగా పేర్కొన్నాడు. విదేశీయుడైన కల్నల్‌కాలిన్ మెకంజీ (1134-343) కైఫీయత్తుల్లో జంగాలపల్లె కైఫియత్ జంగాల కన్వీశ్వరులకు మట్ల అనంతరాజు పొలం ఇచ్చినందున అక్కడ వెలిసిన గ్రామము జంగాలపల్లె అయినట్లు స్థానిక చరిత్రలో తెలుస్తుంది.

1958లో బిరుదురాజు రామరాజు గారు జంగాలకు తెలంగాణలో బుడిగ జంగాలలని పేరు వీరు వాయించే వాయిద్యం పేరు బుడిగె వీరందరూ శైవులని, శైవ సంబంధ కథలని మాత్రమే చెబుతుంటారు. వీటినే జంగం కథలని అంటారు.

దేనువకొండ వేంకటాచార్యులు వారు రాసిన జంగం కథల్లో జంగాల వేషధారణ, వాయించే వాయిద్యాల వివరణ, బుర్రలే బుడిగెలు గుమ్మెటలనే పేరుతో కనిపిస్తున్నాయి. అయితే వీరు క్రమణే మారుతున్న సమాజ పొడకలలో శైవయేతర కథలను కూడా చెప్పి జీవనము సాగిస్తున్నారని వివరణ చేశారు. [3]



*3. తెలుగు జానపద గేయ సాహిత్యం - (పుట .805)*

1968లో మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి గారు దాసరులందరూ వైష్ణవులైనట్లే జంగాలందరూ శైవులు, వీరు జంగం కథలు చెబుతారని, వీరు చెప్పేటప్పుడు బుడిగే వాయిద్యాన్ని విశేషంగా ఉపయోగిస్తున్నారు. కావున వీరిని బుడిగె జంగాలలు అనే పేరు వచ్చినట్లు తెలిపారు.[4]

1977లో నాయని కృష్ణమూర్తి గారు "జంగం" శబ్ధం పుట్టుపూర్వోత్తరాల గురించి, జంగం కథల గురించి, జంగాల గురించి, బుడిగె జంగాల గురించి ప్రస్తావన చేసింది. జంగం వారు చెప్పునట్టి కథలే శైవ లేదా శివపరమైన కథలుగా, జంగం కథలుగానే పేర్కొనబడ్డాయి. వీరు పాట పాడుచూ పొట్టనింపుకునే జాతులలో జంగం కులం వారు ఉన్నారు. వీరు వాయించే వాయిద్యం బుడిగె వీరిని జంగాలన్నారనే వివరణ చేశారు.[5]

1983లో డా॥ అర్వీయస్ సుందరం గారు జంగాలు ఈనాటి వారు కారు. ప్రాచీన కాలం నుండి జానపద సాహిత్యం వీరి వల్ల ఊపిరిపోసుకుంటూ ఉంది. మొదట వీర శైవ సంబంధ కథలను మాత్రమే చెప్తూ, రాను రాను శైవేతర కథలు చెప్పటానికి అలవాటు పడ్డారని వివరణ కనిపించింది.[6]

1992లో వై.పి. రాజు గారు "బుర్ర కథలు – సామాజిక స్పృహ" అనే పరిశోధన గ్రంథంలో బుర్ర కథలకు మూల వివరణ చేస్తూ 1941 నుండి నేటి వరకు సంఘ ప్రయోజనాన్ని ఆశిస్తూ సమాజాన్ని తమ వంతుగా ప్రభావితం చేస్తూ, సామాజిక స్పృహని కలిగిస్తున్న బుర్ర కథకి మూల రూపమే "జంగం కథలు" అని ఈ కథలను చెప్పే వారే జంగాలు అని కనుక వీటికి జంగం కథలని పేరు వచ్చిందని వివరించారు.

శ్రమ జీవనాన్ని సంబంధించిన పాల్కురికి సోమనాథుడి నిర్వచనంలో జంగం ప్రస్తావన చేసినట్లు ఆచార్య పిల్లలమర్రి రాములు గారు వివరణ చేశారు.

"వలయుం గృహ వాణిజ్యకు
శల విద్యావరత్రనములు సలుపగా సద్భ
క్తులవర్ధం మహాత్మా అని
అర్థార్థము వ్యవసాయం
బర్థము జంగమహితార్థమదియున్ సద్భ
క్త్యర్థము, సద్భక్తియు ము
క్త్యర్యం, బటు గానవలయు వ్యవసాయమిలన్"

అని శ్రమించడం భక్తితో సమానమని బోధించారు.[7]

---

*4. ఆంధ్ర నాటక రంగ చరిత్ర – (పుట .205)*

5. తెలుగు జానపద గేయాలు – (పుట. 21-27)

6. ఆంధ్రుల జానపద విజ్ఞానం (పుట.39)

7. తెలుగులో భక్తి కవిత్వం –సామాజిక విశ్లేషణ వ్యాసం (ఆచార్య పిల్లలమర్రి రాములు గారు)

## 1.3 పురాణాధారాలు :

హెచ్చుతగ్గులు లేని వ్యవస్థకై నిర్మితమైనది వీరశైవం. శివుడిని దైవంగా భావిస్తూ తమ జీవనాన్ని అత్యంత భక్తి నిష్టలతో పూజించేవారు. తరువాత వీరశైవులనే "జంగం" లుగా శివ జంగములుగా పిలువబడినారు.

13వ శతాబ్దం నాటికి "జంగం" అనేది ఒక కులంగా స్థిరపడినది. అయితే ఈ జంగం వ్యవస్థ గురించి వెలువడిన పురాణాల్లో కొన్ని ఆధారాలను పండితులు వివరించారు. పాల్కురికి సోమనాథుడు తాను రాసిన రచనలలో భక్తినిష్టలతో సేవానిరతి చాటుతున్న సందర్భంలో అతిథిగా "జంగముడు " వచ్చినట్లు ఆధారాలు కనిపిస్తున్నాయి. బసవేశ్వరుడు తన భార్య చీర విప్పించిన, మహేశ్వరుడిని మహిమ ప్రభావం వాళ్ళ అనేక చీరలు కప్పేసినట్లు తెలుస్తుంది. మడివేలు మాచయ్య కథలో ఇతను బసవేశ్వరుడికి సమకాలికుడిగా ఉన్నట్లుగా రజక కులస్తుడు. జంగములు అతిథిగా వచ్చిన వారికి బట్టలిచ్చినట్లు తెలుస్తుంది. కంచిలో సేవానిరతితో భక్త సిరియాళ ఆధ్యంతరం జంగములకు సేవనిరతితో సేవించి, ఆతిథ్యం ఇచ్చే భక్తుడు, ఒక దినం తన ఇంటికి వచ్చిన జంగముని కోరిక మేరకు తన కుమారుడిని ఆహారంగా పెట్టి తన భక్తిని చాటుకున్నాడు. అలాగే గుణపాలుడి కథ, మోళిక మారయ్య కథలో కూడా జంగముల ప్రస్తావన ఉంది. వీర శైవం ఉధృతంగా ఉన్న రోజులలో తమ భక్తి మహిమలతో జంగమ లింగ రూపులై అనన్యసాధులై వెలుగొంది, అత్యంత ప్రాధాన్యాన్ని పొందారు. [8]

పురాణాలలో శివుడు పార్వతీదేవి అంతర్యాన్ని తెలుసుకోవడానికి జంగమదేవర వేషంలో వెళ్ళినట్లు, రామాయణంలో రావణాసురుడు సీత అపహరణ ఘట్టంలో జంగమ దేవర వేషంలో బిక్షాటన చేసినట్లు తెలుస్తుంది. యాదవుల కుల దైవం కొమరెల్లి మల్లన్న లోక కళ్యాణార్థం కేతమ్మని జంగమ వేషంలోనే వివాహం చేసుకున్నట్లు పురాణాలు చెప్తున్నాయి.

## 1.4 జంగమ వ్యవస్థలో వివిధ శాఖలు :

క్రీ.శ. 13వ శతాబ్దం నాటికి "జంగం" శబ్దం కులవాచకంగా మారింది. ఇదే క్రీ.శ. 17 నాటికి అనేక ఉపకులాలలుగా చీలింది. మొదట్లో జంగాలలో 4 విభాగాలు ఉండేవి అవి.

8. బసవ పురాణం (పుట.16-22)

1. మఠపతులు
2. స్థావరీకులు
3. గణాచారులు
4. మడపతులు

**<u>మఠపతులు :</u>**

మఠాలకు అధిపతులుగా ఉండి, వీర శైవ మతాన్ని ప్రచారం చేసేవారు. వీళ్ళు బ్రహ్మచారులై వైవాహిక సుఖాలను విడిచి శివలింగార్చనలో ఉండే వారని తెలుస్తుంది.

**<u>స్థావరికులు :</u>** గృహస్థులు, వీళ్ళు లింగాయతులకు పురోహితులుగా ఉండేవారు.

**<u>గణాచారులు :</u>** మఠపతులకు శిష్యులుగా వారి ఆజ్ఞానుసారం గ్రామాల్లో తిరిగి పూజా కార్యక్రమాలు చేస్తూ వారిచ్చే కానుకలు గ్రహించేవారు.

**<u>మడపతులు :</u>** వీరు గణాచారుల వలె మఠపతులకు సహాయకులుగా ఉంటూ జంగమ సమాజంలో అధికులుగా భావింపబడే లింగాయతులకు కర్మకాండలు నిర్వహించేవారు. [9]

కులాతీతమైన మతాన్ని బసవేశ్వరుడు స్థాపించిన అతని మరణాంతరం ఈ జంగమ వ్యవస్థ కులాలు, ఉపకులాలుగా చీలిపోయి విబేధాలు ఏర్పడినాయి. ఈ విధమైన విభేదాలతో నాలుగు విభాగాలు ఏర్పడ్డాయి. జంగాలు, లింగ బలిజలు, వృత్తికులాల వాళ్ళు, చివరి విభాగంలో నిమ్నజాతి కులాలు చేరినాయి. జంగాలు లింగాయతులకు గురువులుగా ఉన్నారు.

లింగాబలిజలు వీళ్ళు తమ కన్న తక్కువ కులంగా ఇతరులను భావించి ప్రత్యేక సమూహంగా ఏర్పడ్డారు. వీరు నేటికీ తెలంగాణ, మహారాష్ట్ర,. కర్ణాటకలో ప్రభుత్వాలను శాసించేవారుగా ఉన్నారు. ఈ నాలుగు విభాగాలు వీరశైవమతంలో చేరిన క్రమానుసారమైన విభజనను కలిగి కొనసాగుతున్నాయి.

17వ శతాబ్దికి కులాలుగా చీలిన, 20వ శతాబ్ధంకు అది క్రమేణా అనేక కులాలుగా చీలినట్లు సృష్టంగా కనిపిస్తుంది. మొదట ఏర్పడిన జంగమ విభాగం నుండి క్రమేణ 4 కులాలుగా విభజన చెందాయి. అవి.

1. జంగం
2. మాల జంగం
3. బేడ జంగం
4. బుడిగె జంగం

---

*9. బుడిగె జంగాల భాషా సాహిత్య సాంస్కృతికాంశాల పరిశీలన – (పుట. 15-16)*

## జంగం :

జంగం వారిలో గౌరవనీయులైన వారిని జంగమయ్య లేదా జంగమ దేవరగా పిలుస్తారు. ఈ కులం వారిలో మాల జంగం, బేడ జంగం, బుడిగె జంగం అనేవి నిమ్నకులాలలోచేరితే, జంగం కులం మాత్రమే వీటన్నిటికంటే అత్యున్నత గౌరవాన్ని పొందిన, జీవన విధానంలో ఆర్థికంగా,. విద్యలో మాత్రం ఈ నాలుగు కులాలు ఒకే రకంగా పరిగణలో ఉన్నాయి. ఈ కులాల్లో ఎన్ని చీలికలు, అవరోధాలు ఏర్పడిన వాటికి బీజమైన వీరశైవాన్ని వాటి పద్ధతులను అవలంబిస్తూ జీవనం సాగిస్తున్నారు. అసమానతలు లేని సంఘాన్ని నిర్మించడమే ధ్యేయంగా ఏర్పడిన తర్వాత కాలంలో వీరశైవులంతా మళ్ళీ కులాల పరిధిలోకి రాక తప్పలేదు. అయిన “జంగం” కులం ఒక కాండంగా నిలిచింది.

## మాల జంగం :

నిమ్న కులాలల్లో అధికులమని భావించే వారు మాల జంగం వారు. వీరశైవం స్వీకరించిన తర్వాత మాలలకు ఈ జంగం మత గురువు. వారి ఇంట్లో పుట్టుక మొదలు చావు వరకు జరిగే అన్నీ కార్యక్రమాల్లో ఈ మాల జంగం నిర్వహిస్తాడు. అలాగే జంగమయ్య లాగే వీరు మెడలో లింగాధారణ చేస్తారు. తొలి రోజుల్లో వీరశైవాన్ని బ్రాహ్మణులు మొదలుకొని నిమ్మకులాల వరకు వీరశైవేతరులైన, తమ తమ కులతాల కంటే వీరశైవాన్ని స్వీకరించని వారిని తక్కువ వారిగా భావించేవారు. అలాగే మాల కులం నుంచి వీరశైవాన్ని గ్రహించిన, జంగం అనే పదాన్ని తమ కులం చివర చేర్చుకుని, వీరశైవులుగా మిగతా వారిని తక్కువగా చూసేవారు. వీరు తమ జీవిత కాలంలో బుడిగె జంగాలు,మాల,మాదిగ మొదలైన కులాల వారికి కర్మకాండల నిర్వహణ చేస్తారు.

## మాదిగ జంగం :

మాదిగ జంగం ప్రారంభంలో మాత్రమే వీరి ఉనికి ఉన్నట్లు తెలుస్తుంది. వీరశైవ మత ప్రారంభంలో బసవేశ్వరుడు తాను ఎంచుకున్న ఎనిమిది కులాల్లో మాదిగ జంగం అనే వ్యక్తి ఉన్నట్లు తెలుస్తుంది. వీరు మాదిగ కులం వారికి కర్మకాండలు చేస్తారు. అయితే వీరు తన కులం ఉనికి నిలుపుకోలేకపోయారు. మాల జంగం వారు నేటికీ తన ఉనికిని చాటుతున్నారు. మాదిగ జంగం అనే ప్రత్యేక కులం తెలుగు నేలలో లేదు. వీరశైవులైనప్పటికీ వీరిని మాదిగలు అనే పేరుతో పిలుస్తున్నారు.

## బేడ జంగం :

జంగం కులం నుండి విడిపడిన ఉపకులాల్లో ప్రత్యేకమైన కులం బేడ జంగం. బ్రిటీష్ పరిపాలన కాలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సర్కార్ జిల్లాల్లో వీరి ఉనికి సంబంధించిన వివరణ కనిపిస్తుంది. బేడ అనగా కన్నడ నాడ "యాచన, వేటాడు, వద్దు " అనే పదాలు అర్థాలుగా ఉన్నాయి. అలాగే వీరు కర్మకాండల సమయంలో చనిపోయిన వారి పేరు పై పాడినప్పుడు సంభావనగా "రెండణాలు" స్వీకరించేవారు. అదే వీరి కులం ముందు చేర్చినట్లు ఉంది. నేటి ఆధునిక కాలంలో వారి ఆర్థిక స్తోమతను బట్టి కానుకలు స్వీకరిస్తారు. కొన్ని కులాలల్లో ఇలా కొందరు వారు తీసుకొనే కానుకలను బట్టికూడా పేర్లు వచ్చాయి. ఈ బేడ జంగం కులస్తులు విభూతి, లింగధారులు, వీరు కార్తీక మాసంలో లింగధారణ చేయించుకుంటారు. బేడ జంగం యొక్క సంప్రదాయాలు జంగమ ఉప కులాల్లో ప్రత్యేకంగా నిలిచాయి.

## బుడిగె జంగం :

జానపద సాహిత్యంలో తమకంటూ ప్రత్యేక స్థానాన్ని నిలుపుకున్నది బుడిగె జంగం. వీరు సాహిత్యం జానపద సాహిత్యానికి అత్యంత వినోదాన్ని చేర్చింది. బుడిగె వాయిద్య విశేషణాన్ని ఉపయోగించి ప్రదర్శనిస్తూ జీవనాన్ని సాగిస్తున్నారు. వీరిని మొదట బిరుదురాజు రామరాజు గారు పేర్కొన్నారు. వీరశైవుల్లోని స్థావరీకులు జంగమయ్యలుగా స్థిరపడినారు. అలాగే వీరశైవాన్ని స్వీకరించిన మాలలు మాల జంగాలైనారు. వీరశైవులైన వారు మాంసాన్ని తినరు. కానీ దానికి వ్యతిరేకంగా వేటను వృత్తిగా చేసుకొని మరికొందరు బేడ జంగాలైనారు. బుడిగె వాయిద్య విశేషణాన్ని ఉపయోగిస్తూ కథలు చెబుతూ జీవనాన్ని సాగిస్తున్నారు. జంగం కులంలో వీరు ప్రత్యేకంగా వేరు చేయబడిన వారు. ఈ విధంగా బుడిగెజంగాలనే పేరు వాడుకలోకి వచ్చింది.

ప్రధానంగా ఈ జంగమ ఉపకులాలు తమ ప్రత్యేకతను చాటడానికి వివిధ కళారూపాల్ని ప్రదర్శన చేస్తున్నారు. బుడిగె జంగాలలో వీరు బుడిగె వాయిద్య విశేషణాన్ని ఉపయోగించి తమ కళాప్రదర్శన సాగించడం వల్ల వీరికి వివిధ రకాల పేర్లతో పిలవడం జరిగినది. ఫలితంగా వీరు కూడా తమ గౌరవసూచికంగా పేర్లను అలాగే కొనసాగించారు. వారిలో కొన్ని ముఖ్యమైన జంగాలు ఉ ర జంగాలు, గణాయుత జంగాలు, శివ జంగాలు /శ్రీ జంగాలు / సిరి జంగాలు, పిరికి జంగాలు, గంట జంగాలు, మిండ జంగాలు, ముకెబర్ల జంగాలు.

## ఊర జంగాలు:

ఒక ఊరిలో స్థిర నివాసం ఏర్పరచుకున్న జంగాలే ఊర జంగాలు. వీరిలో వేంకట నాథ కవి జంగాలు" కడవోని తెరనాటకపుటూరు జంగాలు" అని వేరు వేరు కులాలను పేర్కొన్నారు. వీర శైవాన్ని ప్రచారం చేస్తూ తెర నాటకాలు ఆడుతారని, ఊరిలో స్థిర నివాసం ఏర్పర్చుకుంటారు. నిమ్న కులాలకి పౌరోహిత్యం నిర్వహించేవారుగా ఉన్నారు. ఆ తరువాత వీరినే ""బుడిగె జంగాలు" గా పిలుస్తున్నారు.

## గణాయుత జంగాలు :

జంగమ కాలంలో మాల జంగం ఉపకులంగా చీలిన క్రమేణా వీరిలోకూడా రెండు ఉ పకులాలుగా విభజన చెందారు. వీరే గణాయుత జంగం, స్థావర జంగం, ఈ స్థావర జంగాలే నేడు జంగమ దేవరగా లేదా జంగమయ్యలుగా గౌరవాన్ని పొందుతున్నారు. గణాయుత జంగాలు బుడిగెలు ఉపయోగించి కథను చెప్పటం వంటి ద్వారా బుడిగె జంగం కుల నామంతో పిలువబడుతున్నారు. [10]

## సిరిజంగాలు / శ్రీజంగాలు / శివ జంగాలు :

జంగమయ్య కులం (స్థావర జంగం) నుంచి అటు జంగం నుండి తమను వేరుగా గుర్తించడానికి ప్రచారంలోకి వచ్చిన పేర్లు, నిజానికి "జంగం" శబ్దం శైవుడనే అర్థాన్ని ఇచ్చిన, "శివ" అనే పదాన్ని ముందుగా చేర్చుకొని తమను "శివ జంగాలు"గా పిలుచుకున్నారు. అలాగే గ్రామాల్లో వీరు కళా ప్రదర్శన చేసేటప్పుడు వీరికి కానుకలు, గౌరవ మర్యాదలు అపారంగా పొందేవారు. అందువల్ల తమకు ప్రత్యేకంగా గౌరవంగా చెప్పడానికి కొన్ని విశేషణాలు చేర్చుకొని "శ్రీ జంగాలు" గా పిలువడినారు. తరువాత వీరే "సిరి జంగాలు" గా స్థిరపడినారు. నేటి పరిస్థితుల ఫలితంగా వీరికి బుడిగె జంగాలనే పేరు ఉన్న, కొందరు వయోవృద్ధులు నేటికీ శివజంగాలుగా చెప్పుకుంటున్నారు.

## ఈత ముక్కల జంగాలు :

ఈ జంగాల ఉనికి సంబంధించి మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి తదితరులు పేర్కొన్నారు. అయితే వీరు పశ్చిమ గోదావరి జిల్లాలో "ఈత ముక్కల' గ్రామంలో స్థిరనివాసం వల్ల వీరికి ఈత ముక్కల జంగాలనే పేరు ప్రాచుర్యంలోకి వచ్చింది. వీరు ఊరిపేరుతో ప్రసిద్ధులైనారు.

---

10. బుడిగెజంగాల భాషా సాహిత్య సాంస్కృతికాంశాల పరిశీలన – (పుట : 23–39)

T

## మిండ జంగాలు :

బసవేశ్వరుడు కావళ్ళలో ముప్పట ఓగిరములు పంపుతుండగా పన్నెండు వేల మంది మిండ జంగాలు వేశ్యల ఇండ్లలలో ఉండి భోగించేవారని తెలుస్తుంది. ఫలితంగా వీరికి మిండ జంగాలనే పేరు వచ్చింది.[11]

## పిరికి జంగాలు :

జంగాల యొక్క స్వభావం ఆధారంగా వీరికి పిరికి జంగాలు అనే నామం వచ్చింది. వీరు గ్రామాలలో పంట పొలాల్లో కూరగాయలను దొంగిలించి, తమ జీవనాన్ని సాగిస్తారు. అలాగే వీరికి గొడవలు అంటే ఊరు విడిచివెళ్తారు. ఫలితంగా వీరికి పిరికి జంగాలు అనే పేరు వచ్చింది కానీ, పిరికి జంగాల ఉనికి ఎక్కువగా ప్రచారంలో ఉంది.

## గంట జంగాలు :

వీరు ఒంటరిగా జంగమ దేవర వేషంలో ఇంటింటికీ తిరిగి యాచన చేస్తారు. సాంబ సదాశివ శంభో శంకర అంటూ శంఖాన్ని పూరిస్తూ, నంది మకుటం గల గంటను వాయిస్తూ, బసవేశ్వరుని సూక్తులను బోధిస్తూ జీవనం సాగిస్తారు.

## ముకెబర్ల జంగాలు :

కాకతీయ రాజ్య పరిపాలనలో వారి ఆస్థానంలోని వంధి మాగధులుగా ఉన్న వారు ముకెబర్ల జంగాలు

"హైరో సైరో - బిట్రో నిట్రో

జగితగా - బిట్రో నిట్రో'

అనే మకుటంతో బిట్రోనిట్రో పదం కంచు జాగటంపై వినసొంపుగా వినిపించేది. వీరు బిట్రేశ్వరుడు. నీట్రేశ్వరుడు అనే దేవుళ్ళను పూజిస్తారు. వీరు శైవులు అవ్వడం ద్వారా వీరి ఇలవేల్పులు శివపార్వతులను స్తుతిస్తూ, పాట ప్రారంభంలో ఇష్టదైవాన్ని పూజించే సంప్రదాయం కలదు.[12]

## 1.5 అశ్రిత వ్యవస్థలో జంగాలు :

ఒకే వ్యక్తే కాక కులం అనే సామాజిక సమూహం మరొక కులాన్ని ఆశ్రయించుకొని ఉంటే ఆ కులాన్ని "అశ్రిత కులం" అంటారు. దానికి ఆశ్రయం ఇచ్చి, దానాన్ని అందించే కులం దాతృకులం. ఈ రెండింటి మధ్య నున్న వ్యవస్థ ఆశ్రిత వ్యవస్థ. ఒక కులం వారు మరొక కులం వారిని కీర్తిస్తూ వివిధ సేవలందిస్తూ దానాలు స్వీకరించి జీవనోపాధి పొందే వ్యవస్థ.

11. బసవ పురాణం - (పుట. 55)

12. తెలుగు జానపద కళారూపాలు - (పుట-623)

ఆశ్రితుడు అనే పదానికి "ఆశ్రయించిన వాడు, అవలంబించిన వాడు, ఆధారముగా చేసుకొనిన వాడు" అనే అర్థాలున్నాయి. ఈ ఆశ్రిత వ్యవస్థ పుట్టుక వీరశైవ మతకాలంలోనే (12వ శతాబ్ధం) దీనికి ఆవిర్భావం ఏర్పడింది. నిజానికి ఒక కులం అనే సామాజిక వ్యవస్థ యొక్క ఆధారాలను కనుగొనటం కష్టతరమైనది. ఎందు కంటే అనేక పరిణామాలు, పద్ధతుల ప్రభావం వల్ల కాలక్రమేణ ఏర్పడినవి ఈ వ్యవస్థలు. ఫలితంగా ఖచ్చితంగా ఋజువులు చూపించలేము. కులపురాణం అందించే అంతర్గత ఆధారాల మూలంగా ఆశ్రిత వ్యవస్థ ఉనికి 12వ శతాబ్ధంలోనే ప్రారంభం అని చెప్పడం జరిగినది. ఈ ఆశ్రిత వ్యవస్థ ప్రధాన కర్తవ్యం కులకీర్తనం. ఇది ఎప్పుడు మొదలైనదో తెలిస్తే ఆశ్రిత వ్యవస్థ ప్రారంభం మనకు తెలియజేయడానికి కొంత వరకు ఉపయోగపడతాయి.

క్రీ॥శ॥ 18వ శతాబ్ధంలో ఆశ్రిత వ్యవస్థకి సంబంధించిన ఆధారాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. కానీ, అంతకు ముందు కూడా ఈ వ్యవస్థ మనుగడలో ఉన్న ఆధారాలు లభ్యం కాలేదు. ఫలితంగా అడిదం సూరకవి రామలింగేశ శతకంలో ఆశ్రిత కులాల గురించిన వివరణ కనిపిస్తుంది.

"జంగాల పాలు దేవాంగుల విత్తంబు
కాపు విత్తంబు పంబకాని పాలు"

అంటూ ఆశ్రిత సంప్రదాయం, ఆశ్రిత కులాల ప్రస్తావన చేశారు. ఆశ్రితుల ప్రధానంగా కుల పురాణాల్లో కులం, పుట్టుక, వృత్తి అవసరం వల్లనే ఏర్పడినది. ఈ వృత్తి దేవతల అవసరం కోసం ఏర్పడింది. ఇది గొప్పది దీనిని ఆచరించే వారు గొప్పవారు అని దాతల వంశావిర్భావాన్ని అభివృద్ధిని మహత్తును కీర్తించుట అనేది వీరు చేస్తున్న సేవ.

నిజాం ప్రభుత్వం తన పరిపాలన సౌలభ్యం కోసం చేసిన జనాభా లెక్కల్లో ప్రధానంగా కుల వర్గాల్ని "ఐదింటిని" పేర్కొన్నారు. వ్యవసాయ వర్గం, వృత్తివర్గం, హస్తకళాకారుల వర్గం, గ్రామ సేవకుల వర్గం, సంచారకులు, కళాప్రదర్శకుల వృత్తివర్గం అనే ఐదు రకాల ప్రధాన విభజనలో ఆశ్రిత కులాలు అన్నీ ఐదవ విభాగంలో చేర్చారు. దీనిలో భిన్న వృత్తి వర్గాల కింద బ్రాహ్మణులు, జంగాల వంటి పురోహిత కులాలు, గోసాయి జోగిని వంటి భక్త కులాలు దాసరి కులాల వారు ఉన్నారు. అయితే ఈ వర్గంలో జంగమ కులాన్ని చేర్చారు. జంగం అనేది చారిత్రకంగా కులం కాదు. భిన్న కులాల శివ భక్తులందరూ జంగములై తరువాత ఏర్పడిన పరిస్థితుల మూలంగా జంగమ కులంగా ఏర్పడినది.

ఆశ్రిత వ్యవస్థలో దాతృకులం, అశ్రిత కుల సంబంధం. దాని కథాగానం ఒక వ్యక్తికి మరొక వ్యక్తికి మధ్య యాదృచ్ఛికంగా జరిగే చర్య కాదు. అది అశ్రిత వ్యవస్థలో భాగం. ఇది అశ్రితులకు, దాతలకు మధ్య శాశ్వత సంబంధాన్ని తెలిపేది. దాతలకు ఇచ్చే సంభావనని "కట్నం, ఆర్ధికట్నం, మిరాసి, వంత, వతను. ఇలవరస"' అనే పేర్లతో వాడుకలో ఉన్నాయి.[13]

ఈ వ్యవస్థలో వివిధ కులాల ప్రస్తావన చూస్తే జంగాలు రెడ్లను , యాదవులను యాచిస్తే, అద్దపోళ్ళు కేవలం మంగలి కులం వారి వద్ద,విప్ర వినోదులు బ్రాహ్మణుల వద్ద, గౌడజెట్టి, జెట్టోళ్ళు గౌండ్ల కులం వారికి ఇలా ఒక దాతలకు, అశ్రితులకు నియమైన పద్ధతులను కలిగి గొలుసు వ్యవస్థ గా నిలబడింది.[14]

## 1.6 చారిత్రక ఆధారాలు :-

జంగములకు సంబంధించిన చారిత్రక ఆధారాలను పరిశీలిస్తే వీరశైవులుగా ఉన్న కొన్ని రాజ వంశాలలో జంగముల ఉనికి ఉన్నట్టు తెలుస్తుంది. వీరి పరిపాలన కాలంలో జంగములకు రాజాస్థానాలలో ఉన్నతమైన స్థానాన్ని, గౌరవాన్ని పొందినట్లు తెలుస్తుంది. అలాగే జంగములకు కొన్ని అగ్రహారాలను దానం చేసినట్లు కొన్ని శాసనాలు ఉన్నాయి. జంగమ వ్యవస్థ ఒక సామాజిక ప్రయోజనం కొరకు ఏర్పడి ఉన్నతమైన గౌరవాన్ని పొందింది.

క్రీ.శ. 1235 లో నల్లగొండ జిల్లా మల్లేపల్లి శాసనములో సారంగధర సింహాసనాధీశ్వరుడైన నీలకంఠ బంగారు స్వామికి శ్రీశైల పీఠం జంగమ గురువులకు దానం చేసినట్లు పేర్కొనబడింది. విజయనగర కాలంలో బిక్షగాండ్రపై గణాచారి పన్ను అనే వృత్తి పన్ను విధించారు. అలాగే జంగములకు మత పన్ను విధించినట్లు తెలుస్తుంది. ఈ విధంగా అనాడు పూజించే గౌరవాన్ని ఇచ్చినట్లు తెలుస్తుంది.[15]

---

13. తెలుగులో కుల పురాణాలు అశ్రిత వ్యవస్థ – (పుట. 20–30)

14. తెలుగులో కుల పురాణాలు అశ్రిత వ్యవస్థ – (పుట. 33)

15. ఆంధ్రుల చరిత్ర – (పుట. 18)

## 1.7 జంగమ కులాల ప్రదర్శన రూపాలు :

వీర శైవాన్ని ఉధృతంగా ప్రచారం చేయడం కోసం ఏర్పడిన వ్యవస్థ, ఇది ప్రధానంగా శివుడిగా ఆరాధ్య దైవంగా వీరశైవ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకుపోవడానికి ప్రధాన కర్తవ్యంగా సాగింది. ఆనాటి  కాలంలో పలు రాజాస్థానాలలో కీర్తించే పాటలు, వంశ కథానుక్రమాన్ని చెబుతూ ఉండేవారు జంగములు. వీరు తర్వాత కాలంలో గ్రామాలలో పూజింపబడే దేవతల కథలు, ధైర్యంగా పోరాడిన వీరుల చరిత్రను గుర్తు చేస్తూ పాటలు పాడుతూ ఉంటారు. చనిపోయిన పితృ దేవతల జ్ఞాపకం చేస్తూ పాడతారు.వాటిలో సర్వాయి పాపడు, కాటమరాజు, దేశింగు రాజు కథ, బల్లూరి కొండయ్య, శివకుమానికి కథ, భట్టి విక్రమార్కుని కథ,  సారంగధర వంటి 80కి పైగా కథల్ని చెబుతూ ప్రజలను అలరింపజేస్తూ తమ జీవనాన్ని సాగిస్తున్నారు.

జంగములు తమ జీవనోపాధికి ఎన్నో రకాల కళారూపాలను ప్రదర్శిస్తూ జీవనయానంలో గడుపుతూ నివసిస్తున్నారు. అయితే వీరు ఏదో ఒక కళారూపాన్ని ప్రదర్శించడం కాకుండా అనేక ఇతర కళారూపాలను అనుసరించడం వల్ల వీరికి వృత్తి వైవిధ్యం ఏర్పడింది. ఏ కాలంలో ఏ కళారూపం ప్రజామోదం పొందుతుందో ఆ కళారూపాన్ని ఆప్రాంతంలో వృత్తి వేషాలుగా పేర్కొన్నారు. ఫలితంగా ఒక వ్యక్తి ప్రదర్శించే కళారూపాలని, అనేక మంది కలిసి చేసే కళారూపాల్ని పేర్కొన్నారు. ఇవే నేటికీ ఆచరణలో కొనసాగుతున్నాయి. వీటిలో తుపాకీ రాముని వేషం. బ్రాహ్మణ వితంతు వేషం, బాల సంతు వేషం, కోయపంతు వేషం ముఖ్యమైనవిగా ఉంటే ఎక్కువ  మంది ప్రదర్శింపబడే కళారూపాలు శారధ కథలు, తోలుబొమ్మలాటలు, వీధి బాగోతాలు, పగటి వేషాలు, కాటి పాపల వేషాలు, పొడపోతు వేషాలు ఇలా అనేకమైన కళారూపాలను ప్రదర్శిస్తున్నారు. వీటిలో ముఖ్యమైన కళారూపాలను పరిశీలిస్తే వాటి ప్రదర్శన రూపాన్ని, ప్రజలను ఎలా చేరవేసే వారో తెలుస్తుంది.

## తుపాకీ రాముని వేషం :

తెలంగాణ ప్రాంతంలో అత్యంత ప్రజాదరణ కలిగిన వేషం తుపాకీ రాముని వేషం.జంగములలో అత్యంత ఆకర్షణ కలిగి, హాస్యంతో కూడినది ఈ కళారూపం. సమాజంలో గొప్పలు చెప్పటం, ఎదుటి వ్యక్తులను చేత పట్టుకుని వారిని పొగడడం వంటివి ఈ కళారూపంలో కలదు. శిష్టనాటకాలలో విధూషకులు. వీధి భాగవతాల్లో హాస్యగాడు లేక ఆసిగాడు పేరుతో తోలు బొమ్మలాటల్లో గాందోళిగాడు లేక కేతిగాడు లాంటి వాటి లాగా ఈ వేషం ప్రజాదరణ

పొందింది. ప్రధానంగా జంగం, హరికథల్లో హాస్యం కోసం పిట్టకథలు చెప్పటం వంటిది చేస్తారు. ఇదే లత్కోర్ సాబ్ వేషం, పిట్టలదొర వంటి పేర్లతో ప్రజలకు దగ్గర అయింది. అయితే తుపాకీ రాముని వేషం ప్రధానంగా హాస్యాన్ని పుట్టించేది అయిన కొన్ని సందర్భాలల్లో వారి దయనీయ స్థితిని వివరించడం వంటిది ఈ కళారూపం ప్రాముఖ్యత "ఇంట్ల కోడికేతమంటే బదిత్తులు లేకుండయినయ్ మాపుదింటే రేపు లేదు, రేపు తింటే మాపు లేదు లేకుండా పోయింది. అందుకొరకు బిక్ష వసూలు చేస్తున్నాం" అంటూ తమ పరిస్థితిని వివరిస్తాడు.

ఈ కళారూపం తెలంగాణలో అన్ని జిల్లాల్లో ప్రజాదరణ పొందింది. తర్వాత పరిస్థితుల్లో ఈ కళారూపం కేవలం జాతర్లు, పండుగలు వంటి ప్రత్యేక పరిస్థితుల్లో నేడు అరుదుగా కనిపిస్తుంది.

## బాలసంతువేషం :

తెలంగాణ ప్రతి పల్లెల్లో పేరెన్నికగన్న వేషధారణ. సూర్యోదయం కాకముందే తెల్లటి వస్త్రాధారణ వినసొంపైన గంటనాదంతో ప్రజలను నిద్రలేపేది. వీరు తెల్లవారుజామున గుడిలోని గంటలాగా మంగళప్రదమైన ఘంటనాదం వినిపించడం వల్ల జానపదులు వీరిని ప్రసన్నం చేసుకొని తన పనులు చేయడం ప్రారంభిస్తారు. గంటను విరామం లేకుండా కొడుతూ కుశలవుల జన్మ వృత్తాంతాన్ని పాడుతారు. అయితే బాలసంతువారు అందరి కళాకారుల లాగా కాక ఊరంతటా ఒకే పాట పాడుతూ దీవెనలు ఇస్తూ యాచన చేస్తుంటారు. ఉదయాన కాంతిని మోసుకవచ్చే సూర్యునిలా బాలసంతు దీవెనలు ఇస్తూ జీవనోపాధిని పొందుతారు.

## శారద కథలు / జంగం కథలు :

తెలంగాణలో జంగములు చెప్పే కథలను "శారద / జంగం కథలు అంటారు. అలాగే రాయలసీమలో ఈ కథలని "తందాన కథలు" అని కూడా అంటారు. ప్రధానంగా తెలంగాణలో గాయకులు వాడే తంబురాని "శారద" గా భావిస్తారు. అయితే కథా ప్రారంభంలో వీరు సరస్వతిని శారదా పేరుతో స్తుతించడం వల్ల వీరికి శారదకాళ్ళుగా పేర్కొన్నారు.

శారద వరుసలు, జంగం వరుసలు వేరు వేరు అని పూర్వ పరిశోధకులు వివరణ చేశారు. జానపద కళలల్లో కథకు సంబంధించినవి కొన్నైతే, మిలిగిని జానపద కళల కంటే విస్తృతమైన పరిధిని కలిగి ఉన్నాయి. నేటి ఆధునిక కాలానికి కొన్ని కళారూపాలు అదృశ్యమవుతున్న, మరికొన్ని కథా ప్రక్రియ కళారూపాలు పూర్వం లాగే కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. తాంబూరా, బుడిగెలతో కథకుడు లీనమై పాడుతే జానపదుడు ఎంతో ఇష్టంగా ఈ కథలని వింటాడు.

## తోలు బొమ్మలాటలు :

13వ శతాబ్ధం నుండి తోలుబొమ్మలాటల ప్రస్తావన, ప్రదర్శనలు కొనసాగుతున్నట్లు పాల్కురికి సోమనాథుడు, నాచన సోమన, శ్రీనాథుడు వంటి కవుల కావ్యాల్లో ప్రస్తావించబడిన ప్రజారంజక కళారూపం. అనేక కళలు కలిసిన ఈ కళారూపం ప్రజా హృదయాల్లో అభిమానాన్ని పొందినది. దీనిని అరెవాళ్ళు ప్రధానంగా ప్రదర్శన చేస్తారు. వీరి నుంచి నేర్చుకోబడినవారు జంగములు.

ఈ కళారూపాలలో 5 నుండి 10 మంది దాక ఉండి తెర వనుక వైపు ఉండి బొమ్మలను ఆడిస్తూ సంభాషణలు జరుపుతారు. అలాగే సంగీత వాయిద్యాలని కలిగి తర్వాత కథను రక్తికట్టించేలా ప్రదర్శలిస్తారు. అయితే వీరికి వంశానుక్రమంగా రాకపోవడం వల్ల జంగముల ప్రధాన కులం వారి కన్నా వీరు వైవిధ్యంతో ప్రదర్శన సాగిస్తారు. ఎవరి పాత్రలు అయిన పురుషుడే కథ నడిపించే ప్రస్తావన జంగములలో కనిపిస్తుంది. అన్ని కళారూపాల లాగా తోలుబొమ్మలాటది ఇతరుల నుండి నేర్చుకొని ప్రదర్శన సాగించడంతో నైపుణ్యాన్ని పొంది ఉన్నారు. ఫలితంగా కొన్ని సంవత్సరాల నుండి తమ వృత్తినే జీవనాధారంగా పెట్టుకున్నారు. ఈ కళారూపం నేడు నేడు అంతరించే దశలో ఉంది. [16]

పూర్వం భాగవత కథాంశాలు ప్రదర్శించే వారు భాగవతులు వారి ప్రదర్శనలు భాగవతాలు.నాటక క్రమాన్ని అనుసరించి వీధిలో జరిగే ప్రదర్శన కాబట్టి వీధి నాటకం అన్నారు. ఆరు బయట, బహిరంగ ప్రదేశాలల్లో జరిగే ఆట అయినందు వల్ల బయలాట అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి రాజుల కాలం నాటి ఒక చాటువును ప్రస్తావించారు. శ్రీనాథునితో లేక సమకాలికునిదో అయిన ఆ చాటువులో భాగోతాల గురించి వుంది. భాగోతాల బుచ్చిగాడు అచ్చము స్త్రీ లాగే వేషం వేసి ఆకర్షణీయంగా ఆడుతుండే వాడని, పాడుతుండే వాడు అని వివరించారు. [17]

## పగటి వేషాలు :

జానపద కళల్లో విశేషంగా జనాదరణ పొందిన మరో పక్రియ పగటి వేశాలు వీరినే "బహురూపుల వాళ్ళు" అంటారు. పగటి పూట తమ వేషాన్ని కట్టి ప్రజల ముందు ప్రదర్శన సాగిస్తారు. జాయపసేనాని నృత్తరత్నావళిలో బహురూపాన్ని దేశినృత్యంగా 10 శ్లోకాల్లో నిర్వచించాడు. ఆహార్య,

---

*16). బుడిగె జంగాల భాషా సాంస్కృతికాంశాల పరిశీలన -(పుట : 88) &*
*తెలుగు వారి జానపద కళారూపాలు (పుట : 144)*
*17. ఆంధ్రుల సాంఘిక చరిత్ర - (పుట : 168)*

వాచిక, అంగికాభియాల చేత లోకావస్థలను నిరూపించడమే బహురూపకం అని తెలిపారు.[18]

పగటి వేషగాళ్ళు ఆయా పాత్రలకు తగిన వేషాన్ని తగిన భాషను, భాషకు తగిన భావాభినయాన్ని ప్రకటించి ప్రదర్శనను ఉత్సహపరుస్తారు. బ్రాహ్మణ వితంతువు, పిట్టల దొర మొదలైన వేషాలకు ప్రత్యేక సారాన్ని వివరిస్తారు.

## కాటిపాపల వేషాలు :

జానపద బిక్షుక గాయకులల్లో ప్రజలను ఆకట్టుకునేలా చేసిన వారికి చేరువైన వారు కాటిపాపల వారు. సాధారణ ఆశ్రితుల లాగ కాకుండా శవసంస్కార సమయాల్లో యాచన హక్కు ఉంటుంది. కనికట్టు విద్యతో శ్రోతలను, వీక్షకులను ఆనందింపజేస్తారు. నల్ల రంగు కలిగిన పొడవాటి గౌను ధరిస్తారు. తలమీద అంగుళం పొడవు, పావుళ అంగుళం వ్యాసం ఉన్న చిన్న చిన్న ఇత్తడి రేకులతో అలరింపబడి ఉంటుంది. మెడలో పూల దండలు వేసుకోవటంతో పాటు రుద్రాక్షమాలను కూడా వేసుకుంటారు. నడుముకు చిరుగుటలను, నొసటన విభూతి రేకలు పెట్టుకొని ఉండే వేషాధారణ ఉంటుంది. చనిపోయినప్పుడు సమాధి దగ్గర కానుకలను అడిగి తీసుకుంటారు. అలాగే ఇంద్రజాల విద్యతో వీక్షకులను ఉత్సహపరుస్తారు. వీరు తెలుగు రాష్ట్రాల్లో తక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది.

ఈ విధంగా జంగములు ప్రదర్శిసున్న జానపద కళారూపాలన్ని వేటికి అవి ప్రత్యేక రూపాన్ని ఏర్పర్చుకొని తరతరాలుగా జానపదులుగా సుఖ సంతోషాలతో కథలను ప్రదర్శిస్తు వీక్షించే ప్రేక్షకులను ఆనందపరుస్తారు.

---

*18. తెలుగు నాటక వికాసం – (పుట : 164)*

# కళా సాంప్రదాయంలో

# పొడపోతుల వారు

# 2. కళా సాంప్రదాయంలో పొడపోతుల వారు

## 2.1 పొడపోతుల వారి పరిచయం :

మనదేశంలో ప్రాంతాలు చారిత్రకంగా, సాంస్కృతికంగా బలమైన నేపథ్యాన్ని కలిగి ఉన్నాయి. అలాగే మన తెలుగు ప్రాంతాలు కూడా విభిన్నమైన కళారూపాల్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతున్నాయి. ఈ విధంగా ఏర్పడిన కళలు ఏవైనా పూర్వీకుల నుండి వారి జీవన సంస్కృతిని తెలిపేదిగా ఉంటాయి. నేడు జనంలో ఉన్న కళారూపాలు అన్ని జానపద కళారూపాలే. ఈ విధంగా మనం ఏర్పాటు చేసుకున్న ఈ కళాసంపద కనుమరుగై పోతుంటే మరికొన్ని జాతి సంస్కృతికి ఒక గుర్తుగా నిలుస్తున్నాయి. ఇందువల్ల వృత్తి పురాణాగాథకారులు ఎంచుకున్న వైవిధ్యమైన కళారూపాలు ప్రదర్శన కళారూపాలుగా మార్పు చెందాయి. ఈ కళారూపాలే సమాజంలో ఉన్న కులాలకు వృత్తిరూపాలుగా ఏర్పడి జీవనాన్ని సాగించేలా కొనసాగుతున్నాయి. సమాజంలో ఉన్న ప్రతి కులానికి వృత్తి పురాణం ఉన్నట్లే వాటిని ప్రదర్శించి ఆనందాన్ని ఇచ్చే వారు చాలా మంది ఉన్నారు. ఈ కళారూపాల్ని ప్రదర్శించే వారు ఆయా కులాల వారి గోత్రాలు చెప్పటం వీరి విధి. యాదవుల బిక్షుక గాయకుల్లో పొడపోతుల వారు ఒకరు. వీరు యాదవుల కుల గోత్రాలను. దేవత సంబంధ గాథలను చెబుతూ జీవనాన్ని సాగిస్తున్నారు.[19]

జానపద పరిశోధకులు డా॥ తంగిరాల వెంకట సుబ్బారావు గారు "'కాటమరాజు కథలు' లో ఈ విధంగా పేర్కొన్నారు. విశాఖ పట్టణం మండలాన యాదవులకు గురువులుగా ఒక ప్రత్యేక తెగ ఉంది. వీరిని పొడపోతుల వారని పిలుతురు,. ఎన్. యాదగిరిశర్మ "మందెచ్చులు, పొడపోతుల వాళ్ళు, పీకిలి, గొల్లసుద్దులు వంటి యాదవ బిక్షుక గాయక శాఖకి చెందిన వారని పేర్కొన్నారు. ప్రాంతాల వారిగా పిలిచే విధానాన్ని "పొడపోతుల >పొడపోత్రం >పొగడ పొత్తర్లు > పొడుతులు" అని వివరించారు.

## *కులోత్పత్తి కథ :*

యాదవుల కున్నా అనేక మంది ఆశ్రితకులాల్లో పొడపోతుల వారు ఒకరు. వీరి పుట్టుక గురించి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. "పూర్వకాలంలో ఒక గొర్ల కాపరి తన గొర్రెలను గ్రామ పొలిమేరలో నిలిపి కాపలా కాస్తుండేవాడు. ఆ ఊరు శివారు ప్రాంతంలోమంద దగ్గరలో శారదకాంద్రు స్త్రీ నివాసం ఉండేది ఈ మంద యాజమానికి, ఆ స్త్రీకి పరిచయం పెరిగి రహస్య సంబంధం ఏర్పడింది. ఈ యాజమాని వల్ల ఆమెకి నెల తప్పటంతో కులం వారు ఆమెని సాంఘికంగా బహిష్కరించారు. తప్పని పరిస్థితుల్లో

---

*19. జానపద కళారూపాల్లో వృత్తి పురాణాలు – (పుట : 244)*

మంద యాజమాని ఊరికి వెలుపలనే నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వారిద్దరికి ఒక బాలుడు పుట్టాడు.అప్పుడు మంద యాజమాని బాలుడి పోషణకు ఒక పొడపోతులున్న మేకని, పోతుని ఇచ్చాడు. పొడలున్న మేకని పెంచుకోవడం వల్ల "పొడపోతుల వాడు" అనే పేర్కొచ్చింది. ఆయన సంతతే ఈనాటి పొడపోతుల వారు. వీరి పుట్టుక యాదవ కులానికి సంబంధం ఉండడం వల్ల యాదవ కుల గాథలు ప్రచారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. పొడపోతుల వారు మందెచ్చుల వారిలాగే పుట్టుక, కథ ప్రదర్శనలో కొద్దిపాటి వైవిధ్యం ఉంది. మందెచ్చుల వారే కొన్ని సందర్భాలల్లో పొడపోతుల వారిగా చెప్పుకుంటారు. [20]

ఈ విధంగా పొడపోతుల వారే జానపద క్షేత్రంలో తమకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకున్నారు. వీరు కేవలం యాదవ కులానికి ఆశ్రితులుగా ఉంటూ, వారి దేవతల కథలను చెబుతుంటారు. ప్రధానంగా యాదవ కుల గాథలతో పాటు, వారు పౌరాణిక కథలలోని పాత్రలకు తగిన అలంకరణ చేసుకొని వారి కళను ప్రదర్శిస్తారు.

## 2.2 పొడపోతుల పద వివరణ :

పొడపోతుల వాళ్ళు, పొడ పోత్రపు వాళ్ళు, పొడపోత్రపు వాళ్ళు అనే వివిధ పేర్లతో పిలుస్తున్నారు. జానపదుల మనుగడలో ప్రతి కులానికి అవి ఏర్పడిన విధానం వారి పేర్లలలో అర్థాలు కలిగి ఉంటుంది. వాటికి కుల పురాణాలు, మరికొన్నిటికి చారిత్రక ఆధారాలుంటాయి. మరికొన్ని జానపదులలో మౌళికంగా ప్రాచుర్యంలోకి వచ్చినవే నేటికీ పిలువబడుతున్నాయి. వీటికి స్పష్టమైన ఆధారాలు లభ్యం కావు. జనసమూహంలో పిలువబడుతున్న వాటినే వినియోగిస్తారు. అలాంటి జనబాహుళ్యంలో పిలువబడుతున్న వారు పొడపోతుల వారు.పూర్వం వీరు కథాగానం చేయడానికి వెళ్ళే సందర్భంలో పొడవైన తన ఒంటి నిండా మచ్చలు కలిగిన ఒక మేకపోతుని ఎంచుకునే వారు.మేకపోతు అనేది వారి గాంభీర్యానికి సూచికంగా ఉంటుంది. వీరు గ్రామాల్లోకి వస్తున్నప్పుడు జనులు పొడపోతుల వారు వస్తున్నారు అనే విధంగా జానపదంలో వీరు "పొడపోతుల వారు" అనే పేరు వాడుకలోనికి వచ్చింది [21.] అలాగే అనేక ప్రదేశాలలో గొర్రెల మంద లేదా దేవత ఉత్సవాలు ఇలా అనేక క్రతువులు నిర్వహించడానికి వీరు శరీరంపై పొడలు /చారలు కలిగిన మేక పిల్లను గావు కోసం ఎంచుకొనే వారు. [22]

---

20. జానపద కళారూపాల్లో వృత్తి పురాణలు– (పుట: 245)

21. తుర్పాటి.సంజీవయ్య – ఎల్లారెడ్డిబావి

22. తెలంగాణ జానపద కళారూపాలు – విహంగ వీక్షణం ఆచార్య భక్తవత్సలరెడ్డి

## 2.3 పొడ పోతుల వారి కళారూపం :

పొడపోతుల వారు యాదవులకు ఆశ్రితులుగా జీవనాన్ని సాగిస్తున్నారు. యాదవుల వద్దకు యాచనకి వెళ్ళినప్పుడు వారు వారి కుల దైవాలను ఆరాధిస్తూ పాడుతూ వారి కుల పురాణాన్ని వినిపిస్తుంటారు. పొడపోతుల వారు ఎంచుకున్న కాలాన్ని బట్టి నాలుగు సంవత్సరాలకి ఒకసారి వీరు యాదవుల వద్దకు వస్తారు. వీరు వచ్చిన సందర్భంలో నేరుగా మందల వద్దకే వెళ్తారు. మందలకు వ్యాధి సోకినప్పుడు ప్రత్యేకంగా వీరిని పిలిపించుకుంటారు. మంద యాజమాని పోడపోతుల వారితో ఉన్న సాహిత్యంతో కల్లు లేదా సారాయిని వారితో తెప్పించుకుంటారు. తర్వాత ఒంటిపై నూలు లేకుండా కొన్ని సార్లు నడుముకు తువాలని కట్టుకుంటారు. దిశాంబరంగా ఉండి గంగ స్తోత్రాన్ని చదివి వారి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. మంద చుట్టూ 9 సార్లు తిరిగి కల్లు లేదా సారాయిని భక్తియుతంగా వాటిపై చల్లుకుంటూ మంద చుట్టూ తిరుగుతారు. దీని ద్వారా మందకి సోకిన వ్యాధి తొలగిపోయి ఆరోగ్యంగా ఉంటాయని యాదవుల నమ్మకం. ఈ విధంగా చేసినందుకు కానుకగా యాదవులు తమ మందలోనుంచి ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న మందలో నుండి ఒక యాటని కానుకగా ఇస్తారు.

పొడపోతుల వారు క్రమేణా యాదవుల ఇండ్లలో బాగా లేనప్పుడు కూడా పిలిపించుకుంటారు. ఇండ్లలో ఉన్న దుష్టశక్తులు పోతాయని వీరి నమ్మకంగా ఉంటుంది. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో కథలు చెప్పాలి అని యాదవ పెద్దలు కోరిన వారు వచ్చి ప్రదర్శన చేస్తారు. ఈ విధంగా ఆశ్రిత వ్యవస్థ యాదవులకు పొడపోతుల వారికి విడదీయరాని సంబంధం కన్పిస్తుంది.

## కుల దేవత వద్ద కళా రూప ప్రదర్శన :

పొడపోతుల వారు ప్రత్యేకంగా చేసే కార్యక్రమం ఇది. గ్రామాల్లో యాదవుల కుల దైవం పెద్దమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి పండుగ యాదవులు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారు. ఈ పండుగలో పొడపోతుల వారు గుడి చుట్టూ 9 లేదా 11 సార్లు తిరుగుతారు దీనినే "పోలి" అంటారు. "పోలి" పూర్తి అయిన తర్వాత పొడలు కలిగిన మేకపిల్లను లేదా గొర్రెను మెడ భాగం దగ్గర నోటితో గొంతును రెండు లేదా మూడవ సారికి పంటితో చీల్చుతారు. దీనినే "గావు" పట్టడం అంటారు. అలాగే నోటితో పొట్ట భాగాన్ని చీల్చి పేగులను జంధ్యం మాదిరి ధరిస్తారు. దాని కాలేయాన్ని నోటితో పట్టుకొని గుడి చుట్టూ మరోసారి 9 లేదా 11 సార్లు తిరుగుతూ ప్రదర్శన చేస్తారు. ఈ విధంగా కార్యక్రమానికి గాను యాదవులు కానుకగా కొంత పారితోషకాన్ని ఇస్తారు. ఈ కార్యక్రమం ప్రత్యేక భక్తి నిష్టలతో పొడపోతుల వారితో యాదవులు నిర్వహిస్తారు. [23]

---

23. చిత్తారి ఎల్లయ్య - మల్లేపల్లి, నల్లగొండ

## 2.4. ఆశ్రిత వ్యవస్థలో పొడపోతుల వారు :-

కుల పురాణాలు అందించే సమాచారం ఆధారంగానే ఆశ్రిత వ్యవస్థ ఏర్పడిన విధానం తెలుస్తుంది. 12వ శతాబ్ధంలో ఈ వ్యవస్థ పురుడు పోసుకొని అనేక సంచార జాతులకు ఆశ్రిత కులాలకు జీవనాధారం అయింది. అయితే ఆశ్రిత వ్యవస్థలో అనేక కులాలు తమ కంటే ఎక్కు జీవన స్థితిగతులు ఉన్న కులాలని ఆశ్రితంగా యాచన చేస్తున్నారు. ఫలితంగా నేటికీ వీరశైవ మతవిర్భావ పరిస్థితులు మొదలైన పరిణామక్రమాలను తెలుసుకోవడానికి ఆశ్రిత వ్యవస్థ ఒక దిక్సూచిగా కనిపిస్తుంది.

జంగం వ్యవస్థని పరిశీలిస్తే ఈ వ్యవస్థ ఒకనాడు మత అవసరాలకు, తమ మత భావాలను సామాన్య జనానికి చేరువగా ఉండేందుకు ఏర్పడితే అది క్రమంగా మత ప్రాబల్యం తగ్గడం మూలంగా ఒకకులానికి ఆశ్రితులుగా తమ కళను వారి ఎదుట ప్రదర్శిస్తూ వారి కుటుంబ జీవనాన్ని కొనసాగించే వారుగా ఉన్నారు. అలాగే ఈ అశ్రిత వ్యవస్థలో ఒక వృత్తి కళాకారుడు ఫలానా వారికే కళాసేవ, కథాగాన సేవ చేసి ప్రతిఫలం తీసుకోవాలనే నియమం ఎవరింటికి వెళ్ళిన కథ చెప్పి కానీ, పాట పాడి కానీ కానుక తీసుకోగలిగిన కులాలు ఉన్నాయి. వీరి కళా పదర్శనకి ప్రత్యేక కులం నియతంగా నియమింపబడింది. అన్నపూర్ణ కావడి మోసే వాళ్ళు, సాధు హరిదాసు, పాముల వాళ్ళు, ఇలా చాలా మంది కళాకారులు ఈ వ్యవస్థలో ఉన్నారు.

జంగమ కులంలో ఉపకులంగా ఉన్న పొడపోతుల వారు యాదవులకు ఆశ్రితులుగా ఉన్నారు. యాదవులకి వారి ప్రధాన దేవతల యొక్క కథల్ని భక్తిపూర్వకంగా, ప్రదర్శనకి తగిన వేషధారణ కలిగి వారి ఇళ్ళ దగ్గరకి వెళ్ళి కథాగానం చేస్తారు. వీరు చెప్పే కథలు యాదవులవి అయిన గ్రామంలోని ప్రతి ఒక్కరు తిలకిస్తారు. ప్రధానంగా యాదవ కులదైవం పెద్దిరాజు పెద్దమ్మ కథని ఎక్కువగా ప్రదర్శిస్తారు. పొడపోతుల వారు సంచార జీవులుగా ఉండి కొన్ని గ్రామాలను తమ పరిధిగా, హక్కుగా ఎంచుకుంటారు. ఈ హక్కును వీరికి రాగిపలకలపై వీరి కుల దేవత సాక్షిగా వారికి హక్కుగా ఉన్నట్లు వారికి ఇస్తారు. దీనినే "మిరాశి హక్కు" కూడా అంటారు. ఈ విధంగా తమకంటూ ఒక విభజన రేఖ వలన హక్కుగా ఉన్న గ్రామాలలో ఇతర తమ కులస్థులని వెళ్ళనివ్వరు. అలా వెళ్ళడం తప్పుగా భావిస్తారు. వీరు యాదవుల ఇంటికి వెళ్ళినప్పుడు వారి కుల

పెద్దలని కలిసి కథాగానం చేయడానికి కావాల్సిన ఏర్పాట్లను వారికి చెబుతారు. తర్వాత ఒక ప్రత్యేకమైన స్థలాన్ని ఏర్పాటు చేసుకొని కథాగాన ప్రదర్శన చేస్తారు. యాదవులు కూడా పొడపోతుల వారు వచ్చినప్పుడు తానుతిన్న లేకున్న యాచనకి వచ్చినప్పుడు తమకు ఉన్నదానిలో కొంత వరకు దానం చేస్తారు. ఇలా దానం చేయడం కూడా ఒక హక్కుగా కలిగి ఉంటారు. ఈ విధంగా ఇరుకులాల వారు స్నేహపూర్వకంగా నేటికీ కొనసాగుతున్నారు. ఈ ఆశ్రిత వ్యవస్థ పూర్వం జరిగిన విధంగా నేడు జరగడం లేదు. నూతనంగా వచ్చే తరాలు యాచనకు స్వీకరించడానికి ఇష్టపడకపోవడం వంటిది జరుగుతుంది. ఇప్పుడు కేవలం తమ పూర్వీకుల నుండి కథాగానాన్ని నేర్చుకున్న వారే నేడు ఆశ్రిత వ్యవస్థలో భాగమై యాచన చేస్తున్నారు.

# పొడపోతుల వారి

# ఈదమ్మ కథ

# 3. పొడపోతుల వారి ఈదమ్మ కథ

## ఈదమ్మ కథ :

తెలంగాణ ప్రాంతములో సప్త గ్రామ దేవతలలో ఒకదేవతగా పరిగణింపబడుతుంది. ఈమె అనంత కాలాల శక్తి స్వరూపిణి. పొడపోతుల వారు భక్తినిష్టలతో చెప్పే కథలలో "ఈదమ్మకథ" ఒకటి. మాంధాత చక్రవర్తికి, ఈదమ్మకి మధ్య జరిగిన వృత్తాంతం ఇది. పొడపోతుల వారు యాదవ కుల దేవత అయిన గంగాదేవితో వీరు కథను ప్రారంభిస్తారు.

గంగాదేవి ప్రార్థన :

"శరణు శరణు మా కన్నా తల్లి శాంబావిరాణి శాంబావి రాణి
శరణు జూడు మా కన్నతల్లి దేవి మాయమ్మ గంగా మాయమ్మా
ముందుగా యాదవులకు ముమ్వర్తివమ్మా ముమ్వర్తివమ్మా
మందలో మేలుకున్న మాయాల గంగా మాయాల గంగా ॥శరణు॥
గుట్టు పుట్టాలు గట్టి పాలేట నిలిపి పాలేట నిలిపి
పాలేట పూజలు గొన్న పరమ కళ్యాణి దేవి కళ్యాణి ॥శరణు॥
జోడు పుట్టంబు గట్టి దొనకొండ నిలిపి దొనకొండ నిలిపి
దొనకొండ యాదవులకు దొరసానివమ్మా దొరబిడ్డవమ్మా ॥శరణు॥
మూడు రంగుల సీరి మాత్యాల రైకె మాత్యాల రైకె
ముమ్మయ్య నిను గొలువ మురిశాడవమ్మా మురిశాడవమ్మా ॥శరణు॥
నాలుగు రంగుల సీరె నడిమంచు రైకె నడిమంచురైకె
నల్లనయ్య నిను గొలువ నడిశాడయ్య.. మురిశాడయ్య ॥శరణు॥
అయిదు రంగుల సీరె అద్దాల రైకె అద్దాల రైకె
యాదవరాజు నిను గొలువ యానందమాడు శివానందమాడు ॥శరణు॥
తొమ్మిది రంగుల సీరె దోరంచు రైకె
దొనకొండ యాదవులకు దొరసానివమ్మా దొరబిడ్డవమ్మా ॥శరణు॥
గంగా నిన్ను గొలిసేటి గనులెవ్వరమ్మా గనులెవ్వరమ్మా
గనమైనయట్టి వాడు గంగా సెలికాడుకాటమరాజు ॥శరణు॥
మేలు మేలాయెనమ్మా మేలాయెనమ్మా మేలాయెనమ్మా
మేలు గల ఎములవాడ పూలామెనమ్మా పూలాబంతాయెనమ్మా ॥శరణు॥

నచ్చుత్ర రచ్చమాల నడిమోరంగల్లు నడిమోరంగుల్లు నడిమోరంగల్లు

కలిసి యుద్ధం చేసే కరియావుల రాజు మా గొల్లరాజు ॥శరణు॥

సింగం బేతాల శిరసు తొలగించి శిరసు తొలగించి

సెరిసెర్ల కత్తి గడిగె రాజు కరియావల కరియావుల రాజు ॥శరణు॥

పుట్టు బంతులు మాయి పుల్లెడ్లు మాయి పుల్లెడ్లు మాయి

పూల సిరులు దొనకొండ గంగ పుట్టినిల్లు దేవి పుట్టిల్లు ॥శరణు॥

కట్టు బంతులు మాయి కర్రెడ్లు మాయి కర్రెడ్లు మాయి

కాపుల సిరుల దొనకొండ గంగ పుట్టినిల్లు దేవి పుట్టినిల్లు

॥శరణు॥

నీసుబోయని బిడ్డ నీలారిగంగా నీలారిగంగా

కవుసుబోయని బిడ్డ కాలారిగంగ కాలారిగంగా ॥ శరణు ॥

ప్రధాన కథకుడు పై పాటను పాడుతుంటే ప్రక్కన ఉన్న వాళ్ళు వంత పాడుతూ తాళాలు, డోలు, సఫిరా మోగిస్తూ కథను రక్తి కట్టిస్తారు. వంత పాడుతూ “శరణు శరణు మా కన్నా తల్లి శాంబావి రాణి ” అంటూ కథను ముందుకు సాగిస్తారు. అలాగే విఘ్నేశ్వరుడిని కూడా గుర్తు చేసుకుంటూ కథలోకి వెళతారు. పొడపోతుల వారు చెప్పే “ఈదమ్మ కథ”

హరి హరి ఆ....ఆ...ఆహా.....

అయ్యో రామ రామ రామో ఓ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామో

అయోధ్య నగరమే ఓ రామ రామో (2)

యవనేశ రాజుడే ఓ రామ రామో

రాజు యవనేశ రాజు – ఓ రామ రామ రామో (2)

రాజు భార్య శుభగాని – ఓ రామ రామ రామో (2)

రాజ్యంబులో ఉన్నది – ఓ రామ రామ రామో (2)

దేశంలో ఉన్నది – ఓ రామ రామ రామో (2)

రాజు యువ నేశ మహారాజు అయోధ్య నగరంబు పరిపాలనచేసే వాడు మహారాజు యవనేశుడు భార్య అమ్మ వారు శుభ గామి వాళ్ళకు దేశముంది

భూమండలము ఉంది ఆ...ఆ ....ఆ

రాజ్యాలు ఉండయిరో ఆ....ఆ... దేవా

దేశాలు ఉండయిరో ఆ......ఆ.........ఆ

బంగారం మస్తుగుంది

భాగ్యాలు మస్తుగుండయి ఆ...ఆ.....

కట్నాలు ఉండయి

ఏడుతిర్ల రూపాయిలుంయి

బంగారు కడ్డీలులుండయిరాజు

రాజుయవనేశ మహారాజుకి ఆ....ఆ....ఆ...

బట్టపట్ట సుఖం లేదు – ఓ రామ రామ రామో (2)

సంతానం తీరలేదు – ఓ రామ రామ రామో (2)

రాజు యవనేశరాజు – ఓ రామ రామో (2)

రాజు యవనేశరాజుకి సంతానం లేదు ..... రాజు యవనేశ మహారాజుకి ఆ....ఆ....

పుత్ర సంతానం లేదు ....ఆ....ఆ....

సూత కొమన్లు లేరు.....

ద్రుత బిడ్డలు లేరు.......

అమ్మ అని పిలవడానికి ఆడ కూతురు లేదు ఆ....ఆ.....

బాబు అని పిలవడానికి మగ కూతురుడు లేదు ఆ...ఆ....

అయోధ్య నగరాన్ని పరిపాలించాడు .ఆ.... ఆహ..........ఆ

నాకు సంతానం కాబోదు

ఈ ధనం ఉండి ఏం చాయను

ఈ భాగ్యం ఉండి ఏం చాయను పట్టు పీతాంబరాలుండి పరి చాయను

బంగారపు మాలుండి ఏం చాయను

రాజుయవనేశుండు ఆహో... ఆ.....

ఆశ వదులుకొని ఆ.....ఆ.....ఆ......

అయోధ్య నగరాన్ని పాలించే రాజు యవనేశో.................

రామ రామ రామా రామా

ఓ రామ రామ రామో........

రాజు భార్య శుభగామి

రామ రామ రామా రామా

రామా ఓ రామో ........

అయోధ్య నగరాన్ని పరిపాలించే రాజు యవనేశా ఆ......ఆ....

రామ రామ రామా రామా రామో ఓ రామ రామో

రాండి రాండి మంత్రుల్లారా

ఓరి మంత్రుల్లారా ............ఆ.....ఆ.. (2)

ఓ మంత్రులారా .....................

ఇయ్యాలా నాకు సంతానం లేదు

అయోధ్య నగరం పరిపాలిస్తున్న ఆ.......ఆ.......ఆ.....

నా భార్య శుభగామి దేవి

నా గర్భ వాసామున సంతానం లేదు

పుత్ర బిడ్డల్లేరు......

సూత కొడుకుల్లేరని రాజు యవనేశుండు ఆ.....ఆ.....

గోడాడుకుంట ఏడ్చుకుంటా

అయోధ్య నగరాన్ని ఏలుతున్నాడు ఆహో .... ఆ.........ఆ.....

– ఈ కథ ఇలా ఉన్నాక ........ఆ..............ఆ.............

యెండి కొండ కైలాసంలో ఎవరున్నారు ఆహ...........ఆ............

విష్ణు ఈశ్వ బ్రహ్మదేవుం డు ఆ.....ఆ.............

అయితే త్రిమూర్తులు ముగ్గురు దేవతలందరూ

అయోధ్య నగరంలోనుండి కిందకి వస్తున్నారు........

అయ్యా.................... కైలాస పట్నంమే

ఓ రామ రామ రామో

కైలాస పట్నంమే

ఓ రామ రామ రమో

ఏయ్............. ఏలే ఏలే శంకర

ఓ రామ రామ రామో...........

ఏలె ఏలె శంకర

ఓ రామ రామ రామో

శంకరుని భార్యరా

ఓ రామ రామ రామో

బాల పార్వతీదేవి రా

ఓ రామ రామ రామో (2)

కైలాస పట్నాన్ని పరిపాలించే శంకరుని భార్య అమ్మ వారు పార్వతీ దేవి శివ

శంకరు కైలాసాన్ని పాలిస్తూ కింది లోకం జూస్తే... ఆ అయోధ్య నగరాన్ని జూస్తే

కోలాహల యాదవుడు

ఓ రామ రామ రామో (2)

రాజు యవనేశుడు – ఓ రామ రామ రామో

రాజు యవనేశరాజు – ఓ రామ రామ రామో

కింది లోకం అయోధ్యని పారిపాలన చేస్తున్న రాజు

యవనేశుండు ............

కులం చూస్తే యాదవ రాజు

ఇద్దరు భార్యాభర్తలు గానీ, ధనం మంటే సింతలేదు

భాగ్యం అంటే కొదవ లేదు... వరలక్షల ఒంటెలుంటాయి

పొట్టకొక్క ఫలం లేదు

ఓ రామ రామ రామో (2)

రాజు యవనేశుండు – ఓ రామ రామ రామో (2)

– ఈయన కథ ఇలా ఉన్నంగ ........ (శివ పార్వతుల సంభాషణ)

దేవుడు పరిపాలిస్తున్న కైలాస శంకరుడు

– అవును...............

భాను పార్వతి ..............ఆ...................

కింది లోకనా అందరికి సంతానం అయింది.

సంతానం ఇచ్చేది మనమే

తీసకపోయేది మనమే..........

ఇచ్చేది మన వంతు .......... తీసకపోయేది మన వంతే

యమ భటుల మీద పడ్తుంది పేరు ................ కానీ మన మీద లేదు

సత్యవంతుడు ఆడి తప్పని వాడు పలుకు బొంకని వాడు

రాజు యవనేశుడు .............. అతని భార్య శుభగామి

సంతానం లేదు గదా వాళ్ళకి ఆ..............

వాళ్ళపొట్టన ఒక్క పంట పండకున్న గానీ వేరే సంతానం కలిగిపియ్యాళి కదా....

...................ఆ ................ చూపియ్యాలి

జూపిస్తేనే మనకి పేరుంటది అందులోనూ కలియుగం పుట్టబోతుంది ..........

ఇది ద్వాపర యుగం ఆ.............. కర్మకాలం నాడు ముందులో కలియుగం పుట్టబోతుంది.

పుట్టబోతుంది....

కాలంలో పేరుంటది – ఓ రామ రామ రామో

ఓ భామ పార్వతి – ఓ రామ రామ రమో (2)

భార్యాభర్తలు (పార్వతి పరమేశ్వరులు) మాట్లాడుకొని.......ఆహో....

ఇసవంటి పని విష్ణు ముట్టుకోలేదు..................ఆ...................

బ్రహ్మదేవునికి పరిపాలన కాలేదు...........కాలేదు............ఆ.........

కొండ దేవతలందరికి తోలుకొచ్చింద్రు..........ఆహ................ఆ..........

దేవతలంటే ఎవరెవరు గాంధర్వులు

ఆ...........................ఆ........................

33 కోట్ల దేవతాసురులందరూ......................ఆహో................

ఇద్దరు భార్యభర్తలు మాట్లాడుకొని అవతారమో ....................

మారువేషం కట్టిండు ఆహో............................ఆ...................

అవతారం ఆడపెట్టి...................... మారవతారం ఎట్ట కట్టిండో..........

బ్రహ్మవేషం కట్టెరా – ఓ రామ రామ రామో (2)

లోకాల శంకర – ఓ రామ రామ రామో (2)

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

తమ్ముడా బ్రహ్మదేవా – ఓ రామ రామ రామో (2)

నా అన్నా విష్ణు దేవా – ఓ రామ రామ రామో(2)

ముగ్గురన్న దమ్ములు మూడు బ్రాహ్మణ వేషాలు కట్టుకొని అయోధ్య నగరానికి

తిరిగివస్తున్నారు సంతానాన్ని ఇవ్వటందుకు ఎవరు .................

శంకర విష్ణు బ్రహ్మ దేవుండు ఆహా..................ఆ.......................

మారవతారమున ముగ్గరు బ్రాహ్మణ వేషాలు గట్టుకొని ఆ............

అమ్మ గారిని ఇంటికాడ వుంచి, కైలాస పట్టణాన వుంచి

ముగ్గురు అయ్యగార్లు వేషాలు గట్టుకొని వస్తుంటే ..................ఆ.............

– ఇలా కథ ఒక్కడే జరిగిపోతుంది.... కైలాస పట్టణంలో

రాజు యవనేశుకి అయాల రోజున పుట్టరాని బుద్దులు

రామ రామ రామ రామా ఓ రామ రామ రామో (2)

కలగరాని కోరికలే

ఓ రామ రామ రామో (2)

పుట్టించే యవనేశ – ఓ రామ రామ రామో (2)

అయోధ్య నగరంలో పుట్టరాని బుద్దులు పుట్టే, కలగరాని కోరికలు కలిగినయి

ఆ................

ఓరేయ్ మంత్రులారా .. అష్టపాతానులరా ...........ఆ...........

ఎట్లా నేను గొడ్డు బతుకు బతికిన

నాకు సంతానం ఇక లేదు .............ఆ...........

ఇంత వరకు ఎలుతున్న అయోధ్య పట్టణాన్ని నీకే ఇచ్చిపోతున్న కానీ

.................... ఆవ్............

ఇయ్యాలా చివరి ప్రతీకకి షికార మార్గం... యాట మార్గం వెళ్ళిపోదామని

లచ్చల మందిలో పది మందిని తోలుకొని ఆహా ...........ఆ .........

ఎళ్ళిండు యవనేశుండు

ఓ రామ రామ రామో (2)

రాజు యవనేశరాజు

ఓ రామ రామ రామో (2)

అక్కడ ఈయన షికార మార్గం అయోధ్య కాంచి ఎళ్ళిపోతుండు ఆహా.....ఆ.....

పైన దేవతల కింద లోకం వచ్చిన్రు ఆహా .............

కింద లోకం వచ్చినారు ............ ఆహా.............ఆ ............

కాంచాలమర్రి నడివిలా .... ఆ దేవతలు బాగా కాంచాలమర్రి కాడికి

వచ్చినారు............... ఆ......

విష్ణు.... ఈశ్వర....... బ్రహ్మలు త్రిమూర్తులు

ముగ్గురు బ్రాహ్మణులు ఆ............ఆ.......

అయ్యా బ్రహ్మణులున్నరు రా..........

అయ్యా బాపనోళ్ళం రో(2)

దేవా బాపనోళ్ళం రో (2)

అక్కడెక్కడి నుంచి అయ్యా బాపనోళ్ళం రా

దేవా బాపనోళ్ళం రా (2)

ఆ ........... కాంచాలమర్రి కాడికల్లా వచ్చిన్రు ఆ...........

హర హర హార హార శంభో శంకర విష్ణు నారాయణో కృష్ణో వైంకుఠో దామోదర

యశో మాధవ శంభో ఓం...... శివ పార్వతులు.........

శంకరుడు చూచి ఈ కాంచాలమర్రి కింద ఏ చేయ్యాలి మనం........

ఒక బాయి పట్టియ్యాలి అని

బాయి కూడా పట్టించిరి

ఓ రామ రామ రామో (2)

లోకాల శంకర

ఓ రామ రామ రామో (2)

ఆ లోకాల శంకరుండు అక్కడ బాయి పట్టించి, బాయి కొక కంచు మోకట పెట్టించి

ఓ...............

ఆ లోకాల శంకరుడిని దేవతలందు పిలిపించి పోయిన్రి ఆ.......ఆ............

పోయిన తర్వాత వాళ్ళు వచ్చిరి

ఎవరు వచ్చిరి అంటే.............

బ్రహ్మ. ఈశ్వర, విష్ణు త్రిమూర్తులొచ్చిర్రు

బాయికాడికి వచ్చినారు

ఓ రామ రామ రామో(2)

బాయి సూట్టు తిరిగరా

ఓ రామ రామ రామో (2)

బాయి సుట్టూ తిరిగేరా

ఓ రామ రామ రామో (2)

వీళ్ళు బాయి చుట్టు తిరిగి పూజలు పుష్కరాళ్ళు చేస్తుంటే పై నుంచి అంతవరకే

వాళ్ళ రాక తెలిరాక ....

ఏడు మంది కన్యలే

ఓ రామ రామ రామో (2)

ఈ దేవ కన్యలే

ఓ రామ రామ రామో (2)

పెళ్ళి కాని వారు రా

ఓ రామ రామ రామో (2)

దేవకన్యలు పెళ్ళి కాని వారు బాయిలో స్నానము చేసి పోయిర్రు, చేసిన తరువాత

లోక శంకరుడు వచ్చి ఏమంటున్నడంటే ...............ఆ................

ఏ దేవతలో బాయిని భంగము ఏసిపోయింర్న అప్పుడు.................

పై లోకం వెళ్ళి వచ్చిండు ఆ కైలాస శంకరుడు...........

పై లోకం వచ్చెరా

ఓ రామ రామ రామో (2)

కైలాస శంకర

ఓ రామ రామ రామో (2)

దేవతలని పిలిచెరా

ఓ రామ రామ రామో (2)

రామ రామ రామ రామా ఓ రామ రామ రామో (2)

దేవతలని పిలిచి పూల వసంతం ఆడిపించి, ఒక్కొక్క స్త్రీ కాంతకి అందున వాళ్ళ
కడుపున మనం పుట్టినం............
మన కడుపున వాళ్ళు పుట్టిన్రు కానీ .............ఆ.............ఆ........
ఒక్కొక్క స్త్రీ కాంతకి
రక్తంబు గుంజెరా
ఓ రామ రామ రామో (2)
దేవతల రక్తము
ఓ రామ రామ రామో (2)
మగ పిల్లల రక్తము, ఆడ పిల్లల రక్తము ఆనాడు పట్టి ఈనాడు ఆసుపత్రులయి
రక్త పరిచ్చలు చేస్తున్నరు. ఆహా...... ఆ.............
ఆడ పిల్లల రక్తం పలుసనిదై
మగ వాడి రక్తం గట్టిదయి...
గట్టిగా రక్తం – ఓ రామ రామ రామో (2)
మగవాళ్ళ రక్తము పట్టుకొని కమండలంలో పోసుకుని శంకురుండు ఆహా... ఆ
కాంచాల మర్రికి వచ్చి........ ఆ కాంచాలమర్రి కాడా
మంచినీళ్ళ బాయిరా
ఓ రామ రామ రామో (2)
మరవబోని బాయిరా
ఓ రామ రామ రామో (2)
దేవతలను బాయిరా
ఓ రామ రామ రామో (2)
రామ రామ రామా రామా ఓ రామ రామో ॥2॥
ఆ దేవతలు బాయి సుట్టూ తిరిగిండు లోకశంకరుడు పరివేక్షిస్తుండు. ఈయన బ్రాహ్మణేషం తోటి బ్రాహ్మణావతరం తోటి వచ్చిన దేవతలందరు ఎక్కడోళ్ళు అక్కడ వెళ్ళిపోయిన్రు....... ఆహా...........ఆ.........
ఈ దేవతరందరూ వెళ్లిపోయినాక నేనిక్కడేం ఏం చాయను.........అహ..........ఆ.......
ఆ కాంచాల మర్రికి దేవతల ముష్టిబలం తెచ్చి అ..........అ.........
ఆ కమండలంలో పోసిన్రు... ఊడలమర్రికి కట్టివెళ్ళిపాయే
వెళ్ళిపాయే శంకర
ఓ రామ రామ రామో (2)

లోకాల శంకరా

ఓ రామ రామ రామో (2)

శంకరుడు కైలాస పట్టణం వెళ్ళిపోయే రాజు అయోధ్య నగరంలో ఉండే యవనేశరాజు యాదవరాజు మంత్రులు అష్టపాతాను లను తొలుకొని..............

వెళ్ళిండు యాదవుడు – రాఘవో నందనా – (2)

యవనేశ మహారాజు – రాఘవో నదనా (2)

లేళ్ళ దుప్పుల మనుబోతుల కొట్టుకుంటూ వెళ్లాడు. ఆ రాజుకి ఆయాళ ఎండకాలం రోజున ఒక్క లేడికి బాణం పడ్తలేదు. ఒక్క దుప్పికి అక్కడ బాణం పడ్తలేదు. కనుసూపు చాల్తలేదు రాజు యవనేశుండు..........

ఏడు గంటలు తిరిగిండు – రాఘవో నందనా ॥2॥

ఏడు ఏడు కొండలు – రాఘవో నందనా ॥2॥

మీద ఎండ కొడ్తుంది...

కింద ధరణి కాలుతుంది

తాగా నీళ్ళు లేవు రాజు యువనేశుండు (2)

దూపకు తాళలేదు – రాఘవో నందనా (2)

ఓ భార్య శుభగామి – రాఘవో నందనా (2)

భార్య, భార్య శుభగామిదేవి ........... ఆహా......... ఆ (2)

పోతున్న నా భార్యో ...... ఓ

భార్యో శుభగామి ఆ.... ఆహా

నేనెళ్ళిపోతున్న ఆ...ఆ .. ఆహా

వల వల లాడే

ఇంగా వలపోసినాడే

ఓ ఆహా ...... ఆ.........

రాఘవో నందనా ఆ........

యాడ నీళ్ళ తేమ దొరకలే పన్నెండు ఆమడల దూరం తిరిగి యాసారికి

వచ్చిండు రాజు యవనేశుండు భామ –

భార్య శుభగామి అయోధ్య నగరంలో పరిపాలన చేస్తుంది... మంత్రులారా

అష్టపాతానులారా

ఓ అయ్యా ......... మంత్రివర్యా ....ఆ...

నేను బోతున్న నా ప్రాణం వెళ్ళిపోతుంది.

నా భార్య శభగామిదేవికి ..................ఆ.........................

ముండతనములే – రాఘవో నందా (2)

ఆహా ............ఆ

అక్కడ పెద్దమంత్రి చూసి ఏమన్నడు ఓహో రాజేంద్ర....

యవనేశా మహారాజా నువ్వు అదురుకోకు బెదురుకోకు ఈ రాజ్యమొత్తం మీద

ఏడు గంటల కాలం మొత్తం తిరిగొస్తం యెడ కడిగిన నీళ్లైనా తెస్తం... మనుషుల స్నానమాడిన

నీళ్లైనా తెస్తం.. దుమ్ము పోర్లాడినా నీళ్ళు తెచ్చి నీ గొంతులో పోసి నిన్ను బతికిస్తం....

ఏడు మంది మంత్రులు ఎళ్ళిన్రు ..... ఆహా.................ఆ (2)

అయ్యా రాజు వర్యా ఆ.......

అయ్యో రామ రామ రామా రామా

రామ రామ రామా (2)

ఎళ్ళిన్రు మంత్రులు

ఓ రామ రామ రామో (2)

యెడు గంటలురా

ఓ రామ రామ రామో (2)

యెడుగురు మంత్రులురా

ఓ రామ రామ రామో (2)

అటు యెడు రాజ్యాలు తిరిగిన్రు ..........ఆహా...... ఆ

చిన్నారు పన్నారు సీతల వృచ్చాలు ఆహా.. ఆ........

ఓయ్ ..............

నారికేళంబు నాగమల్లెలును ఆహా............. ఆ..........

బఠీక గోరింట పనాస ఫలసాలు ఆహా...............ఆ ......

చన దంతాన చంబా నిమ్మలును ఆహా....... ఆ

కర్ణ ఖర్జూర్ నిమ్మ కర్చుతవుకుల ఆహా .......... ఆ

ఎన్ని రాజ్యాలు మొత్తంగా అన్ని తిరిగినారు ఆహా..........ఆ

ఇళ్ళు లేవు ఏమి లేవు ఉడుకు బూడిదెళ్ళే ఆహా

వైశాఖ దినముల ఉడుకు బూడిదెళ్ళే అహా.......ఆ................

మీద వాన కొట్టదాయే కింద భూమి తడవదాయే ఆహా... ఆ

వాళ్ళు బాధపడ్తున్నరయ్య యెడు మంది మంత్రులు ఆహా.........ఆ

తిరిగి తిరిగి మంత్రులు సచ్చిపోయే కాలమొచ్చింది ఈ రాజు అక్కడే

పడిపోయిందు మధ్యలోనే .... ఏడికెళ్ళి వచ్చిన్రు

కాంచాలమర్రికి – ఓ రామ రామ రామో (2)

యెదుమంత్రి మంత్రులు – ఓ రామ రామ రామో (2)

కాంచాలమర్రికి వస్తే గాలికి ఊగుతుంది కమండలం.కమండలం నిండా నీళ్ళే

ఉన్నాయనుకున్నారు ఆహో....... ఆ..........

ఓరేయ్ మంత్రులారా .........ఆ

ఇంగా మన రాజు బతికి పోయిందు

కమండలంలో యేడేండ్లు యట్టలం వచ్చి మూడేండ్లు శామలం వచ్చిన జలం

పోదు కమండలంలో అనుకోని ఇంగా మంత్రులు తీసుకొని వచ్చిన్రు. ఆహో....ఆ

రాజు వద్దకు వచ్చిరి

ఓ రామ రామ రామో (2)

రాజు వద్దకు వచ్చి చేతికిచ్చి కూర్చున్నారు మంత్రులు ఆహో... ఆ

రాజుకి ఏది గుర్తు

పాపం గుర్తులేపాయే

పుణ్యం గుర్తులేపాయే ఆహో...............ఆ

కడుపు నీళ్ళు గుర్తు లేదు

విషము గుర్తులేదు.

ధూపం ఉన్న వాడు

ఆకలికి ఉన్నమ్మ ఎంగిలికి రోయదంటూ నోటికి పట్టిందు (కమండలం)

నోటికిపట్టేరా – ఓ రామ రామ రామో

దేవతలాది ఫలం రా – ఓ రామా రామా రామో (2)

దేవతలాది ఫలం అంటే మగ వాళ్ళు రక్తం చెమట కొన్ని లక్షల దేవతలాది బలం వీర్య పుష్టి బలం

కమండలం నిండి ఉంది రాజు ధూపగా ఉన్న పాపం,పుణ్యం గుర్తులేదు ఆహో...ఆ....

నోటికి పట్టెరా – ఓ రామ రామ రామో (2)

తాగుతున్న యవనేశరాజు – ఓ రామ రామ రామో (2)

సగం తాగి మంత్రులతో ఏమంటుండు అంటే ..........ఆ.

ఒరేయ్ అష్టపాతనులారా ........... ఆ .......

ఇది గచ్చు వాసన వస్తుంది. మూత్రపు వాసన ఏంది రా అంటూ

కమండలం మంతా తాగిండు రాజు యాదవ రాజు యువ నేశుండు ఆహా .......... ఆ

తాగినంక .............

ఒరేయ్ అష్టపాతానులరా ..ఆ........ రాజా

నా ప్రాణం బతికింది బిడ్డా

నాలువ పచ్చిది వచ్చింది ఆహా ...... ఆ...........

మూడు గడియలు మూడు గంటలు ఆనాడు

ఈనాడు ఆడ పిల్లలు గానీ తొమ్మిది నెలలు, పదకొండు నెలలైతుంది. ఆహా... ఆ....

ఆనాడు తొమ్మిది గడియలు అంటే తొమ్మిది గంటలన్నట్లే...

తొమ్మిది గంటలకక్కడ ఉద్భవించేదే ఆహా...... ఆ.........

రాజు మూడు గంటల వంకల్లా ముద్దేర్పడినది....

ఓ రామ రామా ఆమో .... (2)

రాజు యవనేశుడు – ఓ రామ రామ రామో (2)

రాజు యవనేశరాజు – ఓ రామ రామ రామో (2)

నాలుగు గడియలు అయేర – ఓ రామ రామ రమో (2)

నవ సూత్ర దారులు – ఓ రామ రామ రామో (2)

నాలుగవ గడియకి నవసూత్ర దారులు ఏర్పడ్డాయి ......... ఆ...

ఐదవ గడియకి పిండము గర్భంలో అవుసులు పోసెరా

ఆవుసులు పోసెరా – ఓ రామ రామ రామో (2)

యెడొక్క గడియాలయే – ఓ రామ రామ రామో (2)

ఎదురాడే పిండు – ఓ రామ రామ రామో (2)

యెడో గడియకల్లా ఎదురెక్కుతుంది. పిండము దిగుతుంది. ఆఆ.........ఆ .............

రాజు యువనేశ మహారాజు ఆహా........

అల్లాడి పోతవుండు ............ ఓ రామ రామ రామో (2)

కాలు మీద కాలేసి – ఓ రామ రామ రామో (2)

రప రప నడిచే వాడు కాలు మీద కలేస్తుండు ఆహో ........... ఆ..............

రాజు ఏమంటున్నడంటే

ఒరేయ్ మంత్రి ఏందిరా ఇట్లయితవుంది...

మంత్రి : నాకు తెల్వదు రాజా ! ఏమైందో

రాజు : ఆడివిల్ల గర్భం కంటే మగవాడి గర్వం గట్టిది..ఆడివిల్ల గర్భం అరిటాకు ఎంత మందం వుందో ఆడివిల్ల గర్భం అంతా మెత్తగా సాగుతుంది. ఎన్ని పిండాలు కానీ సాగుతుంది....

మగవాడి గర్భం రా – ఓ రామ రామ రామో (2)

ఓరేయ్ అష్టపాతానులారా .............ఆ......

నేను బతకలేను ................

అయోధ్య పట్టణానికి ఎడబాసి ఉంటరా .... ఓ రామ రామ రామో (2)

నా భార్య శుభగామి – ఓ రామ రామ రామో (2)

ఆ ... అబ్బో నా గర్భంలో నీళ్ళు తంతున్నాయి మంత్రులారా ఈ ప్రక్క నుండి ఈ పక్కకి వస్తు తన్నినట్లుగా నా గర్భం ఎద మీద కాలేసి

ప్రాణంబు పోతవుతంది.... ఓ రామ రామ  రామో (2)

నా ప్రాణంబు పోతవుంది  రాజు నడవలేక పోతుండు అది ఎగువంటి చెట్టు......అంటే.......

ఒక్కటే చెట్టు రా – ఓ రామ రామ రామో (2)

మూడు రంగుల చెట్టురా – ఓ రామ రామ రామో (2)

ఒక చెట్టు మూడు రంగుల చెట్టు

అయిదు పూతల చెట్టు – ఓ రామ రామ రామో (2)

అయ్యయ్యో లింగమా – రాఘవో నందాన (2)

చెట్టుకాడికి వచ్చేరా – రాఘవో నందాన (2)

ఎలుతురు చెట్టు రా – రాఘవో నందాన (2)

దాని మాను వుంది ఎకరం పెట్టు... దాని కొనలున్నాయి. కొరమాడపెట్టు

చల్....

అది ప్రాణాలు బతికిచ్చు

రామ రామా రామా రామా

రాఘవో నందాన (2)

సంజీవని చెట్టు రా
రామ రామ రామా రామా
రాఘవో నందాన (2)
దాని మొదలుదాని మాను ఒక ఎకరము పెట్టు
కొనలు కొరమాడ పెట్టు ఆహో .......ఆ
చెట్టు కాడికి వచ్చేరా – రాఘవో నందాన (2)
జాతి నెమలి గొల్లవాడు – రాఘవో నందాన (2)
గా ఎర్రి గొల్లవాడు – రాఘవో నందాన
ఇప్పటికైనా ఎప్పటికైనా ఎర్రి గొల్లవాళ్ళం అంటాం కానీ వాళ్ళకి ఉన్న తెలివి
మనకు లేదు ఆహో ..............ఆ...........
వాళ్ళకు ఉన్న యుక్తి మనకు లేదు ఆహో.............ఆ...............
ఆడికి అరుసుకుంటా అరుసుకుంటా వచ్చిందు........
ఎలుతురు చెట్టు కాడికి వచ్చిందు .................ఆ...........
అయిదు రంగుల పూలయ్యా – రాఘవో నందాన (2)
శివ శివ అన్నాడు – రాఘవో నందాన (2)
రామ రామ రామా రామా – రాఘవో నందాన (2)
సివుని దలుచుకున్నాడు – రాఘవో నందాన (2)
రామ రామ రామా రామా – రాఘవో నందాన (2)
సివుని దలచుకొని ఎల్లగింతులు పడ్డడు ఆహో ............ఆ
సుట్టు ముట్టు సూస్తే మంత్రులు సూడు ఆహో...............ఆ
ఒక్కరు కాదు ఇద్దరుకాదు ఇరవై మంది కాదు ఆహో .................ఆ.................
వంద మంది కాదు రెండొందల మంది కాదు లచ్చలమందిరో ఆహో....ఆ
రాఘవో నందనా ..............ఆ...................ఆ................
కడుపులో పిండం గర్గునా మగవాని పిండం
ఆడివిల్ల గర్భిణి అయితే అదొక రకం ఉంటది
మగవాడు గర్భిణి అయితే అదొర రకం ఆహో ............ఆ...........

నవసూత్రదారులు అదుతలేవు మగవానికి ఆహా.. ఆ.......

వచ్చే పాణం పోయే పాణం అయితుంది ఆహా...ఆ...........

గర్భంలో పిండం ఒక్కరిది ఇద్దరిది కాదు..........

కోట్ల దేవతల రక్తం గర్భంలో ఉంది

ఆయాస పడుతున్నాడు తన్నుకుంటుండు ఆహా............ఆ..............

వస్తుంది పాణం పోతుంది పాణం

నా భార్య శుభగామి అంటూ ఆర్తనాదం చేస్తుండు.........

పాణంబు పోతవుంది శుభగామో..............

అయ్యా స్వామి...............

రామ రామ రామో రామో

ఛల్ .................

రామ రామ రామో రామో (2)

పోతవున్న నా భార్య శుభగామి

రామ రామ రామో (2)

నేనెల్ళి పోతవున్న నా భార్యో (ఓ దేవుడా)

ఒక్కదానివేవమ్మా నా భార్యో

రామ రామ రామో

వలపోస్తవున్నడమ్మా యవనేశా ఆ...........ఆ.........

కుడి కంట కన్నీరు యవనేశో........

కుడి కంట కన్నీరు

రామ రామ రామో (2)

వలపోస్త వున్నడమ్మా యవనేశో (2)

తల్లిదండ్రులు నాకు లేరు యవనేశో

తల్లిదండ్రులు నాకు లేరు యవనేశో – రామ రామ రామో .....

అన్నదమ్ములు నాకు లేరు ...... ఓ దేవుడో

అన్నదమ్ములు నాకు లేరు...... ఓ రామ రామ రామో (2)

అండ లేని పక్షి నైతి – ఓ దేవుడో

అండ లేని పక్షి నైతి – రామ రామ రామో (2)

వలపోస్తఉన్నదమ్మా యవనేశో (2)

నీకు నాకు ఎడబాసే శుభగామి (2)

ఈ యవనేశా మహారాజు వృక్షం కింద పడి వలపోస్తవుంటే అతని సైన్యం ముఖాన చేతులు పట్టుకొని వలపోస్త ఉన్నరు .....

వాళ్ళు వలపోస్త ఉన్నరయ్యా

ఓ రామో ..........

రామ రామ రామా రామా

స్వామి ఓ రామో (2)

నువ్వు పోయినంక పట్నం సీకటి పడ్డది

నువ్వు పోయినంక రాజ్యమే చీకటి పడిపాయే వాళ్ళు ఏడుస్తూ ఉన్నరు

ఆహా....... ఆ................

రాజు యవనేశుడికి తొమ్మిది ఒద్దులు గడిచివచ్చినయి

తొమ్మిది గంటలకల్లా అస్థలేదు పిండం ఎక్కువ తక్కువలు చేస్తుండు. కడుపున పిండం ఏం మాట్లాడుతుందంటే...

రామ రామనే రామా రామా

రామ ఓ రామా (2)

నా తండ్రి యవనేశ – వినో నా తండ్రి

రామ రామనే రామా రామా రామో ఓ రామా (2)

దేవతల పుష్టిబలానికి నేను పుట్టిన రామ రామనే రామా రామా రామో ఓ రామా ॥2॥

దేవతల బలంతో అండంలో పిండమై మగవాడిలో పిండమైన ఆడదానికి పుట్టని వాడను నేను...........

రామ రామ రామా రామా రామో ఓ రామో (2)

అసలు అయిన మగవాడికి నేనే పుట్టిన

రామ రామ రామా రామా రామో ఓ రామో (2)

అదరబోకు బెదరబోకు తండ్రి యవనేశా

రామ రామ రామనే రామా రామా రామో ఓ రామా (2)

ఇప్పుడు నేను పుట్టంగానే పాణం బోతుంది మాయమ్మ ముండతనంతో నన్ను సాదుతుంది. నేను ఆడదానకి పుట్టిన వాన్ని గాను, ఆడదాని మైలలో పుట్టిన వాన్ని గాను .................................అవును ...........................

మగవాని మైలలోన పుట్టిన వాడను రో

రామ రామ రామే రామో ఓ రామో ॥2॥

నా పేరే మందాత – ఓ రాజా

రామ రామ రామో రామ రామో ఓ రామా

నా పేరే మందాత చక్రవర్తి అయోధ్య నగరాన్ని పరిపాలించిచే అర్హుడని మంధాతని ఆహా............

ఆ.........................

----- ఇంతటితో నీ అవతారం చాలించు నాయన అని కడుపు నుండి పిండం మంధాత మట్లాడుతుండు .... ఆహా...... ఆ.................

-- రాజు పిండంతో ఏమంటున్నడంటే .........

కొడకా కొమరా మంధాత నీవు మాయ కొడుకను నాకు తెల్వదు శణేశ్వరుడైన

నాకు తెల్వదు ............. అవును ...............

దేవుని వైన నాకు తెల్వదు గర్భం నుండి ఏ మాట్లాడుతున్నావో పోనీ కొమరుడా నా పాణం పోనియ్యి ఈ అవస్థ నేను ఆసలేను మీ అమ్మ సేతితో బతుకు సల్లగా వర్ధిల్లు తండ్రి అని ..................

మంధాత తండ్రితో తండ్రి యవనేశ ...............ఆ..................ఆ.....

ఇప్పుడు ఎట్టా పుట్టాలి నాయనా చెప్పు నేను ఆడివిల్లకి ఎట్లా పుట్టాలి మగవాడికి ఏ రీతిలో పుట్టాలని కన్న తండ్రిని అడిగితే ..............

యవనేశ మహారాజు .....................

నాకు ఏం తెలుసు కొమార రాజా మందాత

ఆ నవసూత్రదారుల సంగతి నాకేం తెలుసు ఆహా... ఆ........

ముద్దు గొల్లవాడా మోటు గొల్లవాన్ని

నాకేం తెలుసు కొడుకా రాజా మందాత ఆహా..... ఆ.......

ఆ............ఆ...............ఆహా.................ఆ............

తండ్రిని బోర్లా తిప్పుకొచ్చి

వెన్నును కూడను పర్రున చించే రాజు మంధాత

వెన్నును కూడ పర్రున చించే రాజు మాంధాత (2)

వెన్నును పగ్రున చించుకొని రాజు మంధాత  ఆ.................

అయ్యా పుట్టిండు మాంధాత

ఓ రామ రామ రామా (2)

మంధాత రాజురా – ఓ రామ రామ రామో  (2)

మంధాత పుడుతుంటే పై నుండి చుక్కలు

జల్లు మంటూ రాలే రా – ఓ రామ రామ రామో     (2)

దేశంబు మంట మండే – ఓ రామ రామ రామో     (2)

అడవి కాలి పోతవుంది – ఓ రామ రామ రామో (2)

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో (2)

ఇక్కడ మంధాత అక్కడ పుట్టిండు తండ్రి యవనేశ మహారాజుకి పుట్టే వరకల్లా

తండ్రి యవనేశుండు .....................ఆ..................

విల విల దన్నుకొని – ఓ రామ రామ రామో  ((2)

రాజు పాణం పాయేరా – ఓరామ రామ రామో (2)

రాజు పాణం పోయింది అక్కడ మందాత రాజు పుట్టే వరకల్లా ............ అవును...

సచ్చిన యవనేశ మహారాజుని రథాన గుర్రం మీద పెట్టుకుని ..............

ఈ పిండాన్ని గూడ గుర్రం మీద పెట్టుకుని అష్టపాతాండ్లు ఉన్నరు కదా ఆ........

  అయోధ్య నగరము – ఓ రామ రామ రామో (2)

  బాధతో పోయ్యేనే – ఓ రామ రామ రామో (2)

అయోధ్య నగరం వెళ్ళి వచ్చినారు అయోధ్య నగరాన రాజు భార్య శుభగామి నా

భర్త లేక లేక యాట మార్గం షికార మార్గం పోయిండు మృగాళ్ళు తెచ్చిండా లేళ్ళు

తెచ్చిండా, దుప్పులు మనుబోతులు తెచ్చిండా అని....................

అమ్మ వారు గిద గిద వస్తే ఆహా ............... ఆ................

శవం ముందల పండబెట్టి శుభగామి కక్కడ పిండం సేతిలాపెట్టి

నీ భర్త పోయిండు – ఓ రామ రామ రామో (2)

కొడుకుని కన్నడు – ఓ రామ రామ రామో (2)

నీ భర్త పాయెను – ఓ రామ రామ రామో (2)

కొడుకుని గని నీ భర్త పోయిండమ్మ నీ కొడుకు తోటి నీవు పెద్దగావాలి మంత్రులు సెప్పినారు కొడుకుని అక్కడ పడేసి అమ్మ వారు శుభగామి దేవి తన భర్త కాడికి వచ్చి.............................

ఇల లేని దు:ఖమయ్యే – రామ రామ రామో (2)

ముఖాన కొంగు పెట్టే – ఓ బాలో

ముఖాన కొంగుపెట్టె శుభగామి(2)

ఇలలేని దు:ఖమయ్యే – ఓ దేవుడో

ఇలలేని దు:ఖమంట శుభగామి

పోతివయ్య నా నాథో  నా నాథుడా (2)

ఏమి సెప్పకుండా పోతివో నా నాథుడో

రామా రామా రామా రామ రామ రామో

నీకు నాకు ఈడం వుండే రామ రామ రామో (2)

ఏడు నీళ్ళే సందమయ్యే – రామ రామ రామో (2)

ఒంటి దాని చేస్తివయ్యా  – ఓ నాథుడో

నన్ను ఎవరు దగ్గరకి దిస్తరో – ఓ దేవుడో

రామ రామ రామా రామా రామ రామ రామో

దగ్గరకి దీసే దిక్కులేదు – ఓ దేవుడా

దగ్గరికి దీసే దిక్కు లేదు – రామ రామా రామో

రాతి లెక్క పడ్డదమ్మో శుభగామి........ దేవుడో

రాతి లెక్క పడ్డదమ్మో  శుభగామో.........

రామా రామా రామ రామ రామా.....

ఇలలేని దు:ఖమయ్య –రామ రామ రామో     (2)

ఇల లేని దు:ఖమయ్య – ఓ దేవుడో

నేనేమి సేతునయ్యా –  ఓ నాథుడో          (2)

చెట్ల పాలు చెస్తినయ్యా – ఓ నాథుడే

చెట్ల పాలు సెస్తివయ్యా – రామ రామ రామో  (2)

నేనేమి జేతునయ్యో – రామ రామ రామో (2)

రామా రామా రామ రామ రామ రామో (2)

రాజు మంధాత పుట్టిండు తండ్రి సనిపోయిండు అయోధ్య నగరం తీసుకొచ్చిన్రు

శుభగామి దు:ఖిస్తున్నది ఆహో............ ఆ.

పోతివా నా నాథో ఓ ...... ఆహో ....... ఆ

తల మీద నీడపాయే ఆ..........ఆ................

నాకు ఎవ్వరూ లేరు ఆహ.... ఆ........

కచ్చిరావాని యాదవరాజు యువనేశుని

కంచు రథముల రా – ఓ రామ రామ రామా

శోభనాల బాయి రా – రామ రామ రామ రామో

సొలుపు సింతాలు రా – రామ రామ రామో

శోభనాల బాయి, సొలుపు సింతలు ఆ.............

మంచి గంధపు చెక్కలు ఆ........

శ్రీ గంధపు చెక్కలు ఆ..............

అందెం, నూనె మూడు ధృతుల సపురుతోటి దానంబు చేసిరి

దానంబు చేసిరా – ఓ రామ రామ రామో (2)

కాష్టంబు పెట్టిరా – ఓ రామ రామ రామో (2)

ఆనాడు కాష్టాలున్నై.....

ఈనాటి వారికి – ఓ రామ రామ రామో (2)

భూతల్లి కడుపురా – ఓ రామ రామ రామో (2)

ఆనాడు యాదవరాజులకు కాష్టాలున్నాయి ఈనాటి యాదవులకు ............

భూతల్లి కడుపునా – ఓ రామ రామ రామో (2)

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

ఆనాడు వాళ్ళకి ముత్తైదుతనం బొట్టు పొయ్యేది లేదు.............

ఆ........... అవును

భర్త పోయిన బొట్టు అట్టె ఉంచుకునేది

ఈనాటి వాళ్ళు –

బొట్టైన తుడిచేసి – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో (2)

అప్పుడు యవనేశ మహారాజుకి బంగారు సమాధి కట్టి

సమాధి డేరాలు కొట్టినారు

డేరాలు కొట్టినారు – ఓ  రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

యవనేశ మహారాజుకి కథ ఈడికి సమాప్తం అయిపోయింది.

ఆహా..... ఆ................ఆ.................

**<u>మాంధాత చక్రవర్తి జీవితం ప్రారంభం :</u>**

మాంధాత చక్రవర్తి – ఓ రామ రామ రామో (2)

తల్లి శుభగామి రా – ఓ రామ రామ రామో (2)

తల్లి శుభగామి దేవి ఏం చేసింది ఆ .........

అక్కడ దు:ఖము పోయింది ఆహా.....ఆ.......

కొడుకు మీద ప్రేమలు కలిగేరా – ఓ రామ రామ రామా (2)

పెట్టుదు పాలతోటి – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో (20)

పెట్టుదు పాలతోటి కొడుకులను పెద్దజేస్తది తలిల్ల శుభగామిదేవి ఆహా.. ఆ.....

అయిదేండ్లు బాలుడే – ఓ రామ రామ రామో (2)

అయిదేండ్లు పోయి తొమ్మిది సంవత్సరాలైనది ........................... ఆహా ..... ఆ.........

సదువులు విద్యలు నేర్చుకుంటుండు పిలగాడు ......... ఆహా....ఆ......

అయిదు సదువులు రా..... ఓ రామ రామ రామో (2)

అయిదు అంటే అయిదు తరగతులు కాదు ఆనాటి అయిదు సదువులు రా

సదువుల పేరు చెప్పు – ఓ రామ రామ రామో (2)

సదువుల పేర్లు ఎట్లున్నాయి అంటే,

ఉర్దూ, పారాశీ, తెన్గు, మరాఠి, అయిదు సదువులు రా

ఓ రామ రామ రామో  (2)

నేర్చిండు మాంధాత – ఓ రామ రామ రామో

నేర్చిండు మాంధాత ఆహా..............ఆ

పన్నెండు సాధనల పేర్లు

సాధనల పేర్లు రా – ఓ రామ రామ రామో (2)

అయిదు సదువులు నేర్చినట్లే, పన్నెండు సాధనలు నేర్చిండు మాందాత

ఆహో.......... ఆ............

కత్తి సాధన, బల్లెం సాధన, ఏటికట్టె, కటారి, పోటికట్టె ఇలా ఉన్నాయి

పన్నెండు సాధనలు – ఓ రామ రామ రామో (2)

నేర్చిండు మాంధాత – ఓ రామ రామ రామో (2)

పన్నెండు సాధనలు నేర్చిండు పన్నెండేండ్ల వయసు వచ్చింది

పెండ్లికి బాలుడు – ఓ రామ రామ రామో (2)

పెరిగే వచ్చిండు రా – ఓ రామ రామ రామో (2)

పన్నెండేండ్ల ప్రాయస్తుడైతే పెళ్ళైతే కచ్చిరెక్కాలి కాకపోతే కచ్చిరెక్కేది లేదు వల్ల

పద్ధతి యాదవులది ఆహో..................ఆ..............

పన్నెండేండ్ల వయసొచ్చింది.... పన్నెండేండ్ల ప్రాయం వచ్చింది... ఆ......

భార్యను చేసుకొనే ప్రాయం వచ్చింది ఆహో.......... ఆ............

తల్లి శుభగామి దేవి ఆహో............ఆ.........

మంత్రులు పెళ్ళి విషయంలో ఏమంటున్నారంటే –

ఓరేయ్ మాందాత, రాజా మాంధాత

నువ్వు పెండ్లి చేసుకోవాలయ్య ఆ...............

పెండ్లి చేసుకుంటే నీ తండ్రి కచ్చిర్ ఏలుతావు అంత పర్యంతం దాక రాశి

ఎక్కరాదు. పెళ్ళి కానోడు రాశి ఎక్కరాదు. అయితే పెళ్ళి కానోడు రాజ్యమెక్కి ముద్దెరెయ్యరాదు

ఆ......................

రాజా మాందాత నువ్వు పెండ్లి చేసుకోవాలంటా,

అప్పుడు మాంధాత చక్రవర్తి మంత్రులకి అప్ మంత్రులారా ...

పుట్టరాని బుద్దులు కాలగరాని కోరికలు కలిగే అయ్యో ......................

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో (2)

పెళ్లి మీద ప్రేమ కలిగే – ఓ రామ రామా రామో (2)

భార్య మీద ప్రేమ కలిగే వరకల్లా మంత్రులు సెప్పెవరకల్లా ఆహో ... ఆ ....

పెళ్ళి మీద ప్రేమ కలిగే .........ఆ...................

రాజు మాంధాత వచ్చి మంత్రులతో ఏమంటున్నడంటే ..........

ఓరేయ్ మంత్రులు అష్టపాతనుల్లారా....................

నా తండ్రి ఏలిన కచ్చిర్ ఏలుతా అంటే కాదంటున్నారు నాకు పెండ్లి జేస్త

అంటున్నారు. కానీ నాకు తగిన కాంతని ......................

నాకు తగిన కాంతని – ఓ రామ రామ రామో (2)

పెండ్లి అయిన సేయండి – ఓ రామ రామ రామో (2)

ఈ మాంధాతకి తగినట్లుగా కాంతని తీసుకొస్తమని మంత్రులు ఎక్కడెల్లి పోయిన్రు

ఉత్తరాది దేశం..................

ఉత్తరాది దేశం .......... ఓ రామ రామ రామో (2)

ఉత్తరాది రాజ్యం ...... ఓ రామ రామ రామో (2)

అయోధ్యకి ఉత్తరాది దేశం వెళ్ళిపోయిన్రు .............

అడివిలున్న అడివిపురి – ఓ రామ రామ రామో (2)

రామ రామ రామా ఓ రామ రామో

అడివిలుంది అడవిపురి పట్టణం అడిపురి పట్టాభిషేకాన్ని ఏలేవాడు

చక్కని రాజురా – ఓ రామ రామ రామో (2)

ఆ సక్కని రాజు బిడ్డా బాలవిమలాంగి రా ...........

బాలావిమలాంగి రా – ఓ రామ రామ రామో (2)

పెళ్ళికి ఎదిగివచ్చి ఆ ఇంట్ల ఉంది ఆహా................

లైటు లేని ఇంట్లోకి వెళితే ఆ అమ్మాయి ............

లైటు లేని ఇంట్లోకి వెళితే ఆ అమ్మాయి

లైటేసిన సందము – ఓ రామ రామ రామో (2)

చక్కని కాంతరా – ఓ రామ రామ రామో (2)

ఆ భామని పెళ్ళి చేసుకొని వస్తం అని వెళ్ళిపోయి కత్తికి బాసింగం కట్టి....

రాజు పెండ్లి చేసిరి – ఓ రామ రామ రామో (2)

కత్తికి బాసింగం కట్టి పెళ్ళి చేసుకోని ఆ మంత్రులు ........

మాంధాత వద్దకు – ఓ రామ రామ రామో (2)

అయోధ్య నగరమే – ఓ రామ రామ రామో (2)

అయోధ్య నగరం ఎళ్ళి అయోధ్య నగరంలో బాదు బాదుకి పందిర్లు

వేసి మాంధాత విమలాంగికి

పెండ్లె జేసినారు – ఓ రామ రామ రామో (2)

మంధాతకి పెండ్లాయెను ఆహా.... ఆ...........

అయోధ్య నగరంలో శుభలగ్నం అయిపోయినాది ఆహా ..............ఆ.

బాల విమలాంగి మాంధాత చక్రవర్తికి వివాహం అయినాక వాళ్ళకు సంతానం

ఇద్దరు కొడుకులే – ఓ రామ రామ రామో (2)

పుట్టినారు మాంధాతకి – ఓ రామ రామ రామో (2)

ఇద్దరు కొడుకులే – ఓ రామ రామ రామో (2)

ఇద్దరు కొమారులు పుట్టినంక......

మాంధాత చక్రవర్తి ఆ అమ్మ వారు విమలాంగి కొమారులను సాదుకుంట

ఉన్నది ఆహో.......

– ఈ విధంగ విమలాంగిదేవి కథ ఇలా ఉన్నది .........

ఆ మాంధాత ...............

అయోధ్య నగరం – ఓ రామ రామ రామో (2)

అప్పుడు ఇద్దరు కొమారులు పుట్టినాక అయోధ్య నగరాన్ని పరిపాలన

చేస్తుండు .....

రాజు మాంధాత ఆహో ........ ఆ

సంద్రాలయ కచ్చిరి ఎక్కిండు రాజు మాంధాత ఆహో....ఆ

మాంధాతకి ఎక్కడలేని బలం వస్తుంది రాజు మాందతకి ఆహో.. ఆ

ఆహో...... ఆ........ఆహో.......

రామ రామ రామనే రామా రామా రామో ఓ రామో (2)

జన్మబలమున పుట్టిన వాడని రాజు మాంధాతో

రామ రామ రామనే రామా రామా ఓ రామో (2)

కచ్చిర్ కూడ ఎక్కినాడు రాజు మాందాత

రామ రామ రామనే రామా రామా రామో ఓ రామో (2)

అండంలోని పిండమాయే రాజు మాంధాత

రామ రామ రామనే రామా రామా రామో ఓ రామో (2)

ఎదురులేదు బెదురులేదు రాజు మాంధాత

రామ రామ రామనే రామా రామా రామో ఓ రామో (2)

అడ్డం వచ్చే వాడు లేదు రాజు మాంధాత

రామ రామ రామనే రామా రామా రామో ఓ రామో (2)

ఒరేయ్ మంత్రులారా ............

మా నాన్న కచ్చిర్ ఎక్కిన పరిపాలిస్తున్న అయితే నాకు ఎదురు చెప్పేది

లేదు ........................................

ఆడ దానికి పుట్టిన వారు రా – ఓరి మంత్రురాలా

రామ రామ రామనే రామా రామా రామో  ఓ రామో (2)

మగవాడికి పుట్టిన వాడే – రాజు మాందాత

రామ రామ రామనే రామా రామ రామో ఓ రామో (2)

ఒరేయ్ మంత్రులారా .....................

ఎంతైనా ఆడ దాని మైలతో పుట్టిన వారు రా మీరు

మగవానికి పుట్టిన నేను మీసం ఉన్న మగవాడికి పుట్టిన రాజు మాంధాతను

రామ రామ రామనే రామా రామా రామో ఓ రామో (2)

అప్పుడు మంత్రులు

ఏందయ్యా మాంధాత

ఏంది నీ అద్పు ఏంది

నీ గాద్పు ఏంది

నీ తండ్రి యవనేశుండు ధర్మాత్ముండు పుణ్యాత్ముండు కానీ,

ఇంతవరకి ......................

ఏం పాపం సేయలేదు మీ తండ్రి

నేను ఏం పాపం చేసిన మంత్రులారా

పనులు కూడా సేనుకొని మీరు బతకండి

రామ రామ రామనే రామా రామా రామో ఓ రామో (2)

లేని వారికి మేడలు కట్టిస్తున్న పెళ్ళిళ్ళు జేస్తున్న లేని వారికి అన్ని సహాయం

జేస్తున్న

ఒరేయ్ మంత్రి ........

నాకు ఎవ్వరూ లేరు

ఎవ్వరూ తట్టుకోలేదు

వచ్చిన వాళ్ళను కూడా నరికి పెట్టేదా (2)

రామ రామ రామనే రామా రామా రామో ఓ రామో (2)

నా పేరే మాంధాత – రాజు మాంధాతో

రాజుకి కొడుకులు పుట్టిన్రు ఆహో.... ఆ.....

ఈయన రాజ్యం ఏలుతున్నాడు అయోధ్య నగరం ఏలుతున్నాడు ఆహో....... ఆ...

పట్టవశం కానంత పాలన చేస్తుండు మాంధాత

మాంధాత కథ ఇలా ఉన్నంక –

పై లోకం యెండికొండ కైలాసం – ఓ రామ రామ రామో (2)

అయ్యయ్యో లింగమా – రాఘవో నందాన (2)

కైలాస పట్నంబు – రాఘవో నందాన (2)

ఆ విష్ణు ఈశ్వరా – రాఘవో నందాన (2)

ఆ బ్రహ్మ దేవుడు – రాఘవో నందాన (2)

ఆ కైలాస పట్నంబులో ముగ్గురు త్రిమూర్తులు విష్ణు ఈశ్వర బ్రహ్మ త్రిమూర్తులు

వాళ్ళ వరం చేత బిడ్డ పుట్టింది ఆహో.............ఆ

బిడ్డనూ పుట్టింది – రాఘవో నందాన (2)

బిడ్డ పేరు ఏముంది – రాఘవో నందాన (2)

రామ రామ ఓ రామ రాఘవో నందాన (2)

బిడ్డను పుట్టింది వరం చేతో .......... ఏయ్.................

శంకరుని వరం చేతో .............. ఓ.............ఓ...........ఓ...

దేవుడో ఓ....ఓ................

ఏయ్........................

బాల పుట్టెను ఓ దేవుడో....

ఆ .......ఆహో.....

దాని గుడ్లు ఉండయి గుమ్మడి కాయల రీతి

దాని గుడ్లు ఉండయి గుమ్మడికాయల రీతి ఆహో........ ఆ........

దాని పళ్ళు ఉన్నయి .......... గొడ్డలి చిప్పరితి ..........ఆ...........

ఓ దేవుడో..........

దాని నాలుక ఉంది నక్షత్ర బోలో .......... ఆహో...........ఆ

దాని శిరస్సు ఉండాది... దేవుడో.............

పొన్నకాయ రీతి దేవుడో.............

దాని తొడలున్నాయి ........ దేవుడో

అరటి స్తంభము వోలె

దాని తొడలుండయి అరటి మాకులు............అహ.........అ.......

దాని పాదాలుండయి నాయనా .......ఆ............

నక్షత్ర బోలె........... ఆహో...............ఆ............

దాని యదపక్షం ఉంది నాయనో ఆహో........... ఆ

ఎటు యేడు మూర్లు ............ ఓ................

ఆ............ ఆహో..................ఆ

దాని కుచములుండయి

గుమ్మడ కాయల రీతి............ ఓ రాఘవో ...........

ఆహో........ ఆ..............ఆ............

ఆమె పేరు బాల వీదమ్మ (ఈదమ్మ) ఓ రామ రామ రామో (2)

శివుని వరాన పుట్టెరా – ఓ రామ రామ రామో (2)

పార్వతీ బిడ్డరా – ఓ రామ రామ రామో (2)

పార్వతీ బిడ్డ శివుని వరమున పుట్టింది వీధినాంచారి (ఈదమ్మ)

అవును ....................

వీధినాంచారి ఏయ్ ............. ఆహో

దాని కళ్ళు ఎళ్ళబెడితే – ఒక రాజ్యం పోతది (2)

బాలవీదమ్మ రా ఓ రామ రామ రామో (2)

అమ్మ వారు వీధినాంచారి పుట్టింది నాయన ఆహో.... ఆ ..

పుట్టిన వీధినాంచారి యేడు రోజుల పిల్లని తీసుకొని పాయే ..............

ఎవరు లోకశంకరుడు ....

మూడు కన్నుల వాడు – ఓ రామ రామ రామో (2)

ముక్కంటి సివుడే – ఓ రామ రామ రామో (2)

మూడు కన్నుల వాడు ముక్కటి సివుడు ఆహో ....... ఆ..........

ఒక లోకానికి ఇక్కడ కాదు అక్కడ కాదు................అ.........

యేడు గుట్టలురా ........ ఓ రామ రామ రామో (2)

యేడు కొండలురా .... ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో (2)

యేడు కొండల సందున ఇంద్రలోక మయింద్రలోకం సర్వ మధ్య పాతాళలోకం

ఆహో...... అవును..............

నేలా బొయ్యారమే – ఓ రామ రామ రామో (2)

నేల బొయ్యారం పెట్టింది ఎవరు.......

లోకశంకరుడు మూడు కన్నుల వాడు ముక్కంటి సివుడు

ఆహో........ ఆ................

అయితే ఇంద్రలోకం మయి ఇంద్ర లోక సర్వ మధ్య పాతాళలోకం

గుట్టల సందున తీసుకపోయి యేడు కొండల సందున తీసుకపోయి

యేడేడు లోకాల పెట్టి

యేడేడు తలుపులు – ఓ రామ రామ రామో ॥2॥

ఉక్కు తలుపులు రా – ఓ రామ రామ రామో ॥2॥

యేడేడు తలుపులు ఉక్కు తలుపులు పెట్టి తాళాలు పెట్టి పెద్ద తాళాలు

పెట్టి లక్క ముద్దెరలు వేసి ఆహో.....ఆ....

కొండకు మాయం సేసి వచ్చిండు.............

ఇది పైన లోకాల ఉంటే కలియుగం కాదు ముందు కలియుగం పుట్టవొతుంది. ముందల దేవలోకం పుడుతుంది. ఈ దేవ లోకాన వీధినాంచారి ఉంటే బతకనివ్వరు అని మాయం సేసి లక్కముద్దెరలు వేసి భూలోకాన వేసి వచ్చిన్రు లోకశంకరుడు వేసిండు అక్కడ పెట్టి వచ్చిండు ... ఆహో.... ఆ.....

వీళ్ళు పార్వతీ పరమేశ్వరులు ............ అవును

అవతల అయిన విష్ణు లక్ష్మిదేవి ఓహో...... ఓ .....

బ్రహ్మ భార్య సరస్వతి దేవి ఆహో........... ఆ

వీళ్ళు ఆలోచన చేసుకుంటున్నారు.

ఏమని ఆలోచిస్తున్నారంటే ఆహో..... ఆ...........

కింద లోకాన అయోధ్య నగరాన్ని పరిపాలిస్తున్న యవనేశ మహారాజు

కొమారుడు రాజు మాంధాత దేవతల వరానికిపుట్టిండు ........... ఓహో ...ఓ ...........

..

దేవతల పుష్టిబలానికి – ఓ రామ రామ రామో (2)
మంధాతను ఇచ్చిన వాళ్ళు ఎవరు ........ నేనే (శివుడు)
ఇచ్చింది నేనే కదా ............... అవును ...............
ఎవరు కాలిగోటితో తీసి పారేస్తున్నాడు
అతని వంచాలి అంటే
నేనైతే వంచుతా – ఓ రామ రామ రామో (2)
ఈయన కోయిలకాడు ఎవరు – బాలా వీదమ్మ రా (2)
బాలా వీదమ్మ రా – ఓ రామ రామ రామో (2)
వీదమ్మ తల్లి రా – ఓ రామ రామ రామో
రామ రామ రామా రామా ఓ రామ రామ రామో (2)
మంధాతకు వీదమ్మకు యుద్దంబు సేసెరా – ఓ రామ రామ రామో (2)
యుద్దంబు పెట్టేరా – ఓ రామ రామ రామో (2)
యుద్దం చేపించి మంధాతను ఓడిపిస్తే ఈదమ్మ సేతిలో అని సాంభశివుడు
బ్రాహ్మణి వేషము రా– ఓ రామ రామ రామో (2)
బాపణి వేషము రా – ఓ రామ రామ రామో (2)
కట్టినాడు శివుడే – ఓ రామ రామ రామో (2)
ఈదమ్మకు మంధాతకి యుద్దము పెట్టించి మంధాతని ఏ విధంగానన్న ఓడిస్తా
అని శివయ్యా అచ్చమైన బాపణి వేషము కట్టుకొని
పంచాంగము తీసుకొని – ఓ రామ రామ రామో (2)
అయ్యా బాపనోళ్ళం రో స్వామి బాలనోళ్ళం రా (2)
ఏలె ఏలె శివుడు అయ్యా బాపనోళ్ళం
దేవా బాపనోళ్ళం రా (2)
అయోధ్య నగరం వెళ్ళి వచ్చిండు మాంధాత కాడికి వచ్చి
దండంబు ఓ రాజా ఓ రాజా మాంధాత (2)
దండంబే ఓ రాజా – ఓ రాజా మాంధాత (2)
రాజా మీ జాతికి దండంబు రాజా, మీ దగ్గరికి రావడం సంతోషం రాజా
రాజు................

ఎవరు మీరు ....... శివుని రూపంలో (బ్రాహ్మణుడు)

అయ్యా నమస్కారములు రాజా మాంధాత

పంచాంగం సెప్పి బతికేటోళ్ళం రాజా

మీరు అర్ధసేరు బియ్యము సర్వతాపిస్తే

ఒక బాయి కాడికి పోయి వంట సేసుకుని తినిపోతం రాజా .........ఆ.....

అయ్యా... బాపనోళ్ళం రా – స్వామి బాపనోళ్ళం రా.. (2)

వంగి దండలు పెట్టెదా స్వామి బాపనోళ్ళం అయ్యా

దండం పెడ్త అయ్యా .. రాజా..... మేం పేద బాపనోళ్ళం

రాజు మాంధాత బ్రాహ్మణుడిని ఏం కావాలయ్య మీకు

పంచాంగం సూస్త నీ పేరు మీద

నువ్వు మనిద్దరం పంచాంగం సూసుకుంటే బాగుంటదయ్య

ఆయన కాక ముందర పోయిన బ్రాహ్మణులు దానిమ్మ చెట్ల కున్నరు...

ఈ బ్రహ్మణుడు ముందు వెళ్ళిపోయి అయ్యా దానం దానం

దానమంటే

రాజు మాందాత –

దానమెట్ల ఉంటది రా ఓరి బాపనోడ

దానమెట్ల ఉంటది రా ఓరి బాపనోడవు రా (2)

హర హర మహా దేవా (2)

రాజు మాంధాత మీరు బాపనోళ్ళె నార ......... అని.

మాంధాత రాజు కూర్చోబెట్టిండు ఆహా...... ఆ...............

సచ్చంగా బాపనోళ్ళం స్వామి మేం

బ్రాహ్మణుడు కూర్చోబెట్టినంకా ఏమయ్యా మాంధాత ........ మగవాడికి పుట్టిన వాడా రాజా మాంధాత

ఛీ...... ఏంది..............

ఈ రాజ్యమేంది దేశమేంది నీ పట్నం ఏంది  ఈ కచ్చీర్ ఏంది నీకు తగినట్లుగా

ఒకమ్మ వస్తుంది ఆమె తోటి పాచికలాడు..........

ఆమెని ఓడించినట్లైతే

ఓ మాంధాత చక్రవర్తి ........

ఆమెని ఓడించు – ఓ రామ రామ రామో (2)

వామపురి పట్నమే – ఓ రామ రామ రామో (2)

వామపురి పట్నంలో ఉంటది అడ్డబట్ట కట్టిన ఆడివిల్ల ఆహా..... ఆ..........

ఆమెని ఓడించి

వామపురి పట్నాన్ని నువ్వైనా ఏలా రాదా – ఓ రామ రామ రామో (2)

ఓరి మాంధాత రాజా – ఓ రామ రామ రామో ॥2॥

అడ్డబట్ట కట్టిన అడది దాన్ని ఓడించి వామపురి పట్టణాన్ని గెలుచుకొని

మాంధాత నువ్వు ఏల రాదా అని చెప్తూ.........

మాయంబు అయేరా – ఓ రామ రామ రామో (2)

లోకాల శంకర – ఓ రామ రామ రామో (2)

లోకాల శంకర – ఓ రామ రామ రామో (2)

లోకాల శంకరుడు మాయం అయి ఏడికెళ్ళి వచ్చిండు ..... ఆహా......ఆ......

వామపురి పట్నమే – ఓ రామ రామ రామో (2)

శంకరుడు వచ్చేరా – ఓ రామ రామ రామో (2)

వామపురి పట్నము శంకరుడు వచ్చిండు...

చిక్కు తాళాలు లక్క, ముద్దెరలు తీసిండు తలుపులు పటాగా తీసి ఆడ

మాయం అయి ఏడ పుట్టిండు

కైలాసాన పుట్టిండు – ఓ రామ రామ రామో (2)

రాజే మాంధాత రాజా – ఓ రామ రామ రామో (2)

కైలాసాన పుట్టిన లోకాల శంకరుడు కథ అలాగుంది ఆహా....ఆ ..

ఈ తలుపులు తీసిన తల్లి లోక రక్షకురాలు లోకాల తల్లి దేవత పట్టుపగ్గాలతోని

రెట్టతోని బేటికి వస్తుంది .... ఆహా........ ఆ......

బేటికి వస్తవుంది.... ఓ రామ రామ .. రామో (2)

అమ్మ వారు బేటికి వస్తవుంది వీదమ్మ .......... ఆహా............. ఆ.

అమ్మ వారు వస్తుందే ........ ఓ ............. వీదమ్మ

పటపట పళ్ళు రో..... ఓ .. దేవుడా

పళ్ళు కరుకుతుందో.... ఓ దేవుడా

ఏయ్........

నాలుక సాపింది ........ ఓ .. ఈదమ్మ

ఏయ్...........

లేచింది బాలో ............... ఓ .........దేవుడా

ఏయ్........

యేడేడు తలుపుల్లో ........... ఓ..........

బాలదంతం ఉందే ..........ఓ..............

ఏయ్............

పై జల్లు మంటుందే .............ఈదమ్మో

పటపట పళ్ళు కొరికింది .......................... ఓ ............. దేవుడో

హరి హరి ఆ...............ఆ............. ఆహా............ రామా..........

కాళ్ళకు గజ్జెలు గట్టుకొని అమ్మ వారు ఈదమ్మ కాళ్ళకు గజ్జెలు అందెలు,

మువ్వలు, అజరామ రేఖలు, కొలకొల్ల కమ్మలు, గుత్తుంగరాలు, భన్నసరంబు, మరికొప్పు సపరాలు,

రాజుల రత్నాలు, రేకడి బిల్లలేవీ కెంపు వజ్రములు, దండ హారములు ఆహా........ ఆ............

శిరస్సుపైన చంద్రవంకలు పెట్టుకొని,యేడు పగ్గాలతోటి యేడు లోకాల నుండి తలుపులు ఎగదన్ని

లేచింది ఈదమ్మ..............

లేచింది ఈదమ్మ .......... ఓ రామ రామ రామో (2)

బాలా ఈదమ్మ రా.... ఓ రామ రామ రామో (2)

కాళ్ళకు గజ్జెలు గడసరపు నీలతోటి లేచింది అమ్మ వారు ఈదమ్మ

ఆహా ............. ఆ..............

ఈదమ్మ లేచింది కైలాస పట్నము వస్తుంది.....

ఈ కైలాస పట్నాన ఏడికి రావాలి – తండ్రి కాడికి రావాలి

ఈమె తల్లి దండ్రి లోకశంకరుడు తల్లి పార్వతి – ఆడికి రావాలి తల్లి వీదమ్మ–వీదమ్మ

కథ ఇలా ఉన్నాక ..................

లోకశంకరుడు ఎళ్ళిపోయిండు ............ ఆహా......... ఆ.

ముందు మంధాతకి చెప్పిండు కదా బ్రాహ్మణేషం కట్టుకపోయి చెప్పిండు కదా..

నీకు ఈదమ్మ వస్తే ఈదమ్మని ఓడిస్తేనే నువ్వు మంధాతవి లేకపోతే కావు ఎట్లా

ఓడించాలని అడిగిండు మాంధాత

అప్పుడు లోకశంకరుడు ...........ఆహా........ మాంధాత..........

ఈదమ్మ రీతిని బొమ్మని చేసి ఆ .............

చెక్క బొమ్మని చేసి తన మెడకి కట్టుకొని గుర్రాని కాలికి కట్టి వుళ్ళ తిప్పుకుంట

చింత బరుగులతోటి, మెరుపొడి తోటి, ఉడుకు నీళ్ళతోటి దెబ్బలు కొట్టుకుంటపొమ్మని నువ్వు

బాదార్ల పోతుంటే అప్పుడు ఈదమ్మ నీతో వాదం చేస్తదని చెప్పిపోయిందు శంకరుడు.

అయోధ్య పట్టణాన అట్టే చేస్తుండు రాజు మాంధాత

గుఱ్ఱము కాలికి కట్టుకున్నాడు చెక్క బొమ్మను చేసిండు ఆహా...

వీదమ్మ రీతి బొమ్మని చేసిండు ............ఆ.....

మెడకు గొలుసుకట్టి ఆ.............

బాదార్లపోటీ తిప్పుకుంటూ మెరుపొడి, ఉదుకు నీళ్ళు పోసుకుంటూ వీర గోళలు..

సూలాల తోటి గుద్దుకుంటూ తిరుగుతుంటే వచ్చింది వీదమ్మ...............

వచ్చినాది వీదమ్మ – ఓ రామ రామ రామో (2)

గాలి మేఘాలతో – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా రామో ఓ రామో (2)

గాలి మేఘాల తోటి వచ్చింది వీదమ్మ ఆ..ఆ......

మంధాతని అడుగుతుంది

ఓరేయ్ మాంధాత

ఓరి ఓరి మాంధాత – ఒరేయ్ మాంధాత

రామ రామ రామ నే రామా రామో ఓ రామో (2)

నా మెడకు నువ్వు గొలుసు కట్టినావ

రామ రామా రామ నే రామా రామో ఓ రామో ॥2॥

ఓరేయ్ మాంధాత బొమ్మని తీసి ఉదుకు నీళ్ళు వోసుకుంటా

మెరుపొడి సల్లుకుంటా నా బొమ్మని..... నా పేర మీద బద్ది మాను కొట్టుకొచ్చి

బద్దిమానుతో బొమ్మను చేసినవురా ఆ.................

ఓరుయ్ మాంధాత యాదవరాజా ..........అ............

వదులు బొమ్మను తీసేయు నా పేరు తీసేయు

అప్పుడు మాందాత రాజు ఏమంటున్నడంటే

ఓసేయ్ ఆడదాన

అడ్డబట్ట కట్టిన దాన ఓసెయ్ ఆడదాన

రామ రామ రామనే రామ రామా ఓ రామో

బుద్ది లేదా జ్ఞానం లేదా – ఓసేయ్ ఆడదాన

రామ రామ రామనే రామో ఓ రామో(2)

అడ్డబట్ట కట్టిన దాన – ఓసేయ్ ఆడదాన

రామ రామ రామనే రామ రామో ఓ రామో (2)

అడ్డ బట్ట కట్టిన ఓసేయ్ ఆడ దాన బుద్ధి లేదా చలో ఎల్లు ..........

అడ్డ బట్ట కట్టిన ఆడ దానివి నీకు రోషం ఉందా... మీసం ఉందా అని నన్ను

అంటావేందే.....?

అడ్డబట్ట కట్టిన ఆడ దానివి ఎల్లు

ఎల్లు ఎల్లు ఎల్లు – ఇక్కడి నుంచి వెళ్ళు ఆడదాన

రామ రామ రామనే రామ రామో ఓరామో (2)

అడ్డ బట్ట కట్టిన ఆడదాన అని అంటుండు ... మాందాత అప్పుడు వీదమ్మ

మీసం ఉందా రోషం ఉందా ఓరేయ్ మాంధాత

నీకు కళ్ళుండాయా నా రూపం బొమ్మ చేసి కొట్టడం నీకేమన్నా న్యాయమా

నిన్ను ఏమైనా అన్ననా..........

మాంధాత చక్రవర్తి ...............

ఓసేయ్ ఆడదాన...............

సుక్కలు జల్లు మన్న కాని నేనే వదలను

రామ రామ రామనే రామ రామో ఓ రామో (2)

అప్పుడు మాంధాతకు ఈదమ్మకు వాదం జరిగినాదే.......

బాల మాందాత .......

రామ రామ రామనే రామ రామో ఓ రామో (2)

అప్పుడు మాంధాతకు కోపం తగ్గించి వీదమ్మ తల్లి

ఒరేయ్ మాంధాత ........

అట్టా కాదు రా...........

బొమ్మను చేసి గొలుసు కట్టి బాదార్లు తిప్పటం కాదు రా.................

మనిద్దరం కచ్చిర్‌లా కూసోని పాశికలు ఆడుదాం నువ్వు ఓడిపోతే నేను గెలుస్తా

నేను ఓడిపోతే నువ్వు గెలుస్తవు అంటూ

నన్ను ఓడిగొట్టి నేనెళ్ళి పోతున్న అంటుంది వీదమ్మ ఆహా..........ఆ..........

మరేమిస్తావు నువ్వు ఓడిపోతే అంటూ .......... ఇద్దరి మధ్య వాదాలు ఎట్టుకున్నారు...

వాదాలు పెట్టుకొని పాశికలు ఆడుదాం అంటూ వీదమ్మ కచ్చిర్ కాడికి తోలుకొచ్చింది...

ఆహో........ఆ

మాంధాత ఈదమ్మ పాశికలాట ఆడుతారే

ఓ రామ రామ రామో (2)

బాల ఈదమ్మ రా – ఓ రామ రామ రామో (2)

మాంధాత, ఈదమ్మ మాయ జుదాలాటాడుతున్నరు ఆహో........ ఆ........

పాశికలాటలు ఆడుతారే – ఓ రామ రామ రామో (2)

బాల ఈదమ్మ రా – ఓ రామ రామ రామో (2)

ఆ ఈదమ్మ తల్లి ఏం చేసిది అంటే

బ్రాహ్మణేషం కట్టేరా – ఓరామ రామ రామో (2)

బాల ఈదమ్మ రా– ఓ రామ రామ రామో (2)

బ్రాహ్మణేషం కట్టుకొని బాల ఈదమ్మ కచ్చిర్‌లా కూసున్నది.......

ఆమెని చూసి రాజు మాంధాత – ఇంతవరకి వచ్చింది ఎవరు అని అడిగిండు మాంధాత

అప్పుడు ఈదమ్మ ....

ఇంత వరకి వచ్చింది ఆమె ఈదమ్మ నీ దెబ్బకు నీ లెక్కలకు ఎక్కడెళ్ళి

పోయిందో ఆమె.........

నేను పేద బ్రహ్మణుని అయ్యా....

రాజ్యాలు తిరిగేటి ఈ పేద బ్రాహ్మణుని రా (2)

పాశికలాట ఆడుదామ మాంధాత చక్రవర్తి అని బ్రాహ్మడు అక్కడ మాంధాత

కచ్చిర్ లా కూసున్నాడు జనమంతా కచ్చిర్ లా నిండా నిండుకున్నారు...

అప్పుడు రాజు మాంధాత

ఏముంది రా నీదగ్గర కట్టుబట్ట లేదు తోడుకున్నా అంగి లేదు...

ఏందయ్యా బ్రాహ్మణ నీవు....

మాయ ఈదమ్మ ......

అయ్యా ఒకసారి ఆడయ్య నీకు నమస్తే అయ్యరాజు మాంధాత
నమస్తే అంటుంది ఈదమ్మ మగ వేషం కట్టింది బ్రహ్మణేషం కట్టి పిలక జట్టు
పెట్టుకుంది.
మాయం – మాయ ఈదమ్మ
ఎస్తుస్రు నాయనా ........
జూదంబు వేసింది....ఓ రామ రామ రామో (2)
జూదాలు వేసిరి – ఓ రామ రామ రామో (2)
బాల ఈదమ్మ రా – ఓ రామ రామ రామో (2)
ఏసిండు మాంధాత పాశిక ఏసిండు – అవును
ఏసింది వీదమ్మ పాశిక ఏసింది
ఓడింది ఈదమ్మ – ఓ రామ రామ రామో (2)
గెలిచినాడు మాంధాత – ఓ రామ రామ రామో (2)
వీదమ్మ ఓడిపోయే బ్రాహ్మణుడు ఓడిపోయిండు మాంధాత గెలిచిండు ఆ ..........
ఏమి రా బ్రహ్మణ ఓడిపోయినవు ఏం ఇస్తున్నవు
నాయనా నా కాడ ఉన్నది ఇస్త కాదంట లేను.......
నా సేతిలుండేది సెంబు నీకు ఇస్తున్న

సెంబు నీకు  ఇచ్చినాను – ఓ రామ రామ రామో (2)
రెండవ సారి జూదాలు ఎసిస్రు (మాందాత ఈదమ్మ)

గెలిచిండు మాంధాత – ఓ రామ రామ రామో (2)
ఓడినాడు బ్రాహ్మడు – ఓ రామ రామ రామో (2)
ఇప్పుడు ఏం ఓడుతాన్నవు బ్రాహ్మణోత్తమ .......ఆ...........
తొలుత సెంబు ఓడినవు............... ఇప్పుడు ఏం ఓడుతవు
అయ్యా .... నా దగ్గర ఇంకా పంచాంగం కట్ట ఉంది.

పంచాంగం ఇస్తవున్నా – ఓ రామ రామ రామో (2)
రాజా మాంధాత రాజా – ఓ రామ రామ రామో (2)

అవన్నీ రాస్తుస్రు మంత్రులు .....................

అష్టపాతానులరా ఇవన్నీ రాసుకొ(ని -  ఆ రాస్తనే ఉన్నం రాజా....

అప్పుడు మాయ ఈదమ్మ తల్లి

అయ్యా ఇంకొక్కసారి ఆడ మూడు సార్లు ఓడ మూడు సార్లు

నువ్వు రెండు మాట్లు గెలిసినవు నేను రెండు సార్లు ఓడిపోయినా.....

ఒక్కటే ఉంది రాజా అంటూ

వీధినాంచారి దేవతలను తలిచినాది

దేవతలను తలిచినాది – ఓ రామ రామ రామో (2)

దేవతలారా విష్ణు దేవుడలారా .... ఆ...... ఆహా............ఆ................

గాంధర్వ లోక దేవతలను తలిచినాది ఆ........ ఆహా............ ఆ.......

ఇంకా లోకశంకరుడని తలిచి ఆ...........ఆ...........

తల్లి పార్వతిని తలిచినాదే ........ఆ..............ఆ...............

కుడి సేతిలుండే ముద్దు లింగమయ్య ఆహా..................ఆ

ఎడమ సేతిలుండే తల్లి మారెమ్మ ఆహా............ఆ.............

నొసటన ఉన్న తల్లి పార్వతిదేవి ఆహా..........ఆ.................

యద మీద వుండ తల్లి భూతల్లి ఆహా............ఆ.............

యద మీద ఉండే భూతల్లి నీవు ఆహా.............ఆ.............

గెలిపించమని ఈదమ్మ అందరిని తలిపించింది................

ఆ............ ఆహా...................ఆ...............ఆ............

ఇంగా ఏసింది ఈదమ్మ ............ ఓ రామ రామ రామో (2)

ఏసిండు మాంధాత – ఓ రామ రామ రామో (2)

గెలిసింది వీదమ్మ ఓడిండు మాంధాత (2)

ఏం వోతి మాంధాత – ఓ రామ రామ రామో (2)

నోట వేలు పెట్టుకుని కిలకిల నవ్వేవాడు కలకల అయిపోయిండు ....

ఓరేయ్ మాంధాత .................. ఓడురా నువ్వు

(బాహ్మణోత్తమ నీయేలే కచ్చిర్ నీకైన ఓడేదా....

అప్పుడు మాయ (బాహ్మణుడు....

కిలకిల నవ్వింది .......... ఓ రామ రామ రామో (2)

పిలక జట్టు తాకినాది .......... ఓ రామ రామ రామో (2)

రెండవ సారి ఈదమ్మ పాశిక వేసింది.....
రెండవసారి మాంధాత పాశిక వేసిండు ఆహా....ఆ

ఓడిండు మాంధాత – ఓ రామ రామ రామో (2)

గెలిచినాది వీదమ్మ – ఓ రామ రామ రామో (2)

ఏం ఓడినవు మాంధాత ... రెండవ సారి ఓడిపోయినవు మాంధాత ఏం
ఓడుతున్నావు అని వీదమ్మ అడిగింది.. ఇలా అడిగి వరకల్లా మాంధాత .........
నేనేలా దేశము – ఓ రామ రామ రామో (2)
ఈదమ్మ గెలిచింది బ్రాహ్మణేషం తోటి అంగ.......అ........
రెండవసారి మాంధాత ఓడిండు........
ఏం పోతివి మాంధాత – ఓ రామ రామ రామో ॥2॥
తొలుత నేనేలే కచ్చిర్ – ఓడిన
మలుత నేనేలా రాజ్యాన్నిచ్చిన
మూడవ సారి బంగార నవరత్న మాలలు ఇచ్చెదను....
నాల్గవ సారి ఏసిన్రు పాశికలు....

నాలుగొక్కసారి రా – ఓ రామ రామ రామో (2)

నాలుగో సారి వేస్తే నాల్గవ సారి ఓడిపోయిండు మాంధాత........
నాలుగవ సారి బ్రాహ్మణుడు వీదమ్మ గెలిచింది...
ఏం ఓడితివి మాంధాత – ఓ రామ రామ రామో (2)
నా ధనరాసుల తర్వాత నా పన్నెండు లచ్చల సైన్యం నీకైనా ఓడినా
నీకైన ఓడిన – ఓ రామ రామ రామో (2)
ఓరోరి బ్రాహ్మణ – ఓ రామ రామ రామో (2)
ఓరేయ్ బ్రాహ్మణ ఇది నాలుగవసారి అయింది...
కాదయ్య అని బ్రాహ్మణి వేషంలోఉంది వీధినాంచారమ్మ కానీ,
స్వామి మాంధాత మహారాజా.............
వీదమ్మ అయిదవ సారి వేద్దామని

అయిదొక్కసారి రా.... ఓ రామ రామ రామో (2)

పాశికలు వేసేరా – ఓ రామ రామ రామో (2)

అయిదవసారి కూడా మాంధాత ఓడిండు, బ్రాహ్మణుడు గెలిచిపోయిండు
ఏం ఓడితిని మాంధాత – ఓ రామ రామ రామో ॥2॥
ఓరేయ్ బ్రాహ్మణోత్తమ, కన్య బ్రాహ్మణా ...........
మొత్తం నేనేలా రాజ్యాలే నీకు ఓడినాను. ఇంట్ల సొమ్ములే నీకు ఓడినాను.
ధనవాన్యాలు, సైన్యాన్ని , నీకు ఓడినాను ఏలికి రాయి ఉంగురం లేకుండా
మొత్తంగా నీకు ఓడిన నా భార్య పిల్లలు కట్టుబట్టలతోని బయటకు వెళ్తున్న .........

బయటకు వెళ్తున్న – ఓ రామ రామ రామో (2)

అప్పుడు బ్రాహ్మణుడికి దండం పెట్టి...

లేచిండు మాంధాత – ఓ రామ రామ రామో (2)

లేచిండు మాంధాత తన భార్య కాడికి వచ్చి...

తన భార్య ఎవరంటే....

భార్య విమలాంగిదేవి – ఓ రామ రామ రామో (2)

ఇద్దరు కొమరుల తోలుకొని, తన భార్యను తొలుకొని, ఆ..........

కచ్చిర్ కు దండం పెట్టిండు.......దండం పెట్టి

అడవితోవ పట్టెరా – ఓ రామ రామ రామో ॥2॥

రాజు అడవితోవ పడ్తుంటే వీధినాంచారమ్మ బ్రాహ్మణేషం మార్చి ఈదమ్మ

అయి కిల్ల కిల్ల నవ్వింది ఆహా....

ఏయ్...

కిల్ల కిల్ల నవ్వేరా ... ఓ రామ రామ రామో (2)

ఓరి మాంధాత రాజా – ఓ రామ రామ రామో (2)

ఓరేయ్ మాంధాత రాజా ...

ఇంత మురిసి నువ్వు మగవాళ్ళకి పుట్టినవు ఆడ వాళ్ళకు పుట్టలేదు మగవాళ్ళకి పుట్టిన అని ఇంత మురిసి ముటాకులై కాలం వచ్చినోళ్ళకల్లా కన్న బాధలు పెట్టుకుంటా కన్న శ్రమలు పెట్టుకుంటా నన్న రా ఓడించేది....

వీధినాంచారి రా – ఓ రామ రామ రామో (2)

కిల్ల కిల్ల నవ్వేరా – ఓ రామ రామ రామో (2)

వీదమ్మ అయోధ్య పట్టణంలో ఉంది ఆహా... ఆ.............

ఇద్దరు కొడుకుల తోలుకొని, రాజు మాంధాత .........ఆ.............

తన భార్య విమలాంగిని తోలుకుని ఆహా... ఆ....

అడివి దారి పట్టుకొని ........ ఓ రామ రామ రామో (2)

గోడాడు కుంటరా.... ఓ రామ రామ రామో (2)

మాంధాత రాజు ఏడ్చుకుంటా గోడాడుకుంటా అయోధ్య నగరాన్ని విడిచి పోతావుంటే.. అమ్మ వారు వీదమ్మ మాంధాత సక్కగా పోయి ఎక్కడైనా జీతమో బోతమో చేసుకొని బతుకుతాడు. వీడిని హరి బాధలు పెడితేనే నా సంగతి గుర్తు ఎరుగడు...

అమ్మ వారు ఈదమ్మ.............

గోల్లేషం కట్టెరా – ఓ రామ రామ రామో (2)

బాల వీదమ్మ రా – ఓ రామ రామ రామో (2)

గొల్లేషం కట్టుకొని ఇద్దరు జీతగాళ్ళు వెంబడి పెట్టుకొని ఆ

అప్పుడు ఆమె మాయ సేత సవాలచ్చ గొర్లు రా...

సవాలచ్చ గొర్లురా – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో (2)

బాలవీదమ్మ రా – ఓ రామ రామ రామో (2)

ఆ ..... సవాలచ్చ గొర్లు వేసుకుని, ఇద్దరు జీతగాళ్ళ తీసుకొని గొంగడి భుజాన వేసుకొని ............

గొల్ల పంచె కట్టెర – ఓ రామ రామ రామో (2)

కట్టి రుమాలు రా – ఓ రామ రామ రామో (2)

రుమాలు కట్టుకొని మగపిల గాని లాగ పిడికెడు మీసాలు పెంచుకొని అమ్మ వారు

వీదమ్మ మగరూపం తోటి.........

జీవాల వెండి ............ ఓ రామ రామ రామో (2)

తాను తిరుగుతున్నది – ఓ రామ రామ రామో (2)

జీవాల వెండి తిరుగుకుంటూ గొల్లేషంతోటి పోతావుంది ...... ఈదమ్మ ఆహో....ఆ..

వృక్షాల నడుమ గొర్లు పోతవున్నాయి ఆహో............ఆ...

చిన్నారు పన్నారు చింతల వృక్షాలు ఆహో............ఆ..........

నారికేళంబు నాగమల్లెలు ఆహో.... ఆ.....

శారద తాంబాన చంబ నిమ్మలును ఆహో.... ఆ......

ఆహో....... ఆ..............ఆ......... ఆహో......

యేదేడు కురుమలు – ఎత్తు కురుమలు దాటింది..

యేదేడు గట్లు ఎల్ల తిరిగినాది ఆహో... ఆ...

ఆడ కేక వేసింది ఈడ కేక వేసింది ఆహో........ ఆ............

ఈడ గొల్ల కూత వేసే జీవాలను నేసె ఆహో.... ఆ.

ఈమె కథ ఇక్కడ ఇలాచేస్తే......................

ఆయన కంటే ముందలనే మాయమై మయి గొర్లు మేసుకొని అక్కడ ఉంటుంది...

అమ్మ వారు విమలాంగి రాజు మాంధాత ఇద్దరు కొమరులను వెంబడి

వెట్టుకుని అడివిలా పోతవుందు....

ఆరుట్ల మనులు, పాపమ్మ కురువలు, పాలవెల్లి గడ్డలు దాటుకుంటూ

వెళ్ళిపోతవుందు....

ఎండాకాలం రోజు రా – ఓ రామ రామ రామో (2)

నడవలేదు మాంధాత – ఓ రామ రామ రామో (2)

బాల విమలాంగి రా – ఓ రామ రామ  రామో (2)

విమలాంగి, రాజు మాంధాత ఇద్దరు పిల్లలు తీసుక –  ఓ రామ రామ రామో (2)

రాజు పోతూనే ఉండేరా – ఓ రామ రామో రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో (2)

నడుచుకుంటూ వెళ్ళిపోతా ఉన్నారు రాజు మాందాత ఆహా..... ఆ.................

అడవిలో వెళ్ళి పోతా ఉన్నారు రాజ మాంధాత ఆహా...ఆ.

చేరవోతే చెట్టు లేకపాయే....  ఆహా... ఆ.........

కుడి కంట కన్నీరు కుంభ వర్షం మాయే ఆహా..... ఆ.........

ఎడమ కంట కన్నీరు వరదలయి పాయే ఆహ......ఆ....

నీయెడా కచ్చిర్ అయోధ్య నగరము ఆహా... ఆ...

అయోధ్య నగరానికి నాకు ఎడబాసిందోయి ఆహా....ఆ..

ఆహా....ఆ.......ఆ.....

స్వామి...............

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో  (2)

గోడాడు తున్నడయ్యో మాంధాత (2)

ఓ భార్య విమలాంగి ఓ దేవుడో (2)

పట్నం విడిచి పోతిమయ్యో ఓ దేవుడో .....(2)

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో (2)

తన ఇల్లు విడిచినాడే – ఓ రామ రామ రామో (2)

తన పట్నం విడిచిపాయే  – ఓ రామ రామ రామో '(2)

ఏమి బాధలు వచ్చేనయ్యో మాంధాతకో (2)

ఏమి కష్ట వచ్చేయ్యో మాంధాతకి (2)

కుడి కంట కన్నీరు – రామ రామ రామో (2)

కుంభవర్షం అయేనమ్మ నా దేవుడో ('2)

వలపోస్త ఉన్నదయ్యో మాంధాత (2)

వలవోసుకుంటూ వలవోసుకుంటూ గోడాడుకుంటూ ఆహో.....ఆ...

అడవి పట్టుకొని వెళ్ళి పోతవుండోయి ఆహో.....ఆ..

అడవిలా ఒక్క అడవి కాదు ఒక్క దేశం కాదు మున్నుట అరవై ఆమడల

అడవిగా ఉన్నది – ఓ రామ రామ రామో (2)

అరికాలిన ఎండ రా – ఓ రామ రామ రామో

రామ రామ రామ రామా ఓ రామ రామ రామో (2)

బాల ఈదమ్మ రా – ఓ రామ రామ రామో ('2)

శని శనేశ్వరుని కంటే ఎక్కువగా అయింది ఈదమ్మ

బాల ఈదమ్మ రా ఓ రామ రామ రామో (2)

అడవిలో వచ్చి పడ్డడు మాంధాత చక్రవర్తి తన భార్య విమలాంగిని తోలుకొని వచ్చిండు .........

ఇద్దరు కొడుకులను ఎత్తుకొని వచ్చిండు రాజు మాంధాత ఆహో.......ఆ..

జీవాల కాడికి వస్తుండు ఆహో.....ఆ

ఆ మాంధాత వొస్తుంటే...

జీవాల మందలు – ఓ రామ రామ రామో (2)

జీవాల మందరా – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

రాజు మాంధాతకు అవుపడ్డయి గాని ........... మాంధాతకి అక్కడ అన్నం మీద ఆధారం మీద సోయి లేదు.... అవును ...........

ఏ రాజ్యం బోవాలి ఏ దేశం బోవాలి ఎక్కడ జేయ్యాలి ఆహో.....ఆ...

ఇదే సింతలోనే యావ తోటి పోతుండు రాజు మాందాత ...........ఆ......

అట్టా సూసింది వీదమ్మ ..................ఆ...................

ఈడికి ఆకలి లేనిద దూప లేనిది మనకు మళ్లదని పిల్లలకు ఆకలి

పుట్టియ్యాలని పిల్లలకు ఆకలి పుట్టించింది అమ్మ వారు ఆహా... ఆ....

దండంబు ఓ నాయనా – ఓ రామ  రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

మాంధాత కొడుకురా – ఓ రామ రామ రామో (2)

అయితే నాయన ఆ విష్ణు దేవుడు ఆయన పేరు ..........

విష్ణు మూర్తి ఉన్నడు – ఓ రామ రామ రామో (2)

చక్కని రాజురా – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో (2)

విష్ణు పేరు పటమారి కిషికింద అని పెట్టుకున్న పేరుంది ........అవును....

కొడుకు కిషికిందా ఆ..........ఆ..........

ఏమంటుండు మాంధాత రాజు కొమారుడు ఆ.........

నాయన మాంధాత ............

ఆకలవుతయున్నది – ఓ రామ రామ రామో (2)

నాయనా మాంధాత రాజా –  ఓ రామ రామ  రామో(2)

కిషికిందుడు జూసి పెద్ద కొడుకు ఆకలవుతుందంటే .........

ఆధారం ఉందా ... ఇడా నీళ్ళు ఉన్నాయా ఏం తెచ్చిపెడుదు .....

నాయనా మాంధాత ....

అగ్గో అగ్గో ఆడంగా...

పొడేలు పోతుంది – ఓ రామ రామ రామో

రామ రామ  రామో రామా ఓ రామ రామ రామో (2)

ఆ పొడేలు పట్టి దాని చర్మం తీసి కురొండుకుని ఆ..............

మనమైన తిందామే –  ఓ రామ రామ రామో (2)

ఒకటి కాదు రెండు జీవాలు ఎళ్ళిపోయే ఆహా...ఆ....

జీవాల వెంట ఆ గొల్లోడు పాయే ఆ.........

ఆ ఒక్కటిని వాళ్ళను సూసింది వీధినాంచారమ్మ అక్కడ మంత్రించి

మత్తు సల్లింది ఆహా............ఆ.......

అది వల్ల సూట్టె తిరుగుతుంది ఆ.........

తగరు అదుకుందు రాజు మాంధాత ఆహా...ఆ...

తగరు అందుకున్నడు గానీ..

చేతిలోకత్తి లేదు..... ఓ రామ రామ రామో (2)

చేతిలో కత్తి లేకపోతే పక్కన సూస్తే నాయన కల్పవృచ్చం జెగ్గ...

కల్పవృచ్చం జెగ్గ రా.... ఓ రామ రామ రామో (2)

కల్పవృచ్చం అనగా తాటిసెట్టు......

తాటిసెట్టు ఉన్నది – ఓ రామ రామ రామో (2)

తాటిజెగ్గని ఉటాయించి గుంజుకొని భూమిలో ఉన్నది.చెదలు తిన్నది

గదా వట్టి జెగ్గని తీసుకొని తగరుని,

గొంతైన కొసినారు – ఓ  రామ రామ రామో (2)

దాని చర్మం తీసెరా – ఓ రామ రమ రామో (2)

దాని చర్మం తీసి దాని కూర ఒలిచిన్రు ఆహా.....ఆ...

ఒలిచిన్రు గానీ ..................

కుండ లేదు గిండ లేదు – ఓ రామ రామ రామో (2)

వండనీక కుండ లేదు – ఓ రామ రామ రామో (2)

వండనీక కుండ లేదు భగవంత శంకర శివ శివ అని అహ..........అ.........

అక్కడ సూస్తే సముద్రం ఉన్నది సముద్రం ఒడ్డు సాకిరేవు ఉంది.

సాకిరేవు కాడ సాకలోళ్ళు ఉతికే దగ్గర కుండలున్నాయి....

కుండాలు ఉన్నయి ..... ఓ రామ రామో రామో (2)

సవుడు సున్నం వెట్టి బట్టలు నానపెట్టే దగ్గర కొత్త కుండలున్నయి సముద్రం ఒడ్డున

రెండు కొత్త కుండలు తీసుకొని ఆ........

అదే సముద్రం ఒడ్డున ................

వంటలు చేస్తవున్రు – ఓ రామ రామ రామో (2)

ఆడనే కారపు పొట్లాలు దొరికినయి మాయ ఈదమ్మ తయారు సేసిపెట్టింది...

ఆహా............ఆ...........

అదే మాయ కారం ఉప్పు.... తెచ్చిపెట్టిన వీదమ్మ వంట సేసి ఎవరి విస్తరాకులో

వాళ్ళు పెట్టుకొని తిందాం అనే సరికల్లా

వచ్చిందు గొల్లోడు – ఓ రామ రామ రామో (2)

వచ్చినాడు గొల్లోడు – ఓ రామ రామ రామో (2)

గొల్లవాడు వచ్చెర  – ఓ రామ రామ రామో (2)

గొల్లోడు వచ్చి ఏందిరా ... నాయన ఈ కూర ఏం సంగతి అని సన్నగా

వచ్చిండు.......... ఆ...........ఆ.........

అప్పుడు మాంధాత ...........

యాట పిల్ల ఈడంగా పోతుంటే పట్టుకున్నం పిల్లలు ఆకలి ఆకలి అంటుంటే

యాటను కోసి కూరొండి వెట్టిన అయ్యా......

ఏయ్ పైసలు అయితయి – ఓ  రామ రామ రామో (2)

పైసలు అయిత వయ్య పైసలు పొడేలుకి పైసలు కట్టు......

ఒక్క గవ్వ పైస లేదు చిల్లుపోయిన గవ్వ సేతిల లేదు మళ్ళీ ఈడంగా

వస్తం గదా మళ్ళొచ్చేటప్పుడు ఇక్కడ ఉంటవు  గదా నీ పైసలు నీకిస్తం అయ్యా

అప్పుడు గొల్లోడు...............

కొడుకుల్లరా పైసలియ్యండని నా గొర్రె పొట్టేలును కోసుకొని కూరొండుకున్నరు

కూరవంతే నాకు పైసలియ్యరని.

అక్కడ వీధినాంచారమ్మ మగ వేషంలో ఉంది ఆహా.........ఆ.......

అక్కడ నుండి ఈదమ్మ ..................

వండుకున్న కూరను – ఓ రామ రామ రామో (2)

వొల్కానూ వోసెరా – ఓ రామ రామ రామో (2)

తినేటి కూర రా – ఓ రామ రామ రామో (2)

తినేటి కూరను వొల్క వోసింది ........... ఆహ......... ఆ........

వీధినాంచారమ్మ గొల్లోడి వేషంలో ఉంది .............ఆ.........

జిడ్డు గోలను పట్టుకొని మాంధాత గళ్ళ పట్టుకొని....

కొట్టరాని దెబ్బలు –  ఓ రామ రామ రామో (2)

బాలవీదమ్మ రా – ఓ రామ రామ రామో (2)

కొట్టరాని దెబ్బలు, తిట్టరాని తిట్లు తిట్టింది బాల ఈదమ్మ ....... ఆహా.............ఆ..

రెక్కలు బొక్కలు ఇరిగే దాక కొట్టింది, మంచి నిమ్మ సెట్టుకు కట్టేసి ఇష్టమొచ్చిన దెబ్బలు కొట్టింది. ఆహా............ఆ............

అమ్మ వారు ఈదమ్మ ఆహా..........ఆ............

దెబ్బలు కొట్టిపాయే ................. ఓ రామ రామ రామో (2)

బాల ఈదమ్మ  రా – ఓ రామ రామ రామో (2)

హరి హరి ఆ.............ఆ.............

కొట్ట రాని దెబ్బలు ................ ఓ రామ రామ రామో (2)

బాల కొట్టింది రా.............. ఓ రామ రామ రామో (2)

అక్కడ మాంధాతని కొట్టరాని దెబ్బలు కొడితే భార్య విమలాంగి ఆహా...........ఆ........

గొల్లోనికి అడ్డుపోయి కొట్టకయ్య గొల్లాయన నీకు ఏం పుణ్యమొస్తదయ్యా నీ

యాట పిల్లను తిన్నదానికి నీకు జీతం ఉండి నీ డబ్బులు ఇస్తం గానీ

నా భర్తను కొట్టకయ్యా................ విమలాంగి అడ్డువోతే

విమలాంగి కొట్టినాది – ఓ రామ రామ రామో (2)

భార్య భర్తలు రా – ఓ రామ రామ రామో

రామ రామ రామా ఓ రామ రామ రామో

చంపలచ్చులు కొట్టెరా – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

షిల షిల రక్తం సిమ్మటిల్లుతుంది .......... ఆహా.............ఆ......

ముక్కునోట రక్తం గక్కిందు రాజు మాంధాత ఆహా........ ఆ.

అయ్యో...............

స్వామి రామ రామ రామా రామా ఓ రామ రామ రామో (2)

కొట్టరాని దెబ్బలమ్మ ఈదమ్మకు

కొట్ట రాని దెబ్బలమ్మ ............. రామ రామ రామో (2)

దెబ్బలచ్చులు కొట్టినాది ఈదమ్మరో (2)

గొల్లేషం తోటి ఉంది ఈదమ్మ రా....

రామా రామా రామ రామ రామో

గొల్లోలా వేషమయ్యా ఓ దేవుడో

కట్టినాది ఈదమ్మ ఓ దేవుడో

కొట్టరాని దెబ్బలు కొట్టె ఈదమ్మ రో

రక్తంబు గక్కినాడు ఓ దేవుడో.............

రామా రామా రామా రామ రామ రామో

కాళ్ళ మీద పడ్డదమ్మో విమలాంగి (2)

నా భర్తను కొట్టకయ్యా ఓ దేవుడో (2)

కూలీ నాలి చేసుకొని ఓ దేవుడో (2)

నీ బాకీ కడ్తమయ్య ఓ నాయనో (2)

స్వామి రామా రామా రామా రామ రామ రామో (2)

తన్నులు తన్నవట్టే ఓ దేవుడో ॥2॥

రామా రామా రామా రామ రామ రామో ॥2॥

ఎగేసి దన్నవట్టే గొల్లోడు

ఎగేసి తన్నవట్టే ఈదమ్మరో ॥2॥

కొట్టరాని దెబ్బలు కొట్టే తిట్టరాని మాటలు తిట్టే ఆహా..... ఆ.........

కొట్టికొట్టి కోల అరిచినాది ఆహా.........ఆ...........

అక్కడ మాంధాతని, విమలాంగిని విడిచిపెట్టె......... ఆ......

బాల ఎల్లిపాయెర – ఓ రామ రామ రామో ॥2॥

రాజే మాంధాత రాజు – ఓ రామ రామ రామో ॥2॥

ఏడ్చుకుంట గోడాడే – ఓ రామ రామ రామో ॥2॥

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

రాజు మాంధాత అక్కడ నాయన ఏడ్చుకుంట

గోడాడు కుంట ఒళ్ళంతా నొప్పులు

వట్టి ఒళ్ళంతా వాచింది మాంధాత చక్రవర్తికి ............ అవును.......

భార్య విమలాంగిని తోలుకుని......

బాల ఎల్లిపాయెర – ఓ రామ రామ రామో (2)

రాజే మాంధాత రాజు – ఓ రామ రామ రామో (2)

ఏడ్చుకుంట గోడాడే – ఓ రామ రామ రామో (2)

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

రాజు మాంధాత అక్కడ నాయనా ఏడ్చుకుంట గోడాడుకుంట ఒళ్ళంతా నొప్పులు వట్టి వాచింది.

మాంధాత చక్రవర్తి ............. అవును............

భార్య విమలాంగిని తోలుకొని

కొడుకుల తోలుకొని....... అవును......

ఇంగింతా పట్నం – ఓ రామ రామ రామో (2)

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

ఇంగింతా రాజ్యము ఎళ్ళివచ్చినాడు – అవును...

రాజు మాంధాత ఆహో.........ఆ.....

ఇంగింతా రాజ్యాము ఎళ్లివచ్చినాడు అవును .............

రాజు మాంధాత అహ.........అ............

భార్య విమలాంగిని, కొడుకుల తోలుకొని వస్తుంటే అక్కడ వీదమ్మ మళ్ళ మాంధాత పోతుంటే ......................

మామిడి పళ్ళ వృచ్చమే – ఓ రామ రామ రామో (2)

చేసింది ఈదమ్మ – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

మామిడి పళ్ళు ఒకతాన జడలు కాసినట్లు కాసినయి, ముంత మామిడి పళ్ళు కాసినయి......

కొడుకులున్నరు... అన్నం లేక ఆరు పూటలు అయింది...

ఆహో................ ఆ.......ఆ.............

తండ్రి నాయన మాకు ఆకలయితుంది...

కూరొండితే వొల్కపాయె... అక్కడే మామిడి సెట్టు ఉంది ఆ...........

ఏం సక్కని చెట్టు ఏం సక్కని పండ్లు ఒక నాలుగు పండ్లు తెప్పిస్తే మేం కూడా తింటము.......

మేం కూడా తింటము... ఓ రామ రామ రామో (2)

ఆకలికి తాల లేము – ఓ రామ రామ రామో (2)

ఈ ఆకలికి తాల లేము తండ్రిని బాధపెడ్తుంటే ఆహో... ఆ

అక్కడిక్కడ సూస్తే ఎవ్వరూ లేరు ఆ........

ఈ అడవిలో ఒక్కటే సెట్టుంది అవును....

ఈ సెట్టెక్కి నా పిల్లలకు తెంపిస్తా అని

రాజు మాంధాత ఆహో...ఆ....

ఎక్కిండు వృచ్చము – ఓ రామ రామ రామో (2)

ఎక్కినాడు వృచ్ఛమే – ఓ రామ రామ రామో (2)

మామిడి పండ్లురా – ఓ  రామ రామ రామో (2)

రెండు పండ్లు తెంపి కింద కేసిండు ఆ..........ఆ...........

వచ్చింది కావాలి కాదు ........ ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

వచ్చింది ఈదమ్మ – ఓ రామ రామ రామో

వచ్చినాది ఈదమ్మ – ఓ రామ రామ రామో

ఈదమ్మ ఏం వేషంతో వచ్చిందంటే...

ఆ తెలుగోళ్ళ వేషము తోటి అమ్మ వారు వీధి నాంచారమ్మ ఆహా....ఆ

చూస్తే తెలుగు వాళ్ళ రూపమే మొత్తంగా ఆ.....

ఎవరయ్యా ఎవరయ్యా – ఓ రామ రామ రామో

ఎవరయ్య మీరెవరు – ఓ రామ రామ రామో

ఎవరయ్య ఏంది చెట్టెక్కినవు చెట్టుకు ఎవ్వడూ లేడా దిక్కు లేదా దీపతి లేదా ఏ పుణ్యానికి వచ్చినయ కాయలు మీ పిల్లలకు తెంపిస్తున్నవు

చెట్టు దిగు అంటే......

మాందాత అమ్మ నా పిల్లలు ఆకలిగొన్నరు తల్లి నా పిల్లలు ఆకలిగొన్నరు

అన్నం లేక ఆరు పూటల దినమైంది............

ఆరునేళ్ళ దినమాయే – ఓ రామ రామ రామో (2)

పుణ్యాము ఉంటది – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

నీకు పుణ్యముంటది తల్లి అని చేయెత్తి దండం పెట్టి.. అక్కడ రెండు పండ్లు తెంపినోడు కిందకు దిగే వరకల్లా ..............ఆ.................

దిగినోన్ని దిగినట్టే అమ్మ వారు ఈదమ్మ పట్టుకుంది...

పట్టుకుంది ఈదమ్మ – ఓ రామ రామ రామో (2)

గల్ల పట్టుకొని ఆ.......ఆ...... మాంధా గల్లా పట్టుకొని

రాండోయ్ మంత్రులు – ఓ రామ రామ రామో (2)

రాండోయ్ మంత్రులారా – ఓ రామ రామ రామో (2)

ఓరేయ్ మంత్రులారా .......ఆ...........

ఎక్కినాడు వృచ్ఛమే – ఓ రామ రామ రామో (2)

మామిడి పండ్లురా – ఓ  రామ రామ రామో (2)

రెండు పండ్లు తెంపి కింద కేసిండు ఆ...........ఆ............

వచ్చింది కావలి కాడు ........ ఓ రామ రామ రామో   ॥2॥

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

వచ్చింది ఈదమ్మ – ఓ రామ రామ రామో

వచ్చినాది ఈదమ్మ – ఓ రామ రామ రామో

ఈదమ్మ ఏం వేషంతో వచ్చిందంటే...

ఆ తెలుగోళ్ళ వేషము తోటి అమ్మ వారు వీధి నాంచారమ్మ ఆహా....ఆ

చూస్తే తెలుగు వాళ్ళ రూపమే మొత్తంగా ఆ.....

ఎవరయ్యా ఎవరయ్యా – ఓ రామ రామ రామో

ఎవరయ్య మీరెవరు – ఓ రామ రామ రామో

ఎవరయ్య ఏంది చెట్టెక్కివు చెట్టుకు ఎవ్వడూ లేడా దిక్కు లేదా దీపతి లేదా ఏ

పుణ్యానికి వచ్చినయ కాయలు మీ పిల్లలకు తెంపిస్తున్నవు

చెట్టు దిగు అంటే......

మాంధాత అమ్మ నా పిల్లలు ఆకలిగొన్నరు తల్లి నా పిల్లలు ఆకలిగొన్నరు

అన్నం లేక ఆరు పూటల దినమైంది............

ఆరునేళ్ళ దినమాయే – ఓ రామ రామ రామో (2)

పుణ్యాము ఉంటది – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

నీకు పుణ్యముంటది తల్లి అని చేయెత్తి దండం పెట్టి.. అక్కడ రెండు పండ్లు

తెంపినోడు కిందకు దిగే వరకల్లా ..............ఆ.................

దిగినోన్ని దిగినట్టే అమ్మ వారు ఈదమ్మ పట్టుకుంది...

పట్టుకుంది ఈదమ్మ – ఓ రామ రామ రామో (2)

గల్ల పట్టుకొని ఆ.......ఆ...... మాంధాత గల్ల పట్టుకొని

రాండోయ్ మంత్రులు – ఓ రామ రామ రామో (2)

రాండోయ్ మంత్రులారా – ఓ రామ రామ రామో (2)

ఓరేయ్ మంత్రులారా .......ఆ...........

ఓరేయ్ మంత్రులార.....అ....

వీడిని పట్టుకోండి ఏ ఊరు ఎక్కడి నుంచి వచ్చిండు వీడు,

పట్టుకోండి వీన్ని......

తన్నండి తన్నండి – ఓ రామ రామ రామో "2"

తన్నండి తమ్ములార – ఓ రామ రామ రామో "2"

ఏయ్......

తన్నండి మంత్రులార – ఓ రామ రామ రామో "2"

తమ్ములార తన్నండి తమ్ములార..........!

అందరూ మాయ మనుషులు అ.......

అందరూ శనేషు మనుషులు అ.......

మంధాతను పట్టుకొని వెనకాల బిగిసి కట్టి,

వీరగోలలు తీసుకొని, ముల్లి గట్టెలు తీసుకొని ఆహా......అ....

కొట్టరాని దెబ్బలే – ఓ రామ రామ రామో "2"

చిమ చిమ రక్తము – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా – ఓ రామ రామ రామో "2"

ఒళ్ళంతా తీపులు పుట్టెటట్లు కొట్టి కొలార్చిన్రు, తన భార్య విమలాంగి పెళ్ళి వాళ్ళ కాళ్ళ మీద పడ్డది.

కొట్టకండి తండ్రులార – ఓ రామ రామ రామో ॥2॥

రామ రామ రామా రామా ఓ రామ రామ రామా

పై నిండా తొలుత గొల్గోడు కొట్టిన దెబ్బలు కాకుండా, ఇప్పుడు దెబ్బలు ఎక్కువైనాయి. ఈ జామున కొట్టిన దెబ్బలు ఎక్కువైనాయి.....ఆహ....అ ఏడ్చుకుంటా గోడాడుకుంటా యాడికెళ్లి పోతున్రు అయ్య.....

మాంధాత ఆహ.......అ.....

వల వల మాంధాతో...ఓ...ఓ....

మాంధాతో .....

వలపోసినాడు ....ఓ .... ఓ .....

గోడు గోడునా మాంధాతో......ఓ....ఓ....

గోడాడినాడు ఆహ....అ.....ఓ...

ఏడ్చుకుంట ఏడ్చుకుంట మాంధాత యాడికెళ్లి వచ్చిందు అ.....

అడికైన అయోధ్య నగరాన్ని వొదిలి యాడికెళ్లి వచ్చిందు రాజు మాంధాత ఆహ....అ.....

యాడికెళ్లి వచ్చెరా – ఓ రామ రామ రామో "2"

రాజు మాంధాత రాజు – ఓ రామ రామ రామో "2"

రాంగ రాంగ వచ్చే వరకల్లా,

మాయె వానలు రా – ఓ రామ రామ రామో "2"

మాయె వానలు కురిసే – ఓ రామ రామ రామో "2"

మాయె వానలు రా – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

ఎక్కడి నుంచో వాన లేదు వరదలు లేవు ఎండాకాలం వైశాఖ దినముల్లా మచ్చు లేదు మోడంపు లేదు ఆహ.....అ....

ఏడ్చుకుంట దెబ్బల మంటతో వస్తుంటే,

పడమటికి ఎంత మోడపోయింది......

చేటంత మోడవాయె – ఓ రామ రామ రామో "2"

ఉత్తరాది ఉరిమినాది – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

దక్షిణాన మెరిసినాది – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

పడమటికి చాటంతా మోడపోయింది, ఉత్తరాది ఉరుము పుట్టింది దక్షిణాన మొరిసింది ఆహ..అ.. ఏనుగు తొండమంత పోత....

పోత వోస్తవున్నది – ఓ రామ రామ రామో ॥2॥

వడగండ్ల వాన రా – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

ఆ వానకు రాళ్ళదెబ్బకు ఆగలేక మాంధాత......

అక్కడ ఈ భామ విమలాంగి కొడుకు ఎక్కడ పక్క చూస్తే నాయన అ..........

పడమట కొట్టాలు....

పడమట కొట్టాలు రా – ఓ రామ రామ రామో ॥2॥

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

ఆ కొట్టాలు ఎవరు చేసి(ను నాయనా అంటే...

మాయ సేత ఈదమ్మ చేసింది అ......

బర్ల పెండ ఆవుల పెండ ఒకటి చేసి అ....

నడుముల మట్టి,

బర్ల పెండ ఉన్నది – ఓ రామ రామ రామో "2"

ఈపుల మట్టి ఉన్నది – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

ఈపులు మునిగేటట్టు ఆవు పెండ ......

నడుముల మటుకు బర్ల పెండ ఉంది ఆహా......అ.....

పైన రేకులున్నయి.....దానికి కిందకి వచ్చినారు అ......

దాని కిందకి వచ్చినారు – ఓ రామ రామ రామో "2"

నలుగురు వచ్చినారు – ఓ రామ రామ రామో "2"

నలుగురు వచ్చేకల్లా మొత్తం యెచ్చగానే ఉంది కానీ,

వీధి నాంచారమ్మ ఈదమ్మ సూసింది, మొత్తం యెచ్చగా

ఉంటే ఏమన్న బాధ ఉందా అని....అ....

అయితే మొత్తంగా,

పొటుకు వార పెట్టినాది – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

జల్లు వానలు కొట్టినాది – ఓ రామ రామ రామో "2"

జల్లులు కొట్టుకుంటా పొటుకు వార వెట్టుకుంటా వీధి నాంచారమ్మ .......

మొత్తంగా నానవెట్టి, బర్ల పెండ నాని మెడల వరకి వచ్చింది.........

దాంట్ల ఆగలేరు రా – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

వాసనకు తట్టుకోరు – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

వాసనకు తట్టుకోలేక పిల్లలను పైకి వేసుకొని మాంధాత, విమలాంగి దేవి....

స్వామి రామా రామా రామా రామా

రామ రామ రామో

బాధ పడ్తున్నరమ్మ రామ రామ రామో

ఖాళీ మాంధాత రాజు ఈదమ్మ అని ఉంటే.....

మాంధాతకు రాజా కచ్చిర్ రవ్వల కచ్చిర్ వచ్చును......అవును.....

ఈదమ్మ అనరాదు నోట మాంధాతకు,

స్వామి రామా రామా రామా రామా

రామ రామ రామో "2"

బాధ పడ్తు ఉన్నదమ్మా మాంధాత ..అ......అ....

అండ ఎవరు లేరు గదరా ఓ దేవుడో – రామ రామ రామో "2"

వల వల దు:ఖ మంట ఓ నాయనో

గోడాడుతున్నా దమ్మ ఓ దేవుడో

గోడాడుతున్నదమ్మ రామ రామ రామో

మాంధాత చేసుకున్నడు ఓ దేవుడో

మాంధాత చేసుకున్నడు రామ రామ రామో

గోడాడుకుంటా, గోడాడుకుంటా యాడికెళ్లి వచ్చిరి.....

ఏ దేశం వచ్చిరి, ఏ రాజ్యం వచ్చిరి ఆహా ....అ....

వంటలు జేయు మిధ్యకు – ఓ రామ రామ రామో "2"

వంటలగిరి పట్నము – ఓ రామ రామ రామో "2"

మాంధాత వచ్చినాడు – ఓ రామ రామ రామో "2"

వంటలగిరి పట్నము వచ్చిన మాంధాత ........ అవును ......

అయోధ్య నగరం నుండి ఎళ్లిండు, అన్న ఆకలి లేవు దెబ్బలైనాయి అ......

తిట్లు అయినయి ఒళ్లు చిట్లి నరాల నొప్పులు పట్టినయి అ.....

కాళ్ళ నరాలు నొప్పులు పట్టినయి, నడిసిన పాతాలు ఉరులు దిగినయి అ.......

చేతులకు బొగ్గలు వచ్చె ఆహా......అ.....

పిల్లలకు అన్నం లేక అలుపు చేరుకున్నరు.........ఆహ ......అ........

అయితే వంటల గిరి పట్నము వచ్చినము అవును.......

వంట వల్లభుల పట్నం వచ్చిండు......

వంటలగిరి పట్నమే – ఓ రామ రామ రామో "2"

వంటలగిరి రాజు రా – ఓ రామ రామ రామో "2"

వంటలగిరి పట్నములా వలగిరిరాజు ఆహ....అ.....

వలరాజు గిరి పట్నం అట్లా ఉండంక అ.....అ.....

వంటలు చేసేది అక్కడ దనాల పొలిసెట్టి అ......

వంటలు చేసేది దనాల పొలిసెట్టి మహాసావుకారి అ......

వంటల వల్లబభుడు అ........

అక్కడి నుంచి ఆడవిలా కెళ్ల గానీ ఊరు ప్రయాణం గానీ,

ఇప్పుడు ఓటళ్లు ఎట్లా ఉండాయే,

ఆనాడు అట్లా వంటలగిరి,

ఆ వంటలగిరి కాడికెళ్ళి వచ్చిండు ఆహ .....అ....

ఓ రాజా వంటలగిరి మహారాజా ......

మాకు ఆకలవుతా ఉన్నది – ఓ రామ రామ రామో "2"

అన్నాలు పెట్టరా – ఓ రామ రామ రామో "2"

అన్నాలు పెట్టవయ్య – ఓ రామ రామ రామో "2"

ఓ రాజా వంటల మహారాజా .....అ.....

ఓ దనాల పొలిసెట్టి, పదివేల వందనాలు – ఓ రామ రామ రామో "2"

దనాల పొలిసెట్టి – ఓ రామ రామ రామో ॥2॥

దనాల పొలిసెట్టి కోటికి పడిగెత్తిన వాడు సావుకారి,

ఏవండీ ఏ ఊరు మీది ......

అయ్య దనాల పొలిసెట్టి మాది అయోధ్య నగరమయ్య......

వంటలగిరి పట్నములా దనాల పొలిసెట్టి సావుకారి అ........

మాకు అన్నం పెట్టు సావుకారి ..అ ....

సావుకారి మాంధాత భార్య విమలాంగిని చూసిండు......

వానికి పుట్టింది రిమ్మలు – ఓ రామ రామ రామో "2"

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

ఇద్దరి పిల్లల తల్లే కానీ, వయస్సు మీద ఉన్నది......

అందంగా ఉన్నది విమలాంగి దేవి....

పిల్లలకు అన్నం లేక అలుపు చేరుకున్నరు.........ఆహ ......అ........

అయితే వంటల గిరి పట్నము వచ్చినము అవును.......

వంట వల్లభుల పట్నం వచ్చిండు......

వంటలగిరి పట్నమే – ఓ రామ రామ రామో "2"

వంటలగిరి రాజు రా – ఓ రామ రామ రామో "2"

వంటలగిరి పట్నములా వలగిరిరాజు ఆహ....అ.....

వలరాజు గిరి పట్నం అట్లా ఉండంక అ.....అ.....

వంటలు చేసేది అక్కడ దనాల పొలిసెట్టి అ......

వంటలు చేసేది ధనాల పొలిసెట్టి మహాసావుకారి అ......

వంటల వల్లబభుడు అ........

అక్కడి నుంచి ఆడవిలా కెళ్ల గానీ ఊరు ప్రయాణం గానీ, ఇప్పుడు ఓటళ్లు ఎట్లా ఉండాయే,

ఆనాడు అట్లా వంటలగిరి,

ఆ వంటలగిరి కాడికెళ్ళి వచ్చిండు ఆహ .....అ....

ఓ రాజా వంటలగిరి మహారాజా ......

మాకు ఆకలవుతా ఉన్నది – ఓ రామ రామ రామో "2"

అన్నాలు పెట్టరా – ఓ రామ రామ రామో "2"

అన్నాలు పెట్టవయ్య – ఓ రామ రామ రామో "2"

ఓ రాజా వంటల మహారాజా .....అ.....

ఓ దనాల పొలిసెట్టి, పదివేల వందనాలు – ఓ రామ రామ రామో "2"

దనాల పొలిసెట్టి – ఓ రామ రామ రామో

దనాల పొలిసెట్టి కోటికి పడిగెత్తిన వాడు సావుకారి,

ఏవండీ ఏ ఊరు మీది ......

అయ్య దనాల పొలిసెట్టి మాది అయోధ్య నగరమయ్య......

వంటలగిరి పట్నములా దనాల పొలిసెట్టి సావుకారి అ........

మాకు అన్నం పెట్టు సావుకారి ..అ ....

సావుకారి మాంధాత భార్య విమలాంగిని చూసిండు......

వారిని పుట్టింది రిమ్మలు – ఓ రామ రామ రామో "2"

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

ఇద్దరి పిల్లల తల్లే కానీ, వయస్సు మీద ఉన్నది......

అందంగా ఉన్నది విమలాంగి దేవి....

విమలాంగిదేవిని సూసే సరికల్లా దనాల పాలిసెట్టికి.......

అన్నం పెట్టే సావుకారికి.....

ప్రాణమోస్త ఉన్నది – ఓ రామ రామ రామో "2"

అంతవరకి ఆయనకు ఎంత మంది భార్యలున్నారంటే........

ఇద్దరు భార్యలు – ఓ రామ రామ రామో "2"

ఆ ఇద్దరు భార్యలు తల్లిగారింటికి పోయినంక, అవును.......

అయోధ్య నగరం నుంచి మాంధాత వచ్చిండు కదా, ఆహా ..........

అతని భార్య విమలాంగిని చూసి,

ప్రాణంబు పోతవుంది – ఓ రామ రామ రామో "2"

ఎంటనే ఉపాయం చేసి, ఈ రాజును ఎట్లో మాయ చేసి

ఆమెను నా ఇంట్లో ఉంచుకున్నట్లైతే అ ....

దానితో పొందిక చేసి దానితో ప్రేమిస్త అనుకోని అ.......

మదిలోన అనుకొని – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

సర్వ పాపాలుడు – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

అయితే నీ పేరెంది మాంధాతనా అ.........

నీ భార్య పేరు విమలాంగినా అ.........

అయితే ఇద్దరు కొడుకులా ......అన్నమే కదా మీకు పెట్టేది అ......

దబుదబ్బున వంట జేసి అన్నం పెట్టిండు

ఆకలి ఉన్నమ్మ ఎంగిలి రోయదు ఇప్పటికైన అ.......

ఆకలి ఉన్నోడు కులభేదం ఎంచడు

ఆకలి ఉన్న వాళ్ళు తల్లే కానీ, పిల్లే కానీ ఏది ఎంచకుండా అన్నం తిన్నంక......

డబ్బులు కట్టరా – ఓ రామ రామ రామో "2"

డబ్బులు కట్టమంటే రాజు మాంధాత గడ గడ గడ గడ వణికిండు అ.....అ....

అంత సకల సౌభాగ్యాలు సూసిన వాడు

వజ్ర నవరత్నాల మణులు మణిక్యాలు పుష్కరాగాలు సూసిన వాడు

రుపాయి అంటే పచ్చకర్పూరము అయిపోయింది,

గడ గడ వణిపోయిండు ఆహా.....మాంధాత....

స్వామి రామా రామా రామా రామా

రామ రామ రామో

దండమయ్యా సావుకారి......సావుకారి "2"

చేతులొక్క పైసలేదు సావుకారి "2"

పదివేల వందనాలు సావుకారి "2"

జీతమైన ఉంటనయ్యా సావుకారి "2"

దండమయ్యా సావుకారి.....సావుకారి "2"

జీతమన్న ఉంట ఏం పని సెప్పిన జేస్తే ఆహా....అ......

ఆకలికి ఉన్న వాన్ని ఎంగిలికి రోయదాయే అ......

అన్నం పెడతానంటే ఆశపడితినయో అ..........

నా పిల్లలు భార్య తిన్నము అ.....అ.........

నువ్వు ఏ జీతం జెయ్యమన్న జేస్తం సావుకారి.......

అప్పుడు సావుకారి.......

ఏయ్ ఏ జీతమొద్దు ఏం వొద్దు .....అ......

అప్పుడు మాంధాత,

కాకపోతే నా పిలగాన్ని నా పెద్ద కొడుకును నీ కాడ పెట్టుకో జీతం ఉంచుకో అ...

నేను తొమ్మిది రోజులకల్లా నీకు తెచ్చిస్తనయ్యా ఆహా.....అ....

దండమయ్యా సావుకారి, పదివేల వందనాలు ఆహా....అ....

ఎంత బాధపడ్డ కానీ ఆ సావుకారి వినకపాయే మొండి సావుకారి దనాల పొలిసెట్టి...

ఏయ్......

ఆ పిల్లలు నా కొద్దు

అయితే నేను జేస్తనయ్యా జీతం అనే మాంధాత.......

ఏయ్........

నువ్వు కూడా వొద్దు.......

మీ భార్యని ఇడా ఉంచి నీ పిల్లలను తీసుకొని వెళ్ళి పొమ్మని చెప్పె గదా అ....

ఆకలికి ఉన్నమ్మ ఎంగిలికి రోయదాయే.....

ఓ భార్య .........

ఓ భార్య విమలాంగి దనాల పొలిసెట్టి కాడ....

నువ్వైతే ఉండవే – ఓ రామ రామ రామో "2"

తొమ్మిది రోజులకల్లా – ఓ రామ రామ రామో "2"

డబ్బులు తీసుకొని – ఓ రామ రామ రామో "2"

తొమ్మిది రోజులకల్లా డబ్బులు తీసుకొని వస్త ఆహా.....అ.....

ఈ దనాల పొలిసెట్టి కాడా నువ్వు జీతం చెయ్యి అ..........

భార్యను రెట్ట వట్టి గుంజి వాని సేతిలా పెట్టి అ.......

ఎల్లిందు మాంధాత – ఓ రామ రామ రామో "2"

ఎల్లినాడు మాంధాత – ఓ రామ రామ రామో "2"

కొడుకులా తొలుకొని – ఓ రామ రామ రామో "2"

కొడుకుల తోలుకొని ఎళ్ళిపాయే మాంధాత ఆహ.......అ.....

భార్యను విడనాడి ఎళ్ళిపాయే మాంధాత ఆహ....అ.....

ఓ భార్య విమలాంగి వెళ్లిపోతా ఉన్నదోయి అ......అ......అ.....

ఆహ.....అ......అ...

నేనెళ్ళి పోతున్నో.....ఓ... మాంధాతో

భార్య విమలాంగి ....నేనెళ్ళి పోతున్నో.....ఓ......

భార్యో విమలాంగి.......

ఆహ.......

భార్య విమలాంగి ఇన్నాళ్లు బతికి కోమటోని పాలై పాయే కాలం వచ్చే గదా తన మనసులో అనుకోని ఇంతవాన్ని సూడు రాజును సూడు రాజు భార్యను సూడు......

కోమటోనికి యిచ్చిపోతున్న అని.......

ఎనలేని దు:ఖం పిల్లల తోలుకొని ఏడ్చుకుంటా కొడుకుల తోలుకొని

ఆహ......అ.........

యెదేదు సముద్రాలు – ఓ రామ రామ రామో

సముద్రాల ఒడ్డుకు – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో అయితే,

చంద్రుగిరి వచ్చెరా – ఓ రామ రామ రామో

ఆ చంద్రగిరి కాడ ఒక వడ్లాయన ఒక గొడ్డలి తీసుకొని మొద్దును పగలగొడ్తుండంటా......

నాయన వడ్లాయన కాడికి రాజు మాంధాత వచ్చి ఆహ........అ....

పదివేల వందనాలు – ఓ రామ రామ రామో "2"

నాయనా వడ్లాచారి......ఒక గొడ్డలియ్యి

గొడ్డలిచ్చినట్లైతే అదే గొడ్డలి వట్టుకొని వృచ్చాలు కొట్టి........అ....

కట్టెలు కొట్టి అమ్ముకొని,

నేనైనా బతుకుతా – ఓ రామ రామ రామో "2"

నా భార్య విమలాంగి – ఓ రామ రామ రామో "2"

నా భార్య విమలాంగిని అ...........
పైసలు కట్టి విడిపించుకుంట అని ఆహా....అ.....
గొడ్డలి అడిగే వరకల్లా...ఆ వడ్లాయన అయ్యో.........
ఒక పాత గొడ్డలి తీసి, తీసుకో వయ్యా మాంధాత అని........
గొడ్డలి ఇచ్చే వరకల్లా......అ...

ఆ చంద్రగిరి నుంచి వస్తుంటే అక్కడ సముద్రం లేదు గింద్రం లేదు అక్కడ చూసింది వీధి నాంచారమ్మ ఆహా..........అ.........
భార్య భర్తలను ఎడబాసినాను అ....అ....
వీళ్లిదరికి ఎడబాపాలని.......అ......
తండ్రి కొడుకుల ఎడబాపాలని.....అ.........

యెడేడు సముద్రాలు – ఓ రామ రామ రామో ॥2॥

రాజు మాంధాత భార్యను విడనాడిండు ఆహా....అ.....
ఎడబాసిండు అ.......
చంద్రగిరి పట్నం వచ్చిండు అ....
ఆ చంద్రగిరి పట్నంలో గొడ్డలి తీసుకుండు ఆహా.....అ.....
చంద్రగిరి ఊరు తూర్పునంగా మాయ వాన కొట్టినట్టు, మాయ వర్షం కొట్టినట్టు ఆహా......అ.....

మాయ సముద్రాలు, యెడేడు సముద్రాలు ఏకంగా మారుతున్నాయి......
ఆహా........
అట్లా సముద్రము దగ్గరికి వచ్చినట్టు,

మాయలు చేసేర – ఓ రామ రామ రామో "2"
మాయ సముద్రాలు రా – ఓ రామ రామ రామో "2"

ఓ కొడుకా ఇక్కడ సముద్రము కలిసింది ఆహా.......అ....
సముద్రము దాటి అవతలికిపోతే అ.....
కట్టెలు అడవి కికారణ్యం వుంది ఆహా.......
ఆ కట్టెలు కొట్టి అవతలి పట్నంలో అమ్ముకుందాం కొడుకా అ.......
మీయమ్మ, అక్కడ అప్పు కిందికి వాయేను అ......
అని కొడుకుకు చెప్తుండు మాంధాత.......

కొడక రారా వింటవు రా – ఓ రామ రామ రామో "2"
నా కొడక కిషికింద – ఓ రామ రామ రామో "2"

కొడుకా ఉండు కొడకా నాయన పెద్దోడా అంటూ,

తమ్ముడిని ఎత్తుకొని చిన్నోడిని అవతలికి దింపొస్త కొడకా అంటే, పెద్ద కొడుకును బతిమాలుతుంటే, కిషికింద నేనొస్త అంటుండు,

మాంధాత ఇద్దరినీ ఎత్తుకొని సముద్రంలో ఈదలేనాయే కొడకా ...........కాలికి ఒక పిల్ల, సేతికి ఒక పిల్లాయే,

నేను సముద్రము దాటలేనాయే, నేను కట్టెలు కొట్టలేనాయే, అమ్మ లేనాయే, పైసలు కట్టి నా భార్యని తెచ్చుకోలేనాయే,

ఎనలేని దు:ఖమే – ఓ రామ రామ రామో "2"

ఓ యబ్బా ఎట్టా సేసిన ఎంత బతిమాలిన నా పిల్లలు వినరని అ.......అ......

అక్కడ పక్కన జుస్తే,

అచ్చమైన దూసర తీగలు – ఓ రామ రామ రామో "2"

ఒడ్డుపోటి దూసర తీగలు మస్తుగున్నాయి అ......

పిడికెడన్ని దూసర తీగలు తెంపి పిక్కొచ్చి పెద్ద కొడుకు కాలికి కట్టి ఒక సంద్ర సెట్టుకి కట్టేసి ఆహా.......అ......

చిన్నోని ఎత్తుకొని – ఓ రామ రామ రామో "2"

ఎళ్లినాడు మాంధాత – ఓ రామ రామ రామో "2"

ఎళ్లిపోయిండు సముద్రాలు దాటిపోయిండు, అవతల ఒడ్డుకు ఎళ్లిపోయి..........

మళ్ల వీడు ఇక్కడ ఉండు నాయనా అని చిన్నోనికి చెప్తుండు.......అ......

అక్కడ అన్న ఉండు ఏడుస్తుండని..........అ....

చిన్నోడు వినకపోయే సరికి......

అక్కడ చూస్తే ఏపచెట్లున్నయి.......

ఏప నార పికినాడు – ఓ రామ రామ రామో "2"

చిన్నోడి కాలికి కట్టి సంద్ర చెట్టుకు కట్టేసిండు ఆహా...అ......

వస్తుండు మాంధాత – ఓ రామ రామ రామో "2"

రాజు మాంధాత ఈత మీంద వచ్చే ఆహా......అ........

వీదమ్మ సూసింది కరిమబ్బు పైన ......అ........

ఈ జలం అనేది ఏడేడు సముద్రాలు,

ఉప్పొంగే అమ్మవారు – ఓ రామ రామ రామో "2"

బాల వీదమ్మ రా – ఓ రామ రామ రామోల

తమ్ముడిని ఎత్తుకొని చిన్నోడిని అవతలికి దింపొస్త కొడకా అంటూ పెద్ద కొడుకును బతిమాలుతుంటే, కిషికింద నేనొస్త అంటుండు,

మాంధాత ఇద్దరినీ ఎత్తుకొని సముద్రంలో ఈదలేనాయే కొడకా ...........కాలికి ఒక పిల్ల, సేతికి ఒక పిల్లాయే,

నేను సముద్రము దాటలేనాయే, నేను కట్టెలు కొట్టలేనాయే, అమ్మ లేదాయే, పైసలు కట్టి నా భార్యని తెచ్చుకోలేనాయే,

ఎనలేని దు:ఖమే – ఓ రామ రామ రామో "2"

ఓ యబ్బా ఎట్టా సేసిన ఎంత బతిమాలిన నా పిల్లలు వినరని అ.......అ......

అక్కడ పక్కన జుస్తే,

అచ్చమైన దూసర తీగలు – ఓ రామ రామ రామో "2"

ఒడ్డుపోటి దూసర తీగలు మస్తుగున్నాయి అ......

పిడికెడన్ని దూసర తీగలు తెంపి పిక్కొచ్చి పెద్ద కొడుకు కాలికి కట్టి ఒక సంద్ర సెట్టుకి కట్టేసి ఆహా.......అ......

చిన్నోని ఎత్తుకొని – ఓ రామ రామ రామో "2"

ఎళ్లినాడు మాంధాత – ఓ రామ రామ రామో "2"

ఎళ్లిపోయిండు సముద్రాలు దాటిపోయిండు, అవతల ఒడ్డుకు ఎళ్లిపోయి..........

మళ్ల వీడు ఇక్కడ ఉండు నాయనా అని చిన్నోనికి చెప్తుండు.......అ......

అక్కడ అన్న ఉండు ఏడుస్తుండని..........అ....

చిన్నోడు వినకపోయే సరికి......

అక్కడ చూస్తే ఏపచెట్లున్నయి.......

ఏప నార పికినాడు – ఓ రామ రామ రామో "2"

చిన్నోడి కాలికి కట్టి సంద్ర చెట్టుకు కట్టేసిండు ఆహా...అ......

వస్తుండు మాంధాత – ఓ రామ రామ రామో "2"

రాజు మాంధాత ఈత మీంద వచ్చే ఆహా......అ........

వీదమ్మ సూసింది కరిమబ్బు పైన ......అ........

ఈ జలం అనేది ఏడేడు సముద్రాలు,

ఉప్పొంగే అమ్మవారు – ఓ రామ రామ రామో "2"

బాల వీదమ్మ రా – ఓ రామ రామ రామో "2"

సన్నగా వారే సముద్రం అనేది అ......

మనిషి లోతు వారే సముద్రం అనేది అ......

అక్కడ నాయనా తాటిచెట్టు లోతు.......

తాటిచెట్టు లోతు – ఓ రామ రామ రామో "2"

వస్తుంది సముద్రంబు – ఓ రామ రామ రామో "2"

తాటి వృచ్చాల మీద కంటే ఎక్కువగా వస్తుంది సముద్రం ఆహా......అ....

తడల మీద తడ ఎల్లి వొస్తుంది.........అవునే........

బురుగులు బురుగులు మీద వొస్తుంది సముద్రం వొస్తుందోయి......

అ......అ.......ఆహా.....అ.....

ఆ సముద్రము వొస్తుంటే రాజు మాంధాత ఈదుకుంట ఈదుకుంట ఈదుకుంట అ......

సముద్రము ఈదుకుంట వొస్తుంటే........అ....

మీదకి ఈదుకుంట వొస్తుంటే.....

తడిచేంతా లోతు వచ్చింది ఆహా.....అ.....

కొట్టుకొని ఎల్లిపాయే – ఓ రామ రామ రామో "2"

రాజే మాంధాత రాజు – ఓ రామ రామ రామో "2"

కొట్టుకుంట ఎల్లేరా – ఓ రామ రామ రామో "2"

కొట్టుకుంట కొట్టుకుంటా ఎల్లిపోతుండు ఆహా...అ.....

అక్కడ గగనంబు కెళ్ళి వచ్చే రాజు,

భూమిపైన వోతుండు – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

గోడాడుకుంటా ఎల్లిపోతా వుండు .......అవునే....

రాజు మాంధాత సముద్రములో ఎల్లిపోయినాడు అవునే.....

అ......అ...ఆహా.....అ....

అక్కడ ఒడ్డున పెద్దకొడుకు, ఇక్కడ ఒడ్డున చిన్నకొడుకు

నాయన నాయన అని కేకలేసినారు ఆహా ......అ....

వలవల కేకలేసుకుంటా కొమారులు నాయనో......ఆహా....అ.....

స్వామి రామా రామా రామా రామ రామో

గోడాడు తున్నడమ్మా నా నాయనా

గోడాడు తున్న డమ్మా గా బాలుడు

ఆ చిన్న పిల్లలమ్మ ఓ దేవుడో

స్వామి రామా రామా రామా రామ రామో

వలవోసుకున్న రమ్మ ఓ దేవుడో "2"

ఆ ఇద్దరు పిల్లలు ఎడ్చి ఎడ్చి అ.......

ఎర్రని కాకిపిల్లె మీదికి అయిపోయిన్రు, సోయి లేకుండా అయిపోయిన్రు,

మనుసుల మతి లేదు రాజు పిల్లలకోయి అ.....ఆహా......అ.....

రాజు మాంధాత.......అ....

రాజు మాంధాత అక్కడ సముద్రంలో కొట్టుకొని అ......

కొట్టుకొని కొట్టుకొని మాంధాత ఎడికెళ్ళి పోయిందు ఎంత దేశం ఎళ్లిపోయిందు

అ.......అ...

అక్కడ కాదు అంత కాదు ఇంత కాదు అ......

సుక్కులగిరి పర్వతంబు – ఓ రామ రామ రామో "2"

సూది మాను గుండు – ఓ రామ రామ రామో "2"

సుక్కలగిరి పర్వతం సూదిమాను గుండుకు.......

గుండుకు తట్టుకొని – ఓ రామ రామ రామో "2"

ఏడు రాత్రులు ఏడు పగుళ్లు మొత్తంగా నానింది శరీరం,

అవును........

తెల్లగా గవ్వలెక్క అయి అ.......

ఆ సైకమీద సైకమీద రప్పున గుండు దొరికే వరకల్లా,

గుండును పట్టుకుండు – ఓ రామ రామ రామో "2"

ఎక్కినాడు మాంధాత – ఓ రామ రామ రామో "2"

గుండు వట్టుకొని ఎక్కి కూర్చొనే చందం విస్తరాకు ఎలుపే ఉంది ఆ గుండును

వట్టుకొని కూర్చొన్నాడు మాంధాత ఆహా.....అ.....

ఈ మాంధాత కథ ఇలా ఇక్కడే ఉంది .............

ఆహా.....అ.....అ....

సముద్రము అవతల ఒక పిలగాడు అ..........

సముద్రము ఇవతల ఒక బాలుడు ఉండు అ.........

అక్కడ వీదమ్మ సూసింది..........

అరెరే పిల్లలు పచ్చులైత పోతరు కా అని........

తెలుగోళ్ళ వేషమే – ఓ రామ రామ రామో "2"

బాల కట్టింది రా – ఓ రామ రామ రామో "2"

ఆ తెలుగొళ్ళ వేషం కట్టుకొని ఒక వల తీసుకొని రెట్ట మీద ఎసుకున్నట్లుగా వలేసినట్లుగా చాపలు పట్టినట్లుగా వలేసినట్లుగా వస్తే అవతలి ఒడ్డున ఒకడు ఇవతలి ఒడ్డున ఒకడు ఎడుస్తుంటే అ.......

ఆ సముద్రము తగ్గించింది. అ....

ఆమె మాయ చేత వచ్చింది సముద్రము..........అ.....అవును

ఆ సముద్రాన్ని తగ్గించి, ఆ పిలగాన్ని తీసుకొని ఈ పిలగాన్ని తీసుకొని ఏడికి వచ్చింది.

చంద్రగిరి పట్నమే – ఓ రామ రామ రామో "2"

బాల వచ్చింది రా – ఓ రామ రామ రామో "2"

చంద్రగిరి పట్నం వస్తే చంద్రగిరి మహారాజుకి,

పిల్లలు కలగలేదు – ఓ రామ రామ రామో "2"

పిల్లలు లేక ఆ రాజు కోటి దేవుళ్ళు కోటి యాత్రలు తిరిగి వచ్చినాడు చంద్ర మహారాజు అ......అ....

ఈ ఇద్దరి పిల్లలు కొండవోయి....రాజా చంద్రమహారాజా....

పిల్లల సాదుకోరా – ఓ రామ రామ రామో ॥2॥

మగ పిల్లలు ఉన్నర్ర – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

ఈ మగ పిల్లలు ఉన్నరు కదా ఈ పిల్లలను సాదుకుంటే ఒకనాటికి నీకు అక్కర వస్తరయ్యా......అ.....

అక్కడ మాయ ఈదమ్మ ఆహా....అ....

ఆ చంద్రగిరి మహారాజుకి ఆ ఇద్దరు పిల్లలను అప్పగించి అ.....

చంద్రగిరి మహారాజు,

బాలల సాదుతుండు – ఓ రామ రామ రామో "2"

పిల్లలు ఓ దిక్కు తండ్రి సముద్రములా అ....

తల్లి కోమటోని దగ్గర సావుకారి కాడ అయిపోయింది.....అ.....

అక్కడ విస్తరంట చింపేసేనట్లుగా అ......విస్తరంటా ఎట్లా చింపుతం.....

కాగితం రాసి అక్కర లేకపోతే ఎట్ల చింపుతం.......

ఆ రీతిగా చేసెరా – ఓ రామ రామ రామో "2"

వీధి నాంచారి రా – ఓ రామ రామ రామో "2"

మాయ ఈదమ్మ రా – ఓ రామ రామ రామో "2"

రాజు  మాంధాత తపసు పట్టినట్టు అదే మిట్టస్తంభం మేడ మీద ఉన్నట్లు అ.....

ఒక్క గుండు కదా అ......

సూదిమాను గుండు కదా,

ఆ గుండు మీద అట్టి తపస్సు పట్టిండు అ.....

గడ్డాలు పెరిగినాయి – ఓ రామ రామ రామో "2"

నెత్తి జెడాలు రా – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

నెత్తి జెడాలు, ఆయన పెంచిన జేడలు పెరిగిన జెడలు,

సముద్రములో పడ్డవి – ఓ రామ రామ రామో "2"

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

మర్రి ఊడాల లెక్క – ఓ రామ రామ రామో "2"

మర్రి ఊడల లెక్క జెడలు పెరిగిపోయినయి ఆహా.....అ....

అక్కడ గడ్డాల మీసాల వెంటుకలు ఎద రొమ్ములు మీదంగా భూమి......

పైన పడ్డయి – ఓ రామ రామ రామో "2"

రాజు మాంధాత సుక్కలగిరి పర్వతం మీద సూదిమాను గుండు మీద

తపస్సు పట్టినాడు ఆహా.....అ....

మళ్ళ దిగుదునా సముద్రలో పడి సచ్చిపోదునా అనే భయం చేత అ.......

సూదిమాను గుండు మీద,

నిలబడి పాయెర – ఓ రామ రామ రామో "2"

రాజు మాంధాత రాజు – ఓ రామ రామ రామో "2"

ఈ మాంధాత రాజు కథ ఇలా ఉంది. ...................

ఈ చంద్రగిరి పట్నంలో చంద్రగిరి మహారాజుకి తెలుగోళ్ళ వేషంతో ఇచ్చిపోయిన

పిల్లలు, ఆ ఇరువురు బాలలు పన్నెండు  సంవత్సరాల పిల్లలైనారు.......

ఆహా.....అ......అ......

కోమటోని తాన ఎవరున్నరు అ.....విమలాంగి........

ఆ విమలాంగి అక్కడ గిన్నెలు చెంబులు తోమి ఏమైంది....అ....

ఏం పని చేసిండు .....అ.......

ఆ కోమటోడు పెండ్లాడే ఓ భామ – ఓ రామ రామ రామో "2"

నీకు మొగడు లేడు కా – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా  ఓ రామ రామ రామో

నీకు భర్త లేడు కా ......అ......

నా భార్యను ఎళ్ళగొట్టిన నీ ఆశ చూసుకొని, అక్కడ ఉన్న విమలాంగి గడ గడ వణికింది

ఆహా........అ......

మగవాడు మోటుబుద్ధి,

వీడు ఏం పని చేస్తడో అని..... వీడికి తగిన బుద్ధి చెప్పాలని,

అమ్మవారు విమలాంగి......అ....

ఓరేయ్........

జీతానికి వొచ్చిన నేను

నువ్వుపెట్టిన బువ్వకి జీతానికి వచ్చిన నేను.......

నువ్వు పన్నెండు సంవత్సరాలు ఆగు,

నేను గౌరమ్మ నోములు – ఓ రామ రామ రామో "2"

నేను కూడిన నోమిన – ఓ రామ రామ రామో "2"

గౌరమ్మ నోములు నోమి గౌరమ్మ నా మీద ఉంది. నా భర్తకు నాకే ఆ పాశిక లేదు........

ఇయ్యాలా నువ్వు పెళ్లి చేసుకోమంటున్నావు కదా, నీ మాట నేను తీసెయ్యను..

నిన్ను నేను పెళ్లి చేసుకుంట కానీ, గౌరమ్మ వ్రతాలు పెట్టండి.....

ఈ గౌరమ్మ వ్రతం చేసినంక, నోమినంక,

నిన్ను పెళ్లి ఆడుతా – ఓ రామ రామ రామో "2"

దనాల పోలిసెట్టి – ఓ రామ రామ రామో "2"

వాడు పిల్లలు లేనోడు గొడ్డు వాడు అ.........

ధనం మస్తుగా ఉంది, బంగారం మస్తుగా ఉంది, ఎంతసేపు పట్టొచ్చు,

ఈమె పూజ చేసినంక, పెళ్లి చేసుకొని ఇద్దరం కలిసిపోతం అని........అ.....

సేతులు పిసుకుంటడు – ఓ రామ రామ రామో "2"

సేతులు పిసుకూనె – ఓ రామ రామ రామో "2"

కుశాలు పడుతవుండు – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

వాడు కుశాలు పడుతవుండు సావుకారి ధనాల పోలిసెట్టి ఆహా........అ....

ఆయమ్మ చెప్పిన రెండే రోజులకు.........

వ్రతాలు పెడితే పోములు నోముతుంది,

ఆహా……అ….అ…..

గౌరమ్మ నోములు నోముతుంది………

అమ్మవారు విమలాంగోయి ఆహా…..అ…..

రావమ్మ గౌరమ్మో ఓ……ఓ….. గౌరమ్మ

రావమ్మ పార్వతీ…..

ఓం…..ఓ….ఓ….

నా నోము ఫలించే…..దేవో….

నా నోము ముందు కెళ్ళే…ఓ……

ఆహా…..అ…..అ….

ఆ సావుకారి దగ్గర పోలిసెట్టి నవరత్నాలు వజ్రవైఢుర్యాలు,

గోవింద పుష్కరాగములు మణులు మణిక్యాలు,

ధర్మము చేస్తవుంది – ఓ రామ రామ రామో "2"

బాల విమలాంగి రా – ఓ రామ రామ రామో "2"

బంగారు తాంబూలాలు తోటి పేద వాళ్ళకు బంగారు నవరత్నాలు మనులు,

మణిక్యాలు,

ధర్మము పంచుతుంది – ఓ రామ రామ రామో "2"

దానాలు పంచుతుంది – ఓ రామ రామ రామో "2"

ఎలుక కొరకనీక ఏడు గింజలు లేకుండా ఆహా…..

నోరు వట్టి తాగనీక ఒక్కకావడి గవ్వ లేకుండా …….అ…..రాయి పైస లేకుండా,

ఎలుక కొరకనీక ఏడు గింజలు లేకుండా చేసింది…..

ఎవరు విమలాంగి ……అ…..

ఈ గౌరమ్మ నోములు సరిపోయింది కానీ, ఈ నోములు సరిపోయినంక

సావుకారి ఊరుకుంటాడా, పెళ్లి చేసుకుంటాడు అని…….

పెళ్లి చేసుకున్నాక వ్రతం చెడాల్న అని…….

నా భర్త వ్రతాన్ని ఎట్లా చెడగొట్టాలని……..

అక్కడ ఇంటి లోపల……

సంధూక ఉన్నది – ఓ రామ రామ రామో "2"

బాల ఎల్లి వొచ్చేరా – ఓ రామ రామ రామో "2"

సంధూక కాడికి వొచ్చి లోకాల శంకరుడిని తల్చుకొని ఆహా….అ…..

తల్లి పార్వతీదేవిని, పతిని తలిచి,

నా తల్లి పార్వతమ్మ అని పెట్టేలోకి వెళ్ళిపోయిందోయి

అ........అ......ఆహ......అ.....

పెట్టె మూకట వేసుకొని

తక్కెడెత్తు తాళాలు దానికి వేపించి.......

ఎవ్వరూ తీసిన గానీ, తాళాలు రావొద్దు..ఆహ....అ....

నా భర్త బతికి రావాలి తాళాలు తియ్యాలి......అవునే.....అ.....

అంత వరదాక నరభంగ మొఖం చూడొద్దని ఆ పెట్టె తాళాలకు శాపనం ఇచ్చేసి..

లోపలికి వెళ్ళిపోయిందోయి అమ్మవారు విమలాంగి అ....అ.....

అయితే విమలాంగి కథ ఇక్కడ జరుగుతున్నాక......అ.....అ..........

అక్కడ మాంధాత రాజు..........

శని తొలగిపోయింది, వారధి తొలగిపోయింది.

రాజు దిగిండోయి రాజు మాంధాత ......అ........అ.....ఆహ......అ.....

ఆ మాంధాత సముద్రము సూదిమాను గుండు నుంచి,

ఏడికెళ్ళి వచ్చిండు.......

అయోధ్య నగరమే – ఓ రామ రామ రామో "2"

మాంధాత వచ్చినాడు – ఓ రామ రామ రామో "2"

అయోధ్య నగరం ఎళ్ళి వచ్చినాడు ఆహ.....అ.....

వస్తే మంత్రులు గుర్తు పడ్తలేరు అ.......

జెడల పెరిగిపోయినాయి.

మాంధాత వొస్తుంటే ఒక పర్లాంగి దూరం వస్తున్నాయి అన్ని.......

జెడలు వెంటుకలు గడ్డాలు మీసాలు జారి కాళ్ళ సందున పడి......

కింద పడుకుంటా మీద పడుకుంటా అన్న ఆధారాలు లేక

అయోధ్య నగరం చేరుకున్నడోయి.....అ.....అ.....ఆహ.....అ....

కొత్తగా సవరం చేసి, ఆయనను మళ్లా కచ్చేర్లా కూసోబెట్టి,

చూసేవాళ్ళు కొందరు, ఏడిచే వాళ్ళు కొంతమంది – ఓ రామ రామ రామో "2"

చూసే వాళ్ళు కొంతమంది – ఓ రామ రామ రామో "2"

జాతర సాగుతుంది – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

తిరునాళ్ళు సాగేరా – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

జాతర సాగినట్లు, తిరునాళ్ళు సాగినట్లు మంది వచ్చెటోళ్ళు,
ఆడికి రెండెన్నెళ్ల దినమాయే – ఓ రామ రామ రామో "2"
ఎప్పుడు చూసిన జాతర, ఎప్పుడు చూసిన తిరునాళ్ళే, ఎప్పుడు చూసి చూసి,
అన్నాధారాలు మంత్రులు తినిపిస్తున్నారు అ.......
పాల భోజనం బువ్వ తినిపిస్తున్నరు.....అ.....
పాలు తాపే వారు రాజుకు నాయనా........
ఒక్క రెండెన్నేళ్ల వరకల్లా ఊపిరి మళ్ళింది – ఓ రామ రామ రామో "2"
ప్రాణంబు వచ్చినాది – ఓ రామ రామ రామో
రామ రామ రామా రామా ఓ రామ రామ రామో
ప్రాణం వచ్చింది ఊపిరి మళ్ళింది గాలి మళ్ళింది ఆహా.....అ.....
తన పిల్లలను మతిలో విచారించుకొని అ........
తన భార్యను మతిలో తలనుకొని అ.....
ఎనలేని దు:ఖము వొలపోస్త వున్నడయ్య – రాజు మంధాతోయి అ........అ....
ఆహా.....అ......
మాంధాత అయోధ్య చేరిండు.......
కానీ, విమలాంగి ఇద్దరు కొడుకులు వాళ్ళు ఎటు చేరాలి
ఎట్లైనా చేరాలి – ఓ రామ రామ రామో "2"
ఆ దనాల పొలిసెట్టి చూసిండు అంత ధనమంత అయిపోయింది,
ఆ పడమటి అర్రలో బంగారపు పెట్టె ఉంది అ....
ఆ పెట్టె కాడికి పోయి చూస్తే....అ.....
లేవడితే లేస్తలేదు అ.....
ఎన్ని తాళాలు తెచ్చిన లోపలికి పోతలేవు అ......
పెట్టె మూత వస్తలేదు బాగ బరువు వచ్చింది గట్టిగా వచ్చింది.
ఆహా......ఇది బంగారం.......ఈ పెట్టె మిగిలింది కానీ,
ఏడికి పోతే అమ్ముడుపోవాలి, అయితే అయోధ్య పట్నం పోయి మాంధాత కాడ
అయితేనే అమ్ముడుపోతదని, ఇంగెవరైతే ఈ బంగారం తీసుకోరని..........
డబ్బులివ్వరని........
నిన్న ఒక ఆడిది ఉండే విమలాంగి,దాని మీద మన్నువోయ పెళ్లి సేసుకుంటా,
గౌరమ్మ నోములని అవన్నీ చేసి నన్ను మొత్తం లేకుండా చేసింది......
ఒక్క ఎలుక కొరకనీక ఏడుగింజలు లేవు,
నూరుక తాగనీక కంద గవ్వ లేదు

అయ్యో అయ్యో పాయే పాయే అని సావుకారి,

పిచ్చోడు అయిండు – ఓ రామ రామ రామో

దనాల పొలిసెట్టి – ఓ రామ రామ రామో

పిచ్చోడయి అక్కడ తిరుగుతుండు ఆహ ......అ....

వాడు బండి కట్టుకొని ఆ పెట్టెను ఏసుకొని, అక్కడ ఎళ్లిపోయే

సమయ కాలమందున ఆ.......

రాజు కాడ ఇద్దరు కొడుకులు జీతము, ఆ కొడుకుల కూడా తోలుకపోయి

ఈ పెట్టె కాడ కావలుంచుత, ఆ......

ఏడన్న పొద్దుమూకిన కాడ వాళ్ళుంటారు అని,

వాళ్ళకే ఒప్పజెప్పాలని, వాళ్ళకు ఒప్పజెప్పే నేను తర్వాత పోతని,

చంద్రగిరి మహారాజు – ఓ రామ రామ రామో "2"

తోలరాద కొడుకులని – ఓ రామ రామ రామో "2"

ఈ ఇద్దరు కొడుకులున్నరు గదయ్య, సాదుకున్న కొడుకులుండరు,

నీ కొడుకులను నా బండి వెంబడి పంపించు, నేను అయోధ్య పట్నం వోయి అ....

మాంధాతను పెట్టెను అమ్ముకొని ఆహ........అ.....

డబ్బులు తీసుకొస్త అ....

నీ కొడుకులిచ్చేది కూలీ నీ కొడుకులకు ఇస్త,

నా కూలి నేను తీసుకుంటా .......అన్నడు దనాల పొలిసెట్టి అంటే,

చంద్రగిరి మహారాజు,

పిల్లల తోలినాడు – ఓ రామ రామ రామో "2"

ఆ దనాల పొలిసెట్టి ఇంటికొచ్చే వరకల్లా పొద్దువూకింది చీకటైంది,

ఓ తమ్ముడా అయితే తమ్ముడా వింటవు రా.......

తమ్ముడా వింటవు రా – ఓ రామ రామ రామో "2"

అయ్యయ్యో భగవంత – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

ఏవన్నయ్య కిషికింద, ఆహ..........

నువ్వు చెప్పినట్టు ఇందాం, పొద్దు మూకినది కదయ్య

ఈ దనాల పొలిసెట్టి ఇంట్ల పెట్టె పెట్టుకుందాం........

పెట్టె పెట్టుకొని.....తెల్లారి నంక అ........

అయోధ్య పట్నము – ఓ రామ రామ రామో "2"

వెళ్లిపోదం అన్నరు – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

అయోధ్య పట్నం వెళ్ళి పోదాము అని ఆహ........అ......

పెట్టె కాడ కావలున్నరు కావలి కాండ్లు అ...........ఆహో...........అ........

పొద్దు ఒడిసి ఏడు గంటలు దాక కావలుండాలి ఆ నుంచి బండ్ల వేసుకొని అయోధ్య పట్నం పోదాం అని వాళ్ళిద్దరూ అన్నదమ్ములు కావలుండి, శాస్త్రాలు చెప్తున్రు.........

శాస్త్రాలు చెప్తున్రు – ఓ రామ రామ రామో "2"

పెద్దోడు చెప్తుండు – ఓ రామ రామ రామో "2"

పెద్దోడు కిషికింద – ఓ రామ రామ రామో "2"

తల్లిదండ్రుల శాస్త్రం చెబుతుండు, వాళ్ళ కథను చెప్పుకుంటుండు కిషికిందుడు

ఆహ......అ.....

అప్పుడు నాయన ........పెట్టెకాడ కూసోని........అ.....

ఇద్దరు అన్నదమ్ములు.......

అయితే శాస్త్రాలు చెప్పమని నిదుర రాక దోమల పోటుకు నిదుర రాక

తమ్ముడు......సూసి ఏమంటుండు అన్న.......

సక్కాని ధీరుడు – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

అప్పుడు శాస్త్రాలు మొదలు వెడతుండు, అ........

ఏమంట మొదలురా – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

అన్న ఏం చెప్తున్నాడు.......శాస్త్రము చెప్తుండు.........అ......

తమ్ముడిని ఏమంటున్నడంటే,

వింటవు రా తమ్ముడా....తమ్ముడా.....అగస్త అయితే,

అయోద్య పట్నం అంటా......ఆహ.........అ....

రాజు అక్కడున్న యవనేశుండు.......అ........

యవనేశ రాజు కొమారుడు అవ్........

రాజు మాంధాత ........అవ్.........

మాంధాత రాజు భార్య,అమ్మవారు విమలాంగి అ........

అయితే వీధినాంచారి అంట మాంధాతను ఓడించిందంట అవు..........

మాంధాత ఓడి, రాజ్యం పట్టుకొని, భూమండలము వట్టుకొని......

అడవిలా ఏడ్చుకుంటా, గోడాడుకుంటా ఎళ్లొచ్చి అ......

ఈదమ్మ గొల్లోడి వేషం కట్టుకొని వచ్చి, అక్కడ

మాంధాతను కొట్టరాని దెబ్బలు తిట్టరాని మాటలు తిట్టి ఆహ......

హరి బాధలు పెట్టింది వీధినాంచారి,

అయితే అన్నం కాడ, తన భార్య ఎవరు.......

మాంధాత భార్య విమలాంగిని ......అన్నం కిందికి కుదపెట్టి......

అడవిని పట్టుక పోయినాడు – ఓ రామ రామ రామో "2"

వింటవు రా తమ్ముడా – ఓ రామ రామ రామో "2"

తమ్ముడా అగస్తుడా – ఓ రామ రామ రామో "2"

తమ్ముడా అగస్త ఈ నుంచి కథ జరుగుతుందని కిషికింద చెప్తుంటే,

పెట్టెల ఉన్న తల్లి విమలాంగి అ......

గోడాడుతున్నది – ఓ రామ రామ రామో "2"

గోడు గోడు గోడున గోడాడుతుంది విమలాంగి.......ఆహ......అ.....అ.....

భార్యను అన్నం కిందకి జీతం ఉంచి అ......

రాజు మాంధాత పోయిందు.....అ.....

మాంధాత పోయి....అ........... సముద్రములో

కొట్టుకొని పోయినాడు – ఓ రామ రామ రామో "2"

యేటి అవతన ఒక పిలగాడు, యేటి ఇవతల ఒక పిలగాడు వీళ్ళను,

తెలుగామ పట్టుకొచ్చి,

చంద్రరాజుకి ఇచ్చినాది – ఓ రామ రామ రామో "2"

చంద్ర మహారాజు రా – ఓ రామ రామ రామో "2"

పిల్లల సాదినాడు – ఓ రామ రామ రామో "2"

ఆ చంద్ర మహారాజు పిల్లలు సాదినాడు, ఆ పిల్లల ఇప్పుడు దనాల పొలిసెట్టి అ......

ఆయోద్య పట్నం పోయి ఈ బంగారపు పెట్టెను అక్కడ అమ్ముకొని,

డబ్బులు తెచ్చుకుందాం అని వచ్చిందని ఈ మాట చెప్తే పెట్టెల పన్న తల్లి.....

ఎనలేని దు:ఖము – ఓ రామ రామ రామో "2"

వలసోస్త ఉన్నది – ఓ రామ రామ రామో "2"

నోట్ల కెళ్ల దమ్మెళ్ళ కుండా వలసోస్తవుంది ఆహా........అ......

వీళ్ళే నా కొడుకులు వీళ్ళే నా పిల్లలు అ........

నా మీద శాస్త్రాలు వీళ్ళు  చెప్తున్ను అ.....

మా ఊరి కథలు వీళ్ళు చెప్తున్ను ఆహా.......అ..........

నా భర్త చనిపోయిండంట సముద్రముల పడి........

దండంబు నా నాయన.........నా ప్రాణనాథ ఆహా.....అ......

దండబు నా నాథో..........ఓ.....ఓ.....

రాజా మాంధాతో..........ఓ.......అ......ఆహా.......అ........

నీకు నాకు ఎడబాసే..........ఆహా.......మంధాతో

ఎడబాపినారు.......ఓ.....ఓ....

వల వల వలపోసుకుంటా అక్కడ ఎవరు విమలాంగిదేవి పెట్టేలోనే వుంది........

తెల్లరి పొద్దు ఒడిసింది ఏడు గంటలాయే......అవును.......

దనాల పొలిసెట్టి వచ్చి.......

బండికి లేవట్టి – ఓ రామ రామ రామో "2"

పెట్టాని ఏసుకొని – ఓ రామ రామ రామో "2"

అయోధ్య నగరమే – ఓ రామ రామ రామో "2"

దనాల పొలిసెట్టి – ఓ రామ రామ రామో "2"

అయోధ్య పట్నం తీసుకొచ్చిండు దనాల పొలిసెట్టి అవును.......

బండి ఆపుకొని గజ్జెల బండి ఆపుకొని

ఇద్దరు కొడుకులు, ఈ దనాల పొలిసెట్టి,

మాంధాత ముందర – ఓ రామ రామ రామో "2"

పెట్టెను తెచ్చినారు – ఓ రామ రామ రామో "2"

ఆ కచ్చిర్ ముందర పెట్టె వరకల్లా రాజు మాంధాత ఆహా.....అ....

చేతికింద మంత్రులు చూసి రాజా మాంధాత.......

ఎక్కడనో బంగారపు పెట్టె వచ్చింది. ఆ బంగారపు పెట్టెనంట బేరమంట చేయి అయ్యా.......

దనాల పొలిసెట్టి వచ్చిండు చంద్రగిరి నుండి........

అని చెప్పే వరకల్లా అ.......

రాజు మాంధాత .......అ......

ఆలి లేని భార్యను – ఓ రామ రామ రామో "2"

ఆలి లేని భేరము – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

ఆలి లేని బేరము ఏమంటూ జెయ్యాలి అ......

ఆలి లేని పట్నం ఏమంటూ ఏలాలి.........

ఆలి లేని సభ నేనెట్టా జెయ్యాలి.........

నాకైతే తెలవదు – ఓ రామ రామ రామో "2"

అష్ట పాతానులు – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

ఆలి లేని పట్నం ఏల రాదు మనం ఆహా......అ......

ఆలి లేని సంసారం వింటి చేయరాదు అవునే.....

తిక్కాది తిర్రిది ఆలి ఉండాలి......అ.....

మగవాడు........

గుడ్డోడో గునోడు మొగుడు ఉండాలి అ.....

వాళ్ళిదందరూ కలిసి సంసారం జెయ్యాలి ఆహా.........అ.......

అని మాంధాత........

ఎనలేని దు:ఖం – ఓ రామ రామ రామో "2"

భార్య విమలాంగిరా – ఓ రామ రామ రామో "2"

నీకు నీకు ఎడబాసే – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

నీ ముఖము సూడలేదు – ఓ రామ రామ రామో "2"

ఓ భార్యో విమలాంగి నీకు నాకు ఎడబాసే భామ విమలాంగి ఆహా.....అ.....

తన ఆత్మలో ఎడ్చుకుంటా, ఆత్మలో కుంగుకుంట,

ఏడుస్తున్నాడు........

అక్కడ పాతానులు ఊరుకుంటరా అ.......

ఏమయ్యా పెట్టె వచ్చింది సూసి రాపోవయ్యా......

నీ వశం అయితేనే కొనుకో వశం కాకపోతే అపసు చేస్తే వేరే పట్టణాన పోయి అమ్ముకుంటరు అని.....

రాజు మాంధాత.......

ఆ పెట్టె కాడ అక్కడ ఒకడు, ఇక్కడ ఒకడు నిలవడ్డరు

తన కొడుకులు......కొడుకుల సూసి గుర్తుపట్టలేదు

తండ్రిని సూసి కొడుకులు గుర్తువడ్డలేరు అ........

ఈనాడు కాదు ఆనాడు కాదాయే, పన్నెండ్ల కిందన పాయే అ.....

కొడుకులకు గడ్డాలు వచ్చినాయి, మీసాలు ఒడిపడినయి అ.......

తండ్రికి నల్ల వెంటుకలు మాదిరి తెల్ల వెంటుకలు వచ్చినయి ఆహా......అ........

తెల్లగా నడిచిండు తండ్రి మాంధాత.....

పెట్టె కాడికి వచ్చి ......రాజు మాంధాత పెట్టె చూసి

ఏమయ్యా దనాల పొలిసెట్టి మరి బంగారము పెట్టె తెచ్చినవు.

తాళం తియ్యవయ్యా చూస్తం....

బంగారమా, సువర్ణమా లేదా కెంపా సూతం అని,

వారెన్ని తాళాలు ఎన్ని పెట్టె గెలికిన కానీ,

పెట్టెను తాళం పోదు – ఓ రామ రామ రామో "2"

తాళంబు రాదు కదా రా – ఓ రామ రామ రామో "2"

ఎన్ని తాళాలు పెట్టిన – ఓ రామ రామ రామో

రామ రామ రామా రామా ఓ రామ రామ రామో

గంట, రెండు గంటలు వరకు విసిగేను తాళాలు వస్తలేవు,

మాంధాత చేతికి తాళాలు ఇచ్చే వరకల్లా,

ఏసిన తాళాలు....

ఎసినట్టు ఉసిపాయే – ఓ రామ రామ రామో "2"

తాళం పెట్టింది, ఎసింది లేదు మాంధాత........అవును.....

దానంతట అది ఉసిపడింది........

పెట్టెను లేసినాది – ఓ రామ రామ రామో "2"

పెట్టెమూతను తెరిసే – ఓ రామ రామ రామో "2"

పెట్టె మూత తెరిచే వరకల్లా అమ్మవారు ఆహా......అ.....

భామ విమలాంగిదేవి దిగుమంటు లేసిందోయి అ,,,,,,అ......అ.....

దిగ్గువ లేచి పాదాల పట్టుకొని.....

భర్త పాదాల మీద పడ్డది అమ్మవారు......

విమలాంగి దేవోయి అ......అ.....

దండమయ్య నా నాథ – నా నాథుడో ఓ.......ఓ....

పదివేల వందనాలు నా నాథుడో....అ......అ....

నీకు నాకు ఎడబాసే ఓ నాయనో........ "2"

నీకు నీకు ప్రాప్తం ఉంటే ఓ నాథుడో.......

రామా రామా రామ రామ రామో

పిల్లలు ఎక్కడ వోయిరి నా నాథుడో "2"

కొడుకులు ఎక్కడ వోయిరి రామ రామ రామో

భార్య మీద పడి భర్త ఏడవ అ......

భర్త మీద పడి భార్య ఏడవ అవునే.....అ...

పెట్టె అవతల ఒకడు పెట్టె ఇవతల ఒకడు

ఆ పిల్లలు తల్లి మీద పడి గోడాడుతున్నారయ్యా ఓ దేవుడో.......

తల్లి మీద పడ్డరమ్మ ఆ పిల్లలు "2"

వలపొస్త ఉన్నరమ్మ ఓ దేవుడో

వలపొస్త ఉన్నరమ్మ రామ రామ రామో

గోడాడుతున్నరమ్మ ఆ పిల్లలు "2"

పిల్లల్ని వట్టుకొని తల్లి ఏడ్వ అవునే.........

భర్తను పట్టుకొని భార్య ఏడ్వ ఆహా...........అ.....

ఇంగా భార్యను పట్టుకొని భర్త ఏడవ ఇవునే......

మళ్ల పుట్టిందమ్మ వీధి నాంచారమ్మా....

అ.......అ......ఆహా......అ.....

ఇంగా రామ రామ రామా రామా రామ రామ రామో........

దండమయ్య మాంధాత – రామ రామో "3"

రామయ్యా తమ్ముడవు – రామ రామో "2"

ముద్దుల తమ్ముడవు – రామ రామో "2"

నా ముద్దుల తమ్ముడవు – రామ రామో "2"

రామా రామా రామో రామ రామ రామో

ఓరేయ్ తమ్ముడా మాంధాత రారా తమ్ముడా........

నీకు నేను ఓడినాను – రామ రామో "2"

నా పంతం ఓడినాను – రామ రామో

రామా రామా రామ రామో రామ రామో "2"

గెలిచావు రా తమ్ముడా – రామ రామో "2"

నువ్వు నాకు ఓడలేదు, నేను నీకు ఒడలేదు మనిద్దరం......

అక్కతమ్ములము తల్లి – రామ రామో "2"

అక్కను ఉంటనయ్య – రామ రామో "2"

నా కుడిభాగంలో నువు కూడా నిలబడి – రామ రామో "2"

రామ రామా రామ రామాఓ రామ రామో "2"

నేను ఎడమభాగంలో – రామ రామో "2"

నేను కూడా నిలిచిపోతా –రామ రామో "2"

రామ రామా రామో రామ రామ రామో "2"

నీ ఎడమ భాగంలో నేనుంటా, నా కుడి భాగంలో నువ్వు ఉండు తమ్ముడా అని

చేతిలో చెయ్యేసి తమ్ముని ఎత్తుకొని రెండు చెంపలు ముద్దుపెట్టి

అవ్.......

అయోధ్య నగరంబును – రామ రామో "2"

సంతోషంగా ఏలుకోవచ్చు.......అయోధ్య నగరమోయి ఆహా.........అ.....

భార్య పిల్లలను కలుసుకొని అయోధ్య పట్టణం పరిపాలన చేస్తుండు రాజు

మాంధాత ఆహా.......అ......

అయ్యవారు స్వాముల వారికి జై......

శ్రీశైల మల్లిఖార్జున వారికి జై ........

బ్రమరాంబ దేవికి జై ........

ఊరుకొండ ఆంజనేయులకి జై ..........

మద్దిమడుగు ఆంజనేయులకి జై.....!

సంపూర్ణం.......!

---

కథను చెప్పిన వారు : తూర్పాటి సంజీవయ్య & సాయమ్మ (68 సం॥రాలు), ఎల్లారెడ్డిబాయి నల్లగొండ జిల్లా

## పొడపోతుల వారి ఈదమ్మ కథ వివరణ :

యాదవులకు ఆశ్రితులుగా ఉండి వారి దేవతల కథలను ప్రదర్శిస్తూ, ఇచ్చే కానుకలతో జీవనాన్ని సాధించే ఆశ్రితకులం "పొడపోతుల', వీరు కథ ప్రారంభంలో గంగా దేవిని ప్రార్థిస్తూ కథను ప్రారంభిస్తారు.

అయోధ్య నగరాన్ని పరిపాలన చేసే మహారాజు యవనేశుడు అతని భార్య శుభగామి. యవనేశుడు పరిపాలన అద్భుతంగా కొనసాగిస్తున్నాడు. బంగారు నవరత్నాలతో బలమైన సంపదతో రాజ్య పరిపాలన కొనసాగుతుంది. శత్రుదుర్భేద్యమైన రాజ్యం వేలమంది సైన్యంతో ఉంది, కానీ సంతానం లేదు అనే బాధతోనే పాలన చేస్తున్నాడు. అది చూసి పైలోకాన ఉన్న త్రిమూర్తులు అయోధ్య నగరం వైపుకి వస్తున్నారు.

కైలాసపట్నం ను పరిపాలన చేస్తున్న శివపార్వతులు భూమి మీదకు చూస్తే యాదవ వంశానికి చెందిన యవనేశరాజు అయోధ్య నగరం కనిపిస్తుంది.

అప్పుడు శివపార్వతులు భూమిపై సంతానాన్ని మానవులకు ఇచ్చేది మనము, తీసుకొనేది మనవే అని, రాజు దంపతులకు ఏ విధంగా అయిన సంతానం కలగజేయాలని భావిస్తారు. ఈ విధంగా వాళ్ళకి సంతానం చూపిస్తే పేరుంటది. అని త్రిమూర్తులను ముప్పై మూడుకోట్ల దేవతలందరితో మాట్లాడి మారు వేషంతో అయోధ్య నగరానికి రాజుకి సంతానం ఇవ్వటానికి వస్తున్నారు. దేవతామూర్తులు సంతానం కలిగించేందుకు భూలోకం వచ్చేరోజున యవనేశరాజుకి వేటకు వెళ్లాలనే ఆలోచన కలిగింది. రాజు నాకు సంతానం లేదు మంత్రులారా ఈ రాజ్యాన్ని మీకు ఇచ్చి పోతున్న అని వేటకు బయలుదేరుతాడు. అదే సమయంలో దేవతామూర్తులు కాంచాలమర్రి కాడికి వచ్చి ఒక బావి పట్టుకున్నారు. ఆ బావి చుట్టూ తిరిగి దానిని శుభ్రము చేసిపోతారు. ఆ బావిలో దేవకన్యలు స్నానంచేసి అపరిశుభ్రం చేసి పోతారు. బావి అపరిశుభ్రం అయిందని గ్రహించిన శివుడు వారిని పిలిపించి పూలవసంతం ఆడిపించాడు అలాగే దేవకన్యల రక్తాన్ని గుంజిపిస్తాడు. దేవత మూర్తులైన మగవారి ముష్టిబలాన్ని గుంజి కమండలంలో పోసి బావి కాడ చెట్టుకు వేలాడదీసి కైలాసానికి వెళ్ళిపోతాడు.

వేటకు వెళ్ళిన యవనేశరాజు మనుబోతుల, జింకల వేటాడు కుంటూ అలిసిపోతాడు. అడవి మార్గంలో దప్పిక గొన్న రాజుకి తాగటానికి నీరు దొరకలేదు. దాహం ఎక్కువై చనిపోతా.. అనే భయంతో రాజు సైనికులు అడవిలో నీటిని వెతికి తెమ్మని సైనికులను అడవిలోకి పంపిస్తాడు. ఎక్కడ వెతికినా నీరు దొరకలేదు, అలాగే వెతుకుతూ పోతున్న సమయంలో కాంచాలమర్రి వద్ద చెట్టుకు వేలాడదీసిన కమండలం దొరుకుతుంది. దానిలో రాజు దప్పిక తీర్చటానికి నీరు ఉన్నాయి. అని ఆ కమండలమును రాజుకు ఇస్తారు. దప్పికతో ఉన్న రాజు కమండలంలో ఉన్నది నీరు అనుకోని తాగుతాడు. ఆ కమండలంలో దేవతామూర్తుల ముష్టిబలాన్ని పరమశివుడు ఉంచటం వలన రాజు తాగి గర్భం ఏర్పడి, పిండంగా మారుతుంది. ఆ పిండం తొమ్మిది గడియలలో నొప్పులతో అల్లాడుతూ రాజు వెన్నెముక చీల్చుకొని బిడ్డగా బయటకు వస్తుంది. ఆ బిడ్డ పేరు ''మాంధాత''. మాంధాత జననం తరువాత యవనేశ రాజు మరణిస్తాడు.

మరణం తర్వాత మాంధాతను, యవనేశ రాజు దేహన్ని తీసుకొని సైనికులు అయోధ్య నగరానికి తీసుకెళ్ళి రాణి శుభగామికి అందజేస్తారు. భర్త చనిపోయిన అనంతరం శుభగామి, మాంధాతని పోషిస్తూ అతని బాగోగులను చూస్తుంది.

మాంధాత చక్రవర్తి అవ్వటానికి కావలసిన విద్యలను, అనేక సాధనలను నేర్చుకుంటాడు రాజ్య సింహాసనాన్ని అదిష్టించటానికి వారి రాజ్యసంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకోవాలి, దానికి అనుగుణంగా తల్లి శుభగామి, మంత్రులు పెళ్లి ఏర్పాట్లు చేస్తారు. అయోధ్య నగరానికి ఉత్తరాన ఉన్న అడవిపురిలోకి వెళ్లారు. అక్కడ అడివిపురి పట్టణ రాజు బిడ్డ విమలాంగిదేవి. విమలాంగి దేవిని రాజలాంఛనాలతో వివాహాన్ని జరిపించుకొని అయోధ్య పట్టణానికి తీసుకొస్తారు. వివాహం చేసుకొని రాజు మాంధాత చక్రవర్తిగా అయోధ్య నగర సింహాసనాన్ని అదిష్టించాడు. వివాహం అయినాక మాంధాత చక్రవర్తికి ఇద్దరు కుమారులు సంతానం కలుగుతుంది. ఈ విధంగా వారు ఉంటే పుష్టిబలంతో జన్మించిన మాంధాత ఎదురు లేకుండా పాలన చేస్తున్నాడు. మీసం వున్న మగాడికి పుట్టిన వాడిని నేను అని, ఆడదాని మైలతో పుట్టలేదని అహంకారంతో, ఇతరుల పుట్టుకను అవమానిస్తూ ముందుకు సాగుతున్నాడు.

కైలాస పట్నంలో త్రిమూర్తుల వరంతో శివపార్వతులకు ఈదమ్మ జన్మిస్తుంది. అందమైన శరీర సౌష్టవం కలిగి తల్లిదండ్రులుగా శివపార్వతులకు జననం అయింది. ఈదమ్మ కన్నులు పడితే రాజ్యాలు కూలిపోయే ఆదిశక్తి గా నిలిచింది. మూడు కన్నులు కలిగిన ముక్కంటి శివుడికి పుట్టిన బిడ్డను, ఏడు కొండల సందున ఇంద్రలోక సర్వమధ్య పాతాళలోకంలో కొండల మధ్య లక్క ముద్దెరల్లో కొండల మధ్య మాయం చేసి వస్తాడు. ఈదమ్మ సేతిలో మాంధాతను ఓడించాలని నిర్ణయించుకుంటాడు. ఈదమ్మకు, మాంధాతకి మధ్య గొడవ కలిగేలా చేస్తాడు. బ్రాహ్మణవేషంతో రాజుకి నమస్కరించి, రాజా నాతో పంచాంగం చూసుకుంటే మంచిదని చెప్తాడు. అలాగే మారువేషంలో ఉన్న శివుడు మాంధాత నీకు తగినట్లు ఒకమ్మ వస్తుంది. ఆమెతో పాచికలాడి, ఆమెని ఓడించాలని తెలిపింది. అలా ఓడిస్తే వామపురి పట్నంలో ఉన్న అడ్డబట్ట కట్టిన ఆడపిల్లని ఓడించి వామపురి పట్టణాన్ని ఏలుకో అని ఈదమ్మను రెచ్చగొట్టటానికి ఏం చేయాలో రాజు మాంధాతకి చెప్పి పరమశివుడు మాయం అయిపోతాడు.

మాయం అయిన పరమశివుడు ఈదమ్మ దాగిన ప్రాంతాన్ని తీసి, ఈదమ్మ తల్లి బయటికి వచ్చేలా చేస్తాడు పట్టు పగ్గాల తోటి, కాళ్ళకు గజ్జెలతో బయటకు వస్తుంది. ఇంతకు ముందు బ్రాహ్మణవేషంతో వున్న శివుడిని ఈదమ్మ ఎలా ఓడించాలని మాంధాత అడిగినపుడు శివుడు ఈదమ్మ మాదిరిగా బొమ్మను చేసి బొమ్మను గుర్రాల కాళ్ళకు కట్టేసి ఉడుకు నీళ్ళతో, కట్టెలతో దెబ్బలు కొట్టుకుంటా, గొడ్డు కారం

పోసుకుంటా ఊర్లో తిప్పుతుంటే వస్తుంది. అని చెప్పిన విధంగా మాంధాతరాజు చేస్తుంటే వీరవేషంతో ఊగిపోతూ వొచ్చిన ఈదమ్మ మాంధాతను చిత్రహింసలు ఎందుకు పెట్టున్నావు అని వారిద్దరి మధ్య వాగ్వివాదం జరుగుతుంది. ఇలా వాగ్వివాదం సద్దుమణిగాక మాంధాత కోపం తగ్గించిన ఈదమ్మ తల్లి నన్ను ఇబ్బంది పెట్టడం కాదు రా, నాతో పాచికలాట ఆడుమని కోరుతుంది. ఈదమ్మ మాయవేషంతో బ్రాహ్మణుడిగా జూదలాడుతారు.

జూదలాట ఆటతో రాజు ఓడిపోయి రాజ్యాన్ని ధనసంపదని కోల్పోయి అయోధ్య నగరాన్ని వీడి అడవిలోకి తమ కుటుంబంతో వెళ్ళిపోతాడు. మగవాడికి పుట్టిన అనే అహంకారంతో హరి భాదలు పెట్టి ప్రజలను వేధించే రాజు జూదంలో ఓడి అడవిబాట పట్టిండు. ఇలా ఈదమ్మ మాంధాతపై విజయాన్ని సాధించి నవ్వుతుంది. ఎలా అయిన మాంధాతని బాధలు పెట్టాలని నిశ్చయించుకొని, గొల్లవేషం కట్టుకొని గొర్రెలను కాసుకుంటు మాంధాతని బాధలు పెట్టాలని నిశ్చయించుకొని, గొల్లవేషం కట్టుకొని గొర్రెలను కాసుకుంటు మాంధాతని వెంబడిస్తుంది. ఆ విధంగా వెంబడిస్తూ పోతుంటే ఎన్నో భాదలు పడుతూ మాంధాత పోతుంటాడు. అన్న ఆధారాలు లేకపోతుంటే, మాయ ఈదమ్మ వారి పిల్లలకు ఆకలి కలిగేలా చేస్తుంది. ఆ అడవిలో మాయగొర్లు మేపుతూ పోతున్న ఈదమ్మ ఒక గొర్రెను మంత్రించి వారి చుట్టూ తిరిగేలా చేస్తుంది. ఆకలితో ఉన్న మాంధాత పిల్లల కోసము గొర్రెను కోసి సాకిరేవు దగ్గర కుండలలో కూర చేసుకొని తినే సమయానికి మాయ ఈదమ్మ వచ్చి గొర్రెకు పైసలు కట్టమని వండిన కూరను కింద పోస్తుంది. ఈదమ్మ మాంధాతను రెక్కలు బొక్కలు విరిగే దాక కొడుతుంది. భార్య విమలాంగి మాయ గొల్లోడి దగ్గర నుంచి వేడుకొని వదిలేలా చేసుకుంటుంది.

గొల్లోడి నుంచి విడిపించుకొని విమలాంగి కుమారులు మాంధాత వేరే రాజ్యానికి పోతుంటే అక్కడ మాయ ఈదమ్మ మామాడిపండ్ల వృక్షం చేసి పెట్టింది. వండినకూర పాయే ఆకలితో ఉన్న రాజు పిల్లలు తండ్రిని మామిడి పండ్లు తెంపియ్యమని అడుగుతారు. పిల్లల ఆకలి కోసం మాంధాత మామిడి చెట్టు ఎక్కి పండ్లు తెంపి కిందికి వేసే సమయానికి మాయ ఈదమ్మ తెలుగోళ్ల వేషంతో అక్కడికి వచ్చి మాంధాతను అడిగినప్పుడు, మాంధాత అయ్యా పిల్లలకు తిండి లేక చాలా రోజులవుతుందని వేడుకున్నాడు. కానీ, మాయ ఈదమ్మ కనికరం లేకుండా మాయ మనుషులతో మరల కొట్టించింది. ముందు గొల్లోడు కొట్టిన దెబ్బలు, తెలుగోళ్ల వేషంతో ఉన్న ఈదమ్మ కొట్టిన దెబ్బలకు మాంధాత శరీరం నొప్పులతో నిండిపోయింది. వారి దగ్గర నుండి విడిపించుకొని అడవిదారిన వెళ్తున్నారు.

అలా వెళ్తున్న సమయాన భయంకరమైన వర్షాన్ని కురిపిస్తుంది. రాళ్ళతో కుంభవర్షం కురిసింది. ఆ వర్షంలో పడమర సైడు మాయకొట్టాన్ని ఏర్పాటుచేసింది ఈదమ్మ ఆ కొట్టంలో మనిషి మెడలోతు వరకు బర్లపెండ, ఆవుల పెండతో నింపి ఉంచింది. ఆ కొట్టంలోకి మాంధాత కుటుంబం వెళ్ళే సరికి ఈదమ్మ కొట్టానికి రంధ్రాలు పడేలా చేసి పోటుకు పడేలా చేస్తుంది. ఇన్ని బాధలతో విమలాంగి, మాంధాత గోడాడుకుంటూ ఏడుస్తున్నారు. అండలేని వారమని బాధ పడుతున్నారు. ముందుకు సాగుతు వంటలగిరి పట్నం చేరుకున్నారు.

వంటలగిరి పట్నం వంటలగిరి రాజుది. వంటలగిరి పట్నంలో వంటలు చేసేది దనాల పొలిసెట్టి సావుకారి వంటల వల్లభుడిగా ఉన్నాడు. అక్కడికి వచ్చిన మాంధాత వంటలగిరి సావుకారిని మాకు ఆకలి అయితుంది. అన్నం పెట్టమని అడుగుతాడు. రాజు భార్య విమలాంగిదేవి అందంగా ఉంది. ఆమె మీద మనసు పడిన సావుకారి చెడు ఆలోచనలతో అన్నం పెట్టిన తర్వాత పైసలు ఇవ్వమని అడిగి విమలాంగిదేవిని తన దగ్గర ఉంచేలా రాజు మాంధాతను, భార్య నుండి ఎడబాసేలా చేసింది ఈదమ్మ. ఆ ఇద్దరు కుమారులు మరియు రాజు భార్యను అక్కడ వదిలి వెళ్తున్నారు. బాధతో మాంధాత రాజు విమలాంగిదేవిని వదిలి చంద్రగిరి పట్నం వెళ్లారు. ఆ చంద్రగిరి పట్నంలో వడ్లాయన కట్టెలు కొడుతుంటే మాంధాత ఆ వడ్లాచారిని కట్టెలు కొట్టుకోవటానికి గొడ్డలి ఇవ్వమని అడుగుతాడు. కట్టెలు అమ్ముకొని తన భార్యను విడిచిపెట్టుకుంట అని అడిగి, గొడ్డలి తీసుకుంటాడు. ఈ సమయంలో ఈదమ్మ తండ్రిని పిల్లలను విడదీయాలి అని మాయ సముద్రాలు సృష్టిస్తుంది. ఆ సముద్రం అవతల కట్టెలు ఉన్నాయని పిల్లలను ఒకరి తర్వాత ఒకరిని సముద్రము అవతల పెట్టాలి అనే సమయానికి మాంధాత ఆ నీటి ప్రవాహంలో కొట్టుకొనిపోతాడు. అప్పుడు భార్యకు పిల్లలకు ఎడబాటు కలిగేలా చేస్తుంది ఈదమ్మ మాంధాత సముద్ర ప్రవాహాంలో దొరికిన రాయిపై ఎక్కి అక్కడే ఉండిపోతాడు. సముద్ర ప్రవాహన్ని తగ్గించిన ఈదమ్మ రాజు ఇద్దరు పిల్లల్ని దిక్కులేని వారు అవుతారని, వారిని మరోసారి తెలుగోళ్ల వేషం కట్టి ఆ పిల్లలను తీసుకొని చంద్రగిరిపట్నంలో రాజుకి పిల్లలు లేకపోవటం వలన చంద్రగిరి రాజుకి పిల్లలను అప్పగించి సాదుకోమని చెప్పి వెళ్ళిపోతుంది. వంటలగిరి పట్నంలో దనాల పొలిసెట్టి విమలాంగిదేవిని వివాహం చేసుకోవాలని అనుకుంటాడు. ఆ సమయంలో విమలాంగిదేవిని తప్పించుకోవాలని పన్నెండు సంవత్సరాలు ఆగిన తర్వాత చేసుకుంటానని, గౌరమ్మ వ్రతాలు నోములు నోమిన అయిపోయిన వెంటనే వివాహం చేసుకుంటానని చెప్పింది. విమలాంగిదేవి చెప్పిన వెంటనే సావుకారి దనాల పొలిసెట్టి గౌరమ్మ వ్రతాలు పెట్టించాడు. విమలాంగిదేవి వ్రతాలలో సావుకారి వద్ద ఉన్న ధనసంపద అంతా పేదవారికి దానం చేస్తుంది. అంతా అయినాక విమలాంగి ఒక పెట్టెలోకి తన భర్త మాత్రమే పేట్టె తాళాన్ని తెరిచేలా మంత్రించి, ఆ పెట్టెలోకి వెళ్ళిపోతుంది. అమ్మవారు విమలాంగిదేవి.

సుక్కలగిరి పర్వతం సూదిమాను గుండుపై నిలబడిన మాంధాత తన శరీరం ఆకారం పూర్తిగా వెంటుకలతో నిండిపోయి గుర్తుపట్టరాకుండా, అయోధ్య నగరానికి చేరుకుంటాడు అక్కడ కొందరు మంత్రులు రాజును గుర్తించి, మంచిగా మారేలా చేస్తారు. మారిన రాజు మాంధాత  భార్య, పిల్లలు దూరమైనరని గుర్తు చేసుకొని బాధపడ్తారు. అక్కడ వంటలగిరి పట్నంలో సావుకారి విమలాంగిదేవిని నోముల వల్ల సంపదను అంతా కోల్పోయి, చివరగా పడమటి అఠ్రలో వున్న పెట్టెను అమ్మటానికి చంద్రగిరి రాజు వద్ద ఉన్న కుమారులు ఇద్దరు కావలిగా సావుకారి అయోధ్య నగరానికి మాంధాత వద్దకి తీసుకొస్తారు. మంత్రంతో బిగించబడిన తాళం ఎన్ని తాళాలు ఎవ్వరు తీసిన రాలేదు. మాంధాత చేతికి తాళం ఉసి కింద పడింది. అందులో ఉన్న విమలాంగి లేచి భర్త పాదాలపై పడి ఎడవసాగింది. పిల్లల జాడ ఎక్కడ అని బాధ పడ్తారు. అక్కడే పెట్టె మోసుకొచ్చిన ఇద్దరు పిల్లలు వారే తమ తల్లిదండ్రులని గుర్తించి వారి దగ్గరికి చేరువవుతారు. ఆ సమయంలో ఎన్నో బాధలతో మాంధాతను ఇబ్బంది పెట్టి, విడదీసిన కానీ, అందరూ ఒకే దగ్గరకి చేరుతారు. ఈదమ్మ తల్లి తమ్ముడా మాంధాత నీపై నా పంతం ఓడినాను అని తెలుపుతుంది. దానికి మాంధాత నువ్వు ఓడిపోలేదు. అక్క నా కుడిభాగంలో నువ్వు ఉండి నా రాజ్య పరిపాలనతో తోడు ఉండుమని కోరతాడు. ఈదమ్మ తమ్ముడా మాంధాత అని దగ్గరికి తీసుకొని ముద్దుపెట్టి, సంతోషంగా అయోధ్య నగరాన్ని పరిపాలించుకోమని దీవిస్తుంది. దీనితో ఈ కథ సంపూర్ణమవుతుంది.

## 3.2. వాయిద్యాలు – తయారీ :

జానపదకళ ప్రసిద్ధికి, దాని ప్రదర్శన విజయవంతం కావటానికి ఈ వాయిద్యాలు ముఖ్యమైనవి. ఈ వాయిద్యాలు ఉపయోగిస్తూ కథాగానాన్ని ప్రదర్శన చేస్తారు. పొడపోతుల వారు పూర్వం ప్రదర్శన సమయంలో డోలు, తాళాలు, నఫిరా (పీకె), గజ్జెలు వంటి పరికరాలను ఉపయోగిస్తారు.

**డోలు :**

వీరు ఉపయోగించే వాయిద్యాలతో డోలు అతి ముఖ్యమైనది. ఇత్తడితో డోలు చేయించి గొర్రె లేక చర్మాన్ని ఎండబెట్టి దాని మీద ఉన్న వెంట్రుకలను తీసివేసి డోలును రెండు వైపులా మూతల లాగా కట్టి దాన్ని తాళ్లతో కట్టి గట్టిగా బిగిస్తారు. ఈ డోలును వేళ్లకు కొట్టడానికి అనువుగా తొడుగులు వేసుకొని కథకు అనుగుణంగా వాయించేవారు.



**తాళాలు :**

కథాగాన ప్రదర్శనలో తాళాలు కూడా ముఖ్యమైనవి. వీటిని ఇత్తడితో తయారు చేస్తారు డోలుకి ధీటుగా శబ్దాన్ని చేస్తూ, కథకు తగిన విధంగా ప్రధాన కథకుడికి సహకరిస్తూ సాగిస్తారు.

## నఫీరా / పీకె :

ఇది కొమ్ము వంటిది. కొమ్ము లాగా వంగి ఉండదు. వంకర లేకుండా చక్కగా ఉంటుంది. దీనిని నోటితో ఊదుతారు. నోటిలో పెట్టుకునే వైపు సన్నగా మిగతా భాగం వెడల్పుగా ఉంటుంది. కొమ్ము శబ్దానికి దగ్గరగా ఉంటుంది. ఇత్తడితో తయారు చేస్తారు. పొడపోతుల వారు ప్రదర్శన ప్రారంభంలో, మధ్యలో ఊదుతూ ప్రదర్శన సాగిస్తారు. నేను ఆధునికంగా ఈ వాయిద్యాన్ని ఉపయోగిస్తున్నారు.



## గజ్జెలు :

గజ్జెలు ఇత్తడితో తయారు చేస్తారు. ప్రధాన కథకుడు కాళ్ళకు కట్టుకుని నృత్యంతో కథా ప్రదర్శన చేస్తారు.



ఇంకా నేటి ఆధునిక కాలంలో వచ్చిన హార్మోనియం వంటి ఇతర వాయిద్యాలను కథా గాన ప్రదర్శనలో ఉపయోగిస్తున్నారు. అందువల్ల వారి కళా ప్రదర్శనకి యాదవులతో పాటు ఊరు ఊరంతా చూసి ఆనందిస్తారు.

## 3.3. రంగ స్థలం :

పొడపోతుల వారు కాటమ రాజు కథలను చెబుతారు. కొన్ని సందర్భాలలో ఇతర కథలను కూడా ప్రదర్శిస్తారు. యాదవుల కోసం వారి ఇండ్ల దగ్గర కథ చెప్పినప్పటికీ వీరు కథ చెప్పే విధానం చాలా ఆసక్తికరంగా ఉంటుంది. కాబట్టి ఊరిలో ఉండే వారు కూడా వీరి కథాగానాన్ని వినేవారు. పొడపోతుల వారు రాత్రి 9 – 10 గంటల ప్రాంతంలో కథ చెప్పడం ప్రారంభిస్తారు. తెల్లవారే వరకు కూడా ఈ కథలను చెబుతారు. కథలను విడతల వారీగా రెండు నుండి ఐదు రోజుల వరకు చెబుతారు. పొడపోతుల వారు ప్రత్యేకంగా రంగ స్థలాన్ని ఏర్పాటుచేసుకోరు. కానీ కథ ప్రదర్శనానికి వచ్చిన వారి కోసం కూర్చోడానికి అనుకూలంగా గ్రామాల్లో విశాలమైన ప్రదేశాన్ని ఎంచుకుంటారు. కథ చెప్పడానికి అనువుగా వాయిద్యాలు పెట్టుకోవడానికి సరిపోయిన స్థలాన్ని ఏర్పాటు చేసుకుంటారు. ఇంకా వారు కూర్చొనే స్థలాన్ని చూడడానికి ఆకర్షణగా కనిపించేలా అలంకరణ చేస్తారు.

అలాగే మందల వద్దకు వచ్చినప్పుడు యాదవుల అన్ని మందలను ఒక చోటకు చేర్చుతారు. మందల చుట్టూ వలయంగా గుంజలు పాతి తాడుతో అల్లిన వలను చుట్టూరా కడతారు. మంద చుట్టూ వారు పూజించే దైవాలైన మల్లన్న, వీరన్న, అచ్చయ్య, గంగమ్మ దేవతలను బొమ్మల సమక్షంలో కార్యక్రమాలు చేస్తారు. [24]

24. తూర్పాటి సంజీవయ్య & తూర్పాటి శంకరయ్య, ఎల్లారెడ్డిబావి.

## 3.4. పొడపోతుల వారు చెప్పే కథలు :

1. ఎరనూక రాజు
2. పెద్దిరాజు పెద్దమ్మ కథ
3. పొలు రాజు కథ
4. పోతురాజు కథ
5. వళ్లు రాజు కథ
6. గంగ కథ
7. ఈదమ్మ కథ
8. ఎల్లమ్మ కథ
9. కాంభోజ రాజు కథ
10. ఆడివిల్ల అంజమ్మ కథ
11. గంగురాజు కథ
12. గొల్లావు కథ
13. మల్లన్న కథ
14. బీరప్ప కథ
15. కాటమ రాజు కథ
16. బీర్నేడు కథ

ఇంకా సందర్భాను సారం రామాయణ సంబంధ కథలను కూడా ప్రదర్శిస్తారు. ఈ కథల్ని నేడు చెప్పే వారు తక్కువ ఉన్నారు. ఆదరణ లేకపోవడం వల్ల వృత్తి పురాణాలను వదిలి వేరే వృత్తిలో కొనసాగుతూ జీవిస్తున్నారు.

## 3.5. పొడపోతుల వారి కథలు - వాటి విశ్లేషణ :

వృత్తి పురాణాలన్ని జానపద కళా రూపాలలోనే ప్రదర్శితమవుతున్నాయి. దీనిలో పొడపోతుల కళా రూపం కూడా ఉంది. వీరికి "అకపద" గాన సాంప్రదాయం అంటే కథకుడు చెబుతుంటే 'అ' అంటూ ఊకొడుతుంటారు. వీరికి వాయిద్యాలు ఏవీ ఉండవని పరిశోధనలు పేర్కొన్న సాంప్రదాయకంగా వీరు వాయిద్య సామాగ్రిని సమకూర్చుకున్నారు. [25]

దీని కళా బృందంలో ముగ్గురు ఉంటారు. ఒకరు కథా గానం చేస్తుంటే మిగతా ఇద్దరు వంతలు చెబుతూ కథకు లయబద్దగా 'అ' కొడుతుంటారు. వీరు వైశాఖ మాసంలో యాదవుల ఇండ్ల వద్దనే ఉండి కొన్ని నెలల వరకు పురాణ గానం చేసి వారి నివాస స్థలాలకు చేరుకుంటారు. కథాగాన ప్రదర్శనకు

---

*25. జానపద కళారూపాల్లో - వృత్తి పురాణాలు - (పుట : సం . 239)*

సాయంకాల సమయాన ప్రారంభిస్తారు. వీరు కథా ప్రారంభాన్ని దేవతల పుట్టుక, యాదవ రాజుల పుట్టుక, వంశ చరిత్ర మరియు ధైర్య సాహసాల వరకు చెబుతుంటారు. కథను బట్టి రెండు రోజుల నుండి ఐదు రోజుల వరకు కొనసాగిస్తారు. వీరు అత్యంత భక్తినిష్టలతో కథలను చెబుతారు. అలాగే పొడపోతుల వారు తెరచీర మాధ్యమంగా యాదవ భారతం చెబుతూ గానం చేస్తారు. తొలి దశలో మత ప్రచారం కోసం ఉపయోగపడిన ఈ చిత్రపటాలు తరువాతి వృత్తి పురాణాలకు మాధ్యమంగా మారాయి. పొడపోతుల వారు తెరచీర బొమ్మలన్నీ పౌరాణిక కథాంశాలతో నిండి ఉంటాయి వీరి 'తెరచీర' ఆరు మూడల వెడల్పు 18 అడుగుల పొడవు గుడ్డ మీద యాదవుల కుల దైవాలైన గంగా దేవి, కాటమరాజు కథనాలతో నిండిన రంగు బొమ్మలను వేస్తారు. [26]

ఈదమ్మ కథను రెండు రోజులలో పూర్తిచేస్తారు. మాంధాత చక్రవర్తి పరాక్రమం, దాహంతో దేవతల ముష్టి బలాన్ని తాగడం, గర్భాన్ని ధరించడం, రాజ్య పాలన, ఈదమ్మ పుట్టుక, మాంధాతకు ఈదమ్మకు మధ్య జరిగిన జూదం, మాంధాత కుటుంబాన్ని ఎడబాటు చేయడం, చివరకు కుటుంబం కలవడం, ఈదమ్మ ఓడిపోవడం, మాంధాత రాజ్యాన్ని అధిష్టించడం వంటివి వివరిస్తూ ముగిస్తారు. వంత పాడడం అనేది ముఖ్యంగా ఉంటుంది. బృందాగానంతో కులాభిమానాన్ని పొగడటంలో తమ వృత్తి గుణాన్ని చాటుతారు.

---

*26. జానపద కళారూపాల్లో వృత్తి పురాణాలు – (పుట. 246)*

# పొడపోతుల వారి సాంఘిక జీవన విధానం

# 4. పోడపోతుల వారి సాంఘిక జీవన విధానం

ఒక సమూహం శ్రేయస్సు కోసం, కట్టుబాటు కోసం ఏర్పడినవే ఆచారాలు. ఇవి ఒక్కొక్క కులానికి ఒక్కో విధంగా కొనసాగుతాయి. అయితే ఈ ఆచారాలు కొన్ని ప్రాంతాల్లో ఒకే కులంలోనే వారికి ప్రత్యేకమైన ఆచారాలు ఉంటాయి. ఇవే సదాచారాలుగా రూపుదిద్దుకొని సమాజ జీవనంలో కొనసాగుతున్నాయి. ఈ ఆచారాలే సంప్రదాయాలుగా పరిగణింపబడుతున్నాయి, తరతరాలుగా ఆచరింపబడుతున్నాయి. ఆచార సంప్రదాయాలకున్న భేదాన్ని ఆచారము ప్రధానంగా ఆచరణలను సంబంధించినది. సంప్రదాయము అనేది వారి ఆలోచన చెందినది కాని, వ్యవహారమునందు ఆచారానికి, సంప్రదాయానికి రెండింటికి భేదము పాటింపబడలేదు.[27] ఈ రెండు ఒక దానితో ఒకటి విడదీయరాని సంబధాన్ని కలిగివుంది.

సంచార జీవనం మరియు ఆటవిక జాతుల్లో ఈ ఆచార సంప్రదాయాలు వారి జీవితంలో అత్యంత ప్రధానమైనవి. ఏ కులం వారికైనా ఆచారాలను పాటింపకపోవటం సహింపరానిది, వీరి కట్టుబాట్లుకు నాగరిక సమాజం ఆదుపాజ్ఞలు, కట్టుబాట్లు వారిపై ఎటువంటి ప్రభావాన్ని చూపించవు. వారు నిర్ణయించుకున్న అంశమే చివరిదిగా వారు సంప్రదాయ పద్ధతులన్ని తమ జీవన విధానంలో చేర్చుకున్నారు. వారు నియామావళి తప్పక అనుసరింపవల్సినదే.

ఒక జాతి ఆచార సాంద్రాయాలే ఆ జాతి సంస్కృతికి ప్రతిబింబం వంటిది. అందువలన ఏదైన ఒక కులం, జాతి యెక్క జీవనాన్ని అధ్యయనం చేయాలి అంటే సమగ్రమైన పరిశోధన చెయ్యాల్సినవసరం ఉంది. ఈ విధంగానే పోడపోతుల వారి జీవన విధానాన్ని సంపూర్ణంగా ఆధ్యయనం చేయాలి. దీనిలో ప్రసూతి, పుట్టుక, సమర్త, వివాహం, మిరాశి హక్కులు, చావు తంతు మొదలైనవి తెలుసుకోవాల్సిన అవసరం ఉంటుంది.

## 4.1. పుట్టుక :

ప్రతి మనిషి పుట్టుకకు తల్లి మూలం. ప్రకృతి చక్రంలో మనిషికి పుట్టుక, చావు, అనేది సర్వసాధారణం. కానీ, పుట్టుక అనేది ఒక జాతి అభివృద్ధికి సూచిక. ఈ పుట్టుకతోనే వారికి స్వజాతి సంప్రదాయాలు, ఆచారాలు తనకు ఆధారమవుతాయి. ఫలితంగా ప్రతి వ్యక్తి జీవన మనుగడ చివరి వరకు తన జాతి నియమించిన ఆచారాలే పాటించాలి. అయితే నేటి సమాజంలో కాలానుగుణంగా ఆచారాలు, నియమాలు మార్పు చెందుతున్నాయి. అయినప్పటికి ఆధునిక జీవనానికి అలవాటు పడని ఆటవిక జాతులు తరతరాలుగా వారే స్వయంగా ఏర్పరచుకున్న ఆచారాల్ని అనుసరిస్తూ కొనసాగుతున్నారు.

శిష్ట సాహిత్యంలో ప్రసూతి ఆచారాల్ని పరిశీలిస్తే మనకు శివరాత్రి మహాత్మ్యంలో శ్రీ నాథుడి వర్ణన చేశాడు. రక్షగా బూడిదతో రేఖ గీయటం, తెల్ల ఆవాలు చల్లటం, భూతబలి ఇవ్వటం, ఉప్పు నిమ్మ చిగుళ్ళు వాడటం,గవలధూపం వేయటం, గండతైలం పట్టుకొని , కాయం తయారు చేసి మున్నట ఆచారాలు పాటించినట్లు ఇందులో కనిపిస్తుంది.

27. *ఆధునికాంధ్ర కవిత్వం – సంప్రదాయము, ప్రయోగములు – (పుట.3)*

తలయంపి ధవళ నిద్రాకుంభ మిడువారు
రక్షా భసిత రేఖ వ్రాయివారు
గౌర గర్ఘపరాజి కలయ జల్లెడి వారు
బలి విధానంబుల బరగువారు
లవణంబు నింబ పల్లవము ద్రిప్పెడువారు.
ప్రేము మంచంబుతో పెనుచు వారు
గవల ధూపంబు సంఘటియించువారును
మంచి మట్టెడద యోజించువారు
కదసి దీవించువారును గండ తైల
మందు కొనువారు గాయంబులందు వారు
పాడువారును పరిహీసమాడు వారు
నైరి శుద్ధాంత పతులరిష్టాలయమున (పుట. 2–70)

కోఊవి అవి గోపరాజు సింహాసన ద్వాత్రింశికలో కూడా ప్రసూతి ఆచారాల వర్ణన చేశారు.

క్రమమున దాదులక్కడను ముప్పటిలిన
జలకంబు దేర్చి యా చెలువసుతుని
కొనరగ కాటుకయును చుక్కబొట్టును
పాటించి యా గడవకు వెలుపట
పొదికిళ్ళ తవుడు నిప్పుడు ప్రత్తి గింజలు
నిడియడ్డముగ చిట్టు పడిసి చి వైచి
వేపరెమ్మల నీళ్ళ పెసల లోపల నించి
కావులు పురిటింట గట్టి చేసి
వాయనముల కెల్ల వనితల రప్పించి
వారు దెచ్చినయవి వరుసనంది
పచ్చకప్పురంబు బలుకులు వెట్టి వి
డియములిచ్చిరింపు నయముగలుగ (పుట. 1 – 59)

సందార్భానుసారంగా శిష్ట సమాజంలో కవులు ప్రసూతి ఆచారాలను వివరణ చేశారు అలాగే మొదలు మానవ సమాజంలో ప్రసూతి ఆచారాల వ్యవహారణని ఆచార్య బిరుదురాజు రామరాజు గారు తమ సిద్ధాంత గ్రంథంలో తెలిపారు.. [28]

*28. జానపద సాహిత్యం – (పుట. 757)*

పొడపోతుల వారు కాన్పులు చేయటానికి ఇతర కులస్థులుకాక వారి కులస్థురాలే మంత్రసానిగా ఉంటుంది. వీళ్ళు సంచార జీవనం గడపటం వల్ల మంత్రసాని ఎక్కడ ఉంటే అక్కడ ఒక నివాసంగా గుడిసెను ఏర్పాటును చేసుకుంటారు. గర్భిణి స్త్రీకి నొప్పులు మొదలైనప్పటి నుంచి మంత్రసాని దగ్గరకి వెళతారు. ఒక వేళ నొప్పులు రాకుండా భాదపడితే మంత్రసానిచే మంత్రించే ఇత్తడి చెంబు లేదా రాగి చెంబులో నీరు గర్భిణీ స్త్రీకి అందింస్తారు. ప్రసవం జరిగే సమయంలో వీరి ఇష్టమైన దైవం శివుడే నేల మీదకు వస్తున్నాడు అనే నమ్మకంతో శివుడొచ్చే, శివుడొచ్చే దేవుడొచ్చే స్వామి వచ్చె అంటూ దేవుడి కొలుస్తుంటారు.

కుశలవ కుచ్చుల చరిత్ర లో జానపద గేయాన్ని పేర్కోన్నారు. రుష్యాశ్రమంలో సీత ప్రసవించినపుడు జరిగిన ఆచారాలని వివరణ చేశారు. బిడ్డ పుట్టగానే మీరు పుడతారని మీ తండ్రి బంగారపు చేటలు చేయించాడు. అంటూ పుణకులు చేటలో పోసి, పట్టు చీరల పొత్తిళ్ళ పరిచి, బాలుణ్ణి పడుకొబెట్టి బిడ్డ మాది గడ్డ మీది అని పలికారు. ఈ విధంగా సీత ప్రసవించిన సమయంలో జరిపిన ఆచారాలని ఈ సిద్ధాంత గ్రంథంలో కన్పిస్తుంది. కథాగేయాల్లో జంగం కథలలో ప్రసవం సందర్భం వచ్చినపుడు కథకులు ప్రసూతి ఆచారాల నమూనాలను వివరిస్తారు.

శిష్ట, జానపద సమాజంలో ప్రసూతి ఆచారాలలో సీమంతం, పుట్టుక, జాతర కర్మ అనేది మానవ నాగరికతకి మూలకారణాలు. అనాగరిక తెగల వాళ్ళు ఈ పద్ధతులు పూర్వాచారాలను యధాతథంగా ఆచరించటంలోనే వాళ్ళు తను జీవనాన్ని సాగిస్తున్నారు. వీరిలో ఏ జాతికి ఆ జాతి విలక్షమైన ఆచారాలను పాటిస్తున్నాయి. ఆ విధంగానే ఒక కులంలోని ఆచారాలు మరో కులాల ఆచారాలకు భిన్నంగా ఉంటాయి.

తెలుగు ప్రాంతాలలో పిలువబడే ఎరుకల తెగ, తమిళదేశంలో కొరవలని, కన్నడ దేశంలో వీరిని కొరచలని పిలుస్తారు. వీరు ఆచరించే సంప్రదాయాన్ని కువాడ్ సంప్రదాయం అంటారు. పురిటి సమయంలో స్త్రీకి చేసే ఉపచారాలన్ని పురుషునికి చేస్తారు. [29]

లంబాడా తెగలో నొప్పులు వచ్చిన వెంటెనే ఆమెను ఇంట్లో ఒంటరిగా వదిలిపెడతారు. ఆమె ప్రసవించి తర్వాత స్నానానికి ఏర్పాటు చేసిన స్థలంలో శిశువును తీసుకెళ్లి కూర్చుంటుంది. ఇలా ప్రసవం అయినాక 5 రోజుల వరకు ఆమెకు ఆహారానికి బదులుగా కుదుకుల బెల్లం తినిపిస్తారు. ఇది ఆరోగ్యకరమైన విధానం అయినప్పటికి వీరు శాస్త్రీయ విజ్ఞానంతో నేడు ఈ ఆచారాల్ని పూర్తిగా అనుసరించక పోయిన ఇంకా కొంత మంది ఆనాగరికులు ఈ రకమైన ఆచారాన్ని పాటిస్తున్నారు. అటవిక తెగలైన యానాది సవర, కోయ, బోయకులం, గంగిరెద్దుల వారు బైండ్ల ఇలా అనేక కులాల పరిజ్ఞానం లేకపోవటం వారు ఏర్పరచుకున్న కులాచారాలనే పాటిస్తున్నారు.

---

*28. తెలుగు విజ్ఞాన సర్వస్వం - (పుట. 249)*

**పోడపోతుల వారి ప్రసూతి ఆచారాలు :**

శిష్ట సమాజంలో గర్భిణికి స్త్రీమంతం చేయటం, ఇష్టమైన వంటలు చేయటం ఆమెని కాలు కదపకుండా చేయటం వంటివి. జాగ్రత్తగా చేస్తారు. వీరి సమాజంలో సంచార జీవనం వల్ల నిండు గర్భిణి అయిన వంట, ఇంటి పనులు చేయటం వంటివి. చేస్తారు. పుత్రుడు వుంటే వంశాన్ని ఉద్ధరిస్తాడనే నమ్మకం కలిగి వుండటం కన్పిసుంది. జానపద సాహిత్యంలో సంతానం లేకపోతే దేవుళ్ళను పూజించటం, ముడుపులు కట్టడం విభూతిని నీళ్ళలలో వేసి తొలగించటం, మంత్రసాని దగ్గరకి వెళ్లి తీసేయించుకోవటం వంటి ప్రయత్నాలు చేస్తారు.

**కొల్లు : –**

ఇది ప్రసవం జరిగిన తర్వాత కొల్లు తయారు చేస్తారు కొల్లు అనగా బాలెంతరాలకు స్నానం చేయించటానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంపు లేదా నీటి గుంట ప్రసవం జరిగిన గుడిసెకు ఎదురుగా దాదాపు 6 అంగుళాల వెడల్పు 4,5 అంగుళాల లోతు కలిగినది ఏర్పాటు చేస్తారు. దీనిలో మూరెడు గొయ్యి త్రవ్వి మాయినంత ఒక ముంతలో పెట్టి గొయ్యిలో పూడ్చి దాని మీద వేపరెమ్మలు వేసి పూడ్చుతారు. దాని తర్వాత ఒక పల్చని బండను పెడతారు. అయితే ఈ మాయిముంత సరిగ్గా పూడ్చకపోతే శిశువు పాలు కక్కుకుంటాడని, ప్రత్యేకంగా దీనిని పూడ్చి వేయటం వంటివి చేస్తారు. ప్రసవం జరగానే గనుమ దగ్గర చీపురుకట్ట, చెప్పు, పెంక వేసి ఉంచుతారు. దీన్నే శిశువుకు ఒక రక్షణగా రేఖగా భావిస్తారు. దీనినే పొత్తికట్టుట అంటారు. బాలెంత చేతుల్లో కమ్మలకత్తి, వేపమండలు ఎప్పుడు చేతుల్లో పెట్టుకునేలా చూస్తారు ఇదే ఆచారాన్ని కొన్ని వివాహ సమయంలో పెళ్లికూతురు లేదా పెండ్లి కుమారుడు చేతిలో వారి ఆచారపరమైన వస్తువును పెట్టుకుంటారు.

**నామకరణం:–**

పుట్టిన మూడవ రోజున పురుడు జరుపుతారు. ఆరోజు ఉదయాన్నే గృహస్థుడు ఇద్దరు ముగ్గురు కులస్థుల్ని వేటకి పంపుతారు. వాళ్ళు వేటాడిన వాటిని తీసుకొస్తారు. అదే రోజున మగపిల్లవాడు పుడితే 5 రూపాయలు ఆడపిల్ల పుడితే 3 రూ॥లు కులానికి ఇస్తారు. ఈ విధంగా వచ్చిన రూపాయాలను కల్లు కానీ, బిడీలను తీసుకొని పంచుకుంటారు. మంత్రసానికి మాత్రం కడుపు నిండా భోజనం, కల్లు తాగిపిస్తారు. బాలెంతరాలుకి వారం రోజుల పాటు మంత్రసాని సపర్యలు చేస్తూ ఉంటుంది. ఈ విధమైన ఆచారాన్ని నేడు 21 రొద్దులుగా చేస్తూ, అదే రోజున పేరు పెట్టడం వంటివి చేస్తున్నారు. వీరు పేరు పెట్టడంలో ఎక్కువ తాత, నాయనమ్మ, అమ్మమ్మ పేర్లను పెడ్తారు. లేకపోతే వారు ప్రధానంగా కొలిచే దేవతల పేర్లను పెడ్తారు. ఎక్కువ గా ఎల్లయ్య, తిరుపతయ్య, లక్ష్మయ్య, జంగయ్య, మస్తానయ్య, హుస్సేన్ అనే పేర్లను పెట్టుకుంటారు.

## కొల్లు కూడ్పటం: -

పేరు పెట్టడం అయిన తరువాత చీకటి పడినాక ఈ కార్యక్రమం మొదలు పెడతారు. మొదట వారు వేటకువెళ్లి తెచ్చిన వాటిని వేరు వేరుగా చారు చేస్తారు. అన్నం వండుతారు. మూడు చిన్న చిన్న పలుగురాళ్ళు తెచ్చి, వాటికి పసుపు ,కుంకుమ, బోట్టు పెట్టి ఒక చాటలో పెడతారు. పెద్ద పెద్ద మర్రి ఆకులు, మోదుగ ఆకులు తెచ్చి వాటిలో కొంచెం అన్నం వేటాడి వండిన మాంసాన్ని ఆకులలో పెట్టి ఒక చాటలో ఉంచుతారు. దీనినే ఎడ పెట్టడం అంటారు. చాటలో మూడు ఎడల, మూడుబోట్లు పెట్టిన పలుగురాళ్ళలో ఒక దీపం పెడతారు. ఎల్లిపాయల పోట్టు తీసి వాటిని మూడు దండలుగా కట్టి వీటిని లింగాలుగా (దైవంగా)భావిస్తారు. ఈ మూడు దండలతో పాటు మణికట్లకు కూడా ఎల్లిపాయ దండలు కడతారు. మగపిల్లవాడైతే ఎల్లిపాయల దండ మొలతాడుగా కడుతారు. తర్వాత బాలింతకు ఎడలు, దీపం పెట్టిన చాట చేతికిచ్చి ఆమెకు ఒక బట్టను పూర్తిగా కప్పి కొల్లు దగ్గరకు తీసుకెళ్లి మూడుసార్లు ప్రదక్షిణాలు చేయించి తూర్పుకు గాని, పడమర గాని కూర్చొబెడతారు. ముందుగా మాయిముంత పూడ్చిన గోతి దగ్గర మరొ మూరెడు గోతి తీసి ఎడను, బొట్లు పెట్టిన పలుగురాళ్ళను. ఒక ఎల్లిపాయ దండను గోతిలో పూడుస్తారు. తర్వాత రెండవ ఎల్లిపాయ దండను బాలింత పుసైల తాడుకి కడ్తారు. మూడవది పుట్టిన శిశువు మగపిల్లవాడైతే ఆడ కుక్కకి, ఆడపిల్ల అయితే మగకుక్కకి కడతారు. ఒక ఎడను కుక్కకి తినిపిస్తుంది. మూడవ ఎడను ముగ్గురు ఆ గూడెంంలోని చిన్న పిల్లలకు తీనిపిస్తుంది.

తరువాత అక్కడే భూమి మీద నిప్పులు పోసి, దాని పైన నూనె పోస్తే పొగలేస్తుంది. అప్పుడు బాలెంత సమురు ధార నువు తీస్కో, పాలధార నాకియ్యి అంటూ అలాగే నీళ్ళతో సాకపెట్టి నీళ్ళ ధార నువ్వు తీసుకో, పాలధార నాకియ్యి, అంటూ ప్రతిసారి మూడుసార్లు పలుకుతూ భూమాతకి మొక్కుతుంది. ఈ విధంగా పూరైన తర్వాత ముందుగా కొల్లు కి మొదట వేపమండలు పెడ్తారు. వాటిని తీసెసి పై మట్టితో పూడ్చివేస్తారు. దీనితో కొల్లును పూడ్చిపెట్టేస్తారు మరుసటి రోజు ఉదయాన వంట చేసిన బూడిదని మాయిముంత బండమీద పోస్తారు.

బాలింతచే ఏడవ రోజు వరకు ఎటువంటి చల్లనీళ్ళను తాకనావ్వరు. అలాగే పనులు కూడా చేయనివ్వరు. నామకరణం రోజున దొండాకు పసరు, గుడ్డు తెల్లసోన కలిపినది శిశువుకి కొద్దిగా తాగించి ఒంటికి పూస్తారు. 9వ రోజున చింతమాను బేరళ్ళు తెచ్చి నిప్పుపెట్టి, అందులో దబ్బడం లేక సూదిని ఎర్రగా కాల్చి బొడ్డు చుట్టు నిలువుగా అటు ఒక గీత ఇటుక గీత పెడ్తారు. వీరు దీనినే పుల్లలు వేయటం అంటారు.

ప్రసవం అయిన తరువాత బాలింతకి మంచి ఆరోగ్యం కొరకు దాదాపు 4,5 రోజుల వరకు మిరియాలు, ఎండు మిరపకాయలు, వేగించి ఎల్లిపాయలు వేసి దంచి చేసిన పొడిని బాలింతకు ఆహారంగా అందిస్తారు. దీని ద్వారా పుష్టి కలిగిన పాలను శిశువుకి అందిస్తారు.

ఈ విధంగా నేటికి కొనసాగిసున్నప్పటికి ఆధునాతన టెక్నాలజీ పెరిగినందు వల్ల ఎక్కువగా ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నారు. ఈ ఆచారాలు పట్టణీకరణకు దూరంగా ఉండనివారు పూర్వం అనుసరించి ఆయుర్వేద విద్యనే ఉపయోగిస్తున్నారు. ఫలితంగా కొన్ని సార్లు వారి వైద్యం వికటి మరణిస్తున్నా సందర్భాలుంటున్నాయి. ఎక్కువ నమ్మకం కలిగి ఉంటారు.[30]

## 4.2. సమర్త ఆచారాలు : -

స్త్రీ జీవనంలో శారీరక పరిణామాలు, మానసిక స్థితిలో మార్పులు రావటం అనేది అత్యంత కీలకమైన దశ. ఈ స్థితినే సమర్త అయినది చెప్తారు. బాల్యానికి యవ్వనానికి మధ్య ఉన్న దశ కౌమారదశ. ఈ దశలో మగవారిలో మీసాలు రావటం అనేది శారీరక ప్రమాణం స్త్రీలో శరీరం ఏ విధంగా రంగులు దేరుతుందో తదనుగుణంగా మనసు కూడా ఎదిగి ఆమె నూతన వ్యవస్థలోకి అడుగుపెడ్తుతుంది. స్త్రీ గా రూపుదిద్దుకుంటుంది.

అయితే మగపిల్లవాడు మీసాలు వచ్చి పెద్దవాడు కావటం వయోవస్థలో చెప్పుకోదగ్గ పరిణామమే అయిన ఆడపిల్ల పెద్ద మనిషి కావటం అనేది అనేకజాతుల్లో ఆనందోత్సవాలకు కారణం అవుతుంది. దీని వల్లనే సమర్త అయిన ప్రత్యేక కార్యక్రమాన్ని నేటికి కొనసాగిస్తున్నారు.

సమర్త అయితే స్త్రీ వైవాహిక జీవితానికి అర్హురాలైనది. సమర్త అనే తత్సమానికి రూపాంతరమే సమర్త తొలి మూడు పర్యాయాలు రుతిమతి కావటాన్నే సమర్త అంటారు. సమర్తకి సమానార్థకాలుగా పెద్దమనిషి, రజస్వల, పుష్పవతి, ఈడు మీరుట అనేది ఉన్నాయి. సమర్త అయిన పిల్లలకు వేరుగా కూర్చుబెట్టడం వల్ల పిల్ల సమర్త అయినది, పిల్ల మూలకు కూర్చున్నది అని అంటుంటారు.

సమర్త ఏ రోజున అవుతుందో చెప్పటం కష్టం, అయిన వారంలోని ఏడు రోజుల్లో ఒక్కోరోజు సమర్త అయితే ఒక్కో ఫలం ఉంటుందని విశ్వసించే గేయాన్ని ఆర్వియస్ సుందరం గారు ఉదాహరణగా చూపించారు.

ఆదివారము నాడు అతిరోగియౌను
సోమవారము నాడు సుదతి పతివ్రత
మంగళవారము నాడు మతిమంతురాలు
బుధవారము నాడు బుద్ధిమతియౌను
బేస్తవారము నాడు పత్రవతి యౌను
శుక్రవారము నాడు శుభము సంపదలు
శనివారము నాడు సతి పేదరాలు[31]

---

*30. తూర్పాటి గెల్వమ్మ – ఎల్లారెడ్డిబావి*

*31. ఆంధ్రుల జానపద విజ్ఞానం* – (పుట. 244)

శిష్ట సాహిత్యంలో సమర్త పుస్తావన ఈనాడు సమాజంలో ఆచరిస్తున్న ఆచారాలకిది సమగ్రమైన వర్ణనగా కన్పిస్తుంది. శిష్ట సాహిత్యంలో రాధికాసాంత్వనంలో ఇళాదేవి సమర్తగా వర్ణన చేశారు. శుభదినాన సరస రుచిరాన్న భోజనం చేసిన తర్వాత ఇళాదేవి ఈడు మీరింది. మన యశోదను పిలిచి ఇక ఇళ పుష్పవతి అయిందని చెప్పి బహుమతులు పొందండి రోహిణి దేవిని రప్పించి ఇవి సమర్త చిహ్నలేనా కావా, తెలుసుకోండి అంటూ

శుభదినంబున సప్తమ శుద్ధి గలిగి
చెలగు వేళను గురుమాపు చీరతోడ
సరసరుచిరాన్న భోజనోత్తరమునందు

కమ్మల కత్తి ఎప్పటికి ఆమె చేతిలో ఉండాలి. లేదా నడుములో పెట్టుకోవాలి. ఆమెను కూర్చొచెట్టిన గుడిసెకి ముందు గడప దగ్గర చీపురు కట్ట బూడిదతో గుడిసె చుట్టూ రక్షణ గీస్తారు.

గూడెంలోని స్త్రీలు తలా ఓ కొబ్బెరి కుడక బెల్లం చొప్పున తెచ్చి ఇస్తారు. కూడక బెల్లాన్ని కుడక బెల్లాన్ని ఆడపిల్లకి ఇవ్వటం ద్వారా సత్తువ, శరీరము నునుపు వస్తుందని నమ్ముతారు. కూర్చున్న 7వ రోజు లేదా 9వ రోజు లేదా 11 వ రోజున లేపి కుండల్లో కలుపుతారు.

చద్ది గంజిని వేగిచేసి, అందులో కొంచెం ఉప్పు కలిపి, కొంత అన్నం వేసి కలిపి ఆమె దోసిల్లో 3 సార్లు పోసి తాగిస్తారు. ఆమెతో నీళ్ళ కుండను ముట్టిస్తారు. దీనినే కుండల్లో కలవటం అంటారు. దీనితో రజస్వల శుద్ధి అయి, యథాపూర్వకంగా ఆమె పనిపాటల్లో పాల్గొంటుంది. రుతిమతి కాలాన్ని ఈ కాలంలో అంటుగా భావించరు.

పెద్దమనిషి లేపిన తర్వాత తాను కూర్చున బెట్టిన గుడిసెను ఆమెకు పరిచిన చాపను, కప్పుకున్న బొంత దుప్పటిని కూడా తీసుకెళ్ళి దూరంగా పారవేస్తారు. ఇవన్నీ పారవేస్తే భూతప్రేత పిశాచాల కీడు ఉండదని నమ్ముతారు. పొడపోతుల వారిలో బాల్యవివాహాలు ఎక్కువ వివాహం జరిగాక కూడా పెద్ద మనిషి అయ్యేంతవరకు అమ్మాయి తల్లి గారింట్లో ఉంటుంది. అధికారికంగా పెళ్ళైన తర్వాత పెద్దమనిషి అయినట్లయితే ఆమె అత్తమామలు వచ్చి వియ్యంకులకు, కుల పెద్దలకు విందును ఇస్తారు. కాటుక, కస్తూరి తిలకం దిద్దారు. నాల్గు దిక్కులు మాణిక్యపు దీపాలు వెలుగుతుండగా చుట్టూ పులబంతులు కట్టారు. సువ్వి పాటలు పాడుతూ చిమ్మిలి దంచి బంగారు పళ్లెంలో చిమ్మిలి ఉండల్ని కౌసల్య పంచి పెట్టింది. మూడవ దినం సమర్త వేడుకల్ని చేసి నాల్గవ దినం సీతకు స్నాన మాచరింపజేసి పసుపు నూనె పంచి, సీతను అలంకరించి సీతారాముల శోభనం చేశారు.[32]

32. స్త్రీల రామాయణపు పాటలు (పుట. 92-94)

సమర్త ఆచారాలు ప్రపంచమంతటా వేర్వేరు జాతుల్లో ఒక్కో విధంగా నిర్వహించటం జరుగుతుంది. కొన్ని అటవిక తెగలలో మగవాడికి నూనూగు మీసాలు నూత్న యౌవనం వస్తే పెద్దమనిషి అయినట్లు లెక్క, వారికి కత్తి, విల్లంబులు మొదలైనవి ఇస్తారు.[33]

వివిధ తెగలలో కొంతమేర ఈ ఆచారాలు పాటిస్తున్నారు. మరికొన్ని తెగలలో లంబాడీ,దక్కలి వంటి వారిలో సమర్త వంటి ఆచారాలను పాటించరని తెలుస్తుంది. సమర్త అయిన అమ్మాయి మామూలుగానే తిరుగుతూ ఉంటుంది.

పోడపోతుల వారిలో ఆడపిల్ల సమర్త అయినది అనే విషయం తెలిస్తే వారు పూర్వం సంచార జీవనం వల్ల తమ గుడిసె ప్రక్కనే మరో గుడిసె వేస్తారు. స్త్రీలు అమ్మాయిని ప్రత్యేకంగా చేసిన గుడిసెలో కూర్చొబెడ్తారు. జానపద సాహిత్యంలో సమర్త ప్రస్తావన పరిశీలిస్తే, నిజానికి ఆచారాలు అన్నింటికి మూలం జానపదం ఈ ఆచారాలు జానపదుల నుండే ప్రారంభమైతాయి. జానపద సాహిత్యంలో సీత సమర్త అయిన సందర్భంలో ఆచార వ్యవహారాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. సీత సమర్త గేయంలో సీత జనకుని ఇంటి నుంచి అయోధ్యకు వచ్చిన తరువాత సమర్త అయినది. ఈ విషయం తెలిసి కౌసల్య వచ్చి కోడలిని చీర చూపుమని అడిగింది.

కోమలి భుజియించిలేచి తాబూలమ్ములు చేయుసూ !
కూడియాడగ నోక చేడియ గని రామచంద్రా !
అచ్యుతుల సీత సమర్త అడియున్నదె రామచంద్రా !
ఆత్తయు విని కౌసల్య తత్తరించికదువచ్చి !
కడు వేడ్కను కౌసల్య ఘనముగ విప్రులంబిలచి !
తగు గద్దెలు బెట్టించి తాంబూలమిచ్చినె రామచంద్రా !

సీత సిగ్గుతో శిరసటువంటి ఇటు కొద్దిగా చీరను చూపింది. కౌసల్య సంతోషించి విప్రులను పిలిచి పంచాంగం చెప్పమని అడుగుతుంది. హస్త నక్షత్రం , పంచమి, సోమవారం, శుభముహూర్తం కాబట్టి ఈమె పరమ పతివ్రత అవుతుంది. పుత్రులను కని రాణి అయి రాజ్యాన్ని పాలిస్తుంది అని విప్రులు తెలియజేస్తారు. తర్వాత కౌసల్య పేరంటాళ్లను పిలిపించి సీతకు పసుపు రుద్ది బంగారు పట్టుచీర కట్టించారు. చంద్రకాని రవిక తొడిగి, నీ డెఋంగని చేడియ యిడుమిఱె.[34]

---

33. ఆంధ్రుల జానపద విజ్ఞానం – (పుట. 245)

34. రాధికాసాంత్వనం– (పుట–69)

చుట్టు పక్కాలకు శుభలేఖలు రాసి పంపటానికి మామగారికి ఈ వార్త చెవిన వేయండి. దినశుద్ధి లగ్నం చెప్పటానికి గర్గుని పిలిపించండి. కలికి లత కూనవంటి ఇళ పుష్పవతి అయింది. సాంబ్రాణి, మధుర మదువు, మంచి ఖర్జూరాలను తెప్పించండి. అని రాధ పర్యవేక్షించగా వనితలు ఎవరి పనులు వారు చేశారు అంటు ఉన్నవాళ్ళను. మాత్రమే తాకటానికి రాధ ఇళను రత్నాల పీట మీద కూర్చొబెట్టింది. బ్రాహ్మణ ముత్తైదువుల చేత పాటలు పాడించింది. ఇళ విరిమేనుకు నలుగుపెట్టింది. తడి ఒత్తి, కురులార్చి జడవేసింది, మెరుగైన పావడాను, దాని మీద చెంగావి కోకను కట్టించింది. రవికె తొడిగొంచింది. సొమ్ములు అలకరించింది.

ఒక వైపు భేరి మోగుచుండగా రాధ ఇళను ఒడి బ్రాలు కట్టి బంధుమిత్రులకు కుంకుమ, కర్పూరం, కస్తూరి కుసుమాలు ఇచ్చింది. తర్వాత ఇళను తన పడకింటి లోపలికి మొల్ల పూల పాన్పు మీద పడుకోబెట్టి, దగ్గరలో వేమకొమ్మలు బెత్తం ఉంచి జాగరం చేయటానికి స్త్రీలను నియమించింది. మాంత్రికుల్ని పిలిపించింది. ఇంటి చూట్టూ యంత్ర తంత్రాలను చేయించింది. దారి భూతాలు చొరబడకుండా బూడిదను చల్లించింది. మరుసటి రోజు పిట్టు పెట్టింది. (సమర్త అయిన వాళ్ళకు బలం ఇవ్వటానికి బెల్లం, జొన్న రవ్వను కలిపి ఇచ్చేది) 5వరోజున తరుణులందరికి పసుపు నూనె ఇచ్చింది.

ఇళను పెండ్లరుస ఆ తరుణుందరు సంపెంగ నూనె అంటి ఇళను స్నానం చేయించారు. తర్వాత ఇంతులతో కూడి రాధ ఇళలను ఆలంకరణ చేసింది. ఒక భామ సుగంధ ధూపంలో ఇళకూరులను ఆర్చింది. ఒక భామ ఆమెకి జడ వేసింది. మరోక కలిసి కస్తూరి తిలకం దిద్దింది. ఒక కొంత మేను మీద బుక్కా చిలికింది. ఒక అతివ కెంపు పట్టు పావడాలను కీలించింది. ఒక బోటిరైక ముడిపెట్టింది. ఒక చెలువ బంగారు కోక కట్టించింది. ఒక భామమణి భూషించింది. ఒక తరుణి నిలువుటద్ధం చూపెట్టింది. ఒక రమణి మేనుకు గంధం పూసింది. ఒక పడతి ఆగరు ధూపం వేసింది. ఆ తర్వాత అదే రోజున అనసూయని పేరంటాళ్ళు ఇళా మాధవులను శోభనం చేశాయి.

తరుణి యొక్కతె నిల్వుటద్దంబు జూపె
రమణి యొక్కలె మేన గంధము నలందె
బడతి యొక్కతె యగురుధూపంబు వై చె
జేడియకు నట్లు రాధ కై సేయువేళ. [35] (78)

ఈ విధంగా ముద్దుపళని రాధికా సాంత్వనంలో సమర్త యొక్క సంపూర్ణమైన ఆచారాలు కన్పిసున్నాయి.

35. రాధికాసాంత్వనం (పుట. 28)

## పొడపోతుల సమర్త ఆచారాలు :-

అశ్రిత వ్యవస్థలో ప్రధానంగా యాచన ద్వారా జీవనాన్ని సాగిస్తున్నారు. పొడపోతుల వారు పూర్వం ఎక్కువగా సంచారజీవనం చేస్తూ తమకు హక్కుగా ఉన్న గ్రామాలలో కొన్ని రోజుల పాటు నివసించేవారు. ఈ విధమైన సంచార జీవనం వల్ల వారిలో ఆడపిల్ల సమర్త అయినది అనే విషయం తెలిస్తే వారు నివసించే తమ గుడిసె ప్రక్కనే మరో గుడిసె వేయించేవారు. స్త్రీలు అమ్మాయిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గుడిసెలో కూర్చొబెడతారు. ఆమెకు గుడిసెలో కూర్చొబెట్టిన తర్వాత, గుడిసె ముందు గనుప దగ్గర చీపురు కట్ట బూడిదతో గుడిసె చుట్టూ రక్షణ గా పోస్తారు. గూడెంలోని స్త్రీలందరూ తల ఒక కొబ్బరి కూడుక, బెల్లం చొప్పున సమర్త కి తెచ్చి ఇస్తారు. కూడక బెల్లాన్ని ఆడ పిల్లకి ఇవ్వటం ద్వారా సత్తువ, శరీరపు నునుపు వస్తుందని నమ్ముతారు. సమర్త అయిన 7వ రోజు 9/11 వ రోజున చద్ది (సద్ది) గంజి ని వేడి చేసి, అందులో కొంచెం ఉప్పు కలిపి కొంత అన్నం వేసి కలిపి ఆమె దోసిళ్లతో 3 సార్లు పోసి తాగిస్తారు. ఆమెతో నీళ్ళ కుండను తాకిస్తారు. దీనినే వారు కుండల్లో కలపటం అంటారు. దీని తర్వాత ఆమె శుద్ధి అయి, ఇంతకు ముందు లాగ పనిలో పాల్గొంటుంది. అయితే కొన్ని కులాల్లో పెద్దమనిషి అయిన అంటుగా భావిస్తారు. ఆమెని (సమర్త) 9వ రోజు వరకు కూర్చొబెట్టి శు ద్ధి అయిన తర్వాతనే ఆమెకి మిగతా పనులలో పాల్గొనటానికి అవకాశం ఉంటుంది. పొడపోతుల వారిలో సమర్త అయిన కాలాన్ని అంటుగా భావించరు. పెద్దమనిషిని లేపిన తర్వాత తాను కూర్చొబెట్టిన గుడిసెను ఆమెకు పరిచిన చాపను, కప్పుకున్న దుప్పటిని లేదా బొంతను దూరంగా పారేస్తారు. ఈ నియమాన్ని పాటించటం వల్ల కీడు కలిగించే శక్తుల నుండి ఇబ్బంది ఉండదని నమ్ముతారు. బాల్య వివాహాలు పొడపోతుల వారిలో ఎక్కువగా పూర్వం జరిపించారు. సమర్త అయ్యేంత వరకు అమ్మాయిని తల్లి గారింట్లోనే ఉంచుతారు. సమర్త అయిన తర్వాత అమ్మాయి వాళ్ల అత్త మామలు వచ్చిన తమ చుట్టాలకు, గూడెంలోని కుల పెద్దలకు, భోజనం, మందు పోయ్యటం వంటివి చేస్తారు. తర్వాత అమ్మాయిని అత్తగారింటికి తీసుకొని వెళ్తారు. అప్పటి వరకు పెళ్లైన సమర్త కాలం పూరైన అంతవరకు తల్లి గారింట్లోనే ఉంచుతారు.

ఇదంతా పూర్వం వారి ఆర్థిక పరిస్థితులను బట్టి ఆచారాలను నిర్వహించేవారు. ప్రస్తుతం ఆర్థికంగా వెసులుబాటు ఉన్న వారు స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని, తమ చుట్టాలను పిలుపించుకొని సమర్త శుద్దిని ఘనంగా చేస్తున్నారు. ఈ ఆచారాలు ఇప్పటికి కొన్ని ప్రాంతాలలో కొనసాగిస్తున్నారు.

ప్రసూతి, సమర్త ఆచార వ్యవహారాల్లో గ్రామాల్లో ఒకరినొకరు సహాయం అందిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పొడపొతుల వారిలో కూడా ఆ గూడెంలోని అందరూ సహకరించుకుంటూ కార్యక్రమాలు చేస్తారు. వీరు పరస్పర సహకారం, ఆధ్యాత్మిక ఆలోచన, ఆరోగ్యసూత్రాలు వీరు ఆచరించే సంద్రాయాలలో కన్పిస్తుంది. మిగతా కులాల వారిలో కూడా ఈ రకమైన ఆరోగ్య సూత్రాలు ఉన్నాయి. పొడపోతుల వారు పలుగు రాళ్ళను లింగాలుగా భావించటం శైవ సంద్రాయాన్ని సూచన చేస్తుంది. ధూపదీప నైవేద్యాలు పెట్టడం. భూమాతని పూజించటం వంటివి ఆధ్యాత్మిక (భక్తిపర) మైనవి కన్పిస్తున్నాయి.

రోగ క్రిములను నశింపజేసే గుణం కలిగిన వేపాకులు, ఎల్లిపాయలు కలిగిన దండ కట్టడం, మంగళసూత్రానికి కట్టడం వంటివి రోగక్రిములను నశింపజేసి ఆరోగ్యంగా ఉండటానికి ఉపయోగపడుతాయని నమ్ముతారు. అంటువ్యాదులు రాకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుతారు. ఆధునిక సమాజానికి అలవాటు పడని ఆటవికులలో నేటికి ఆయుర్వేదం వంటివి ఉపయోగించటం వలన ప్రసూతి సందర్భాలలో ప్రాణాలకు ప్రమాదకరంగా ఉంటుంది. అయిన వీరు గూడెంలో ఒకరికొకరు సహకరించుకొని కార్యక్రమాలు జరుపుకుంటుంది.

సమర్త ఆచార విషయాలలో సమర్త అయిన అమ్మాయి ఒక నూతన వ్యవస్థలోకి అడుగు పెడుతుంది. శారీరపరమైన, మానసిక పరమైన ఎదుగుదల ఆమెలో కన్పిస్తుంది. అమ్మాయి తన ముందు జరగపోయే ప్రతి పరిస్థితికి ఇప్పుడే సిద్ధమవుతుంది. సమర్త కాలంలో శరీరంలో జరిగే మార్పులకు ఆందోళన ఇబ్బంది. పడకుండా వేరుగా ఉంచటానికి ఉపయోగపడుతుంది. బలమైన ఆహారాన్ని తీసుకోవటం వలన ఆమెలో ఆత్మవిశ్వాసం ఎర్పడుతుంది. సమర్త అయిన కాలంలో మంత్రించిన వేపమండలు, బెత్తం, కొడవలి, బూడిదతో రక్ష రేఖ వలన బయటి శక్తులకు దూరంగా ఉంటుందని నమ్ముతారు. కూలాచారాలను అనుసరిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తారు. నేటికి అయ్యగారి వద్దకి వెళ్లి సమర్త అయిన కాలాన్ని, తిరిగి శుద్ధి అయ్యే కాలాన్ని చూడమని సంప్రదిస్తారు. దోషం ఉంటే ఇష్టదైవాలను వారిచేత పూజింపజేస్తాడు.

నేడు సమర్త అయిందని సంతోషంతో తల్లి దండ్రులు వారి స్థోమతను బట్టి విందును ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం పుష్పలంకరణ మహోత్సవము, పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం అనే పేర్లతో వారు సంతోషంగా కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. [36]

---

36. తూర్పాటి సాయమ్మ – డిండి

## 4.3. నిశ్చితార్ధం : – (పూలుపండ్లు పెట్టుకోవటం)

స్త్రీ, పురుషులను వధువు, వరుడిలుగా నిర్ణయం అయ్యే కార్యక్రమం వివాహం లాగే నిశ్చితార్థం అమ్మాయిని ఇచ్చే వారింట్లో జరిగేది. అబ్బాయి వాళ్ళు అమ్మాయిని ఇష్టపడి వారి బంధువుల మధ్య వివాహం నిర్ణయించుకొనే ముందు పూలు పండ్లను ఒకరినొకరు ఇచ్చుకుంటారు. దీనినే "ఎంగేజ్‌మెంట్, నిశ్చితార్థం, తాంబూలాలు" అనే పేర్లతో నేడు పిలుస్తున్నారు.

జానపదులలో వరసేవ వివాహలు ఎక్కువగా ఉంటాయి. అందుకు అబ్బాయి అమ్మాయి వాళ్ళ తల్లిదండ్రులకు సేవ చేయాల్సి ఉంటంది. పొడపోతుల వారు నిశ్చితార్థాన్ని **ఇడెం బెట్టడం, పిల్లను చూడటం లేదా పిల్లని అడగటం** అంటారు. పొడపోతుల వారిలో పుట్టిన అపుడే పేరు పెడ్తారు. పుట్టిన బిడ్డను కొంగులో కొని నా కొడుకును లేదా కూతురును చేసుకుంటానని చెబుతుంది. వారు పెరిగి పెద్దైన తర్వాత ముందు అనుకున్న విధంగానే వివాహన్ని జరుపుతారు. అయితే వీరు సంబంధాలు వేటకు వెళ్లిన సందర్భంలోనో, సంబంధాలు నిశ్చయించుకుంటారు. ముఖ్యంగా సంచార జీవనం గడపటం వల్ల వాళ్ళు పిల్లలు నాలుగైదు ఏళ్ళ వయస్సులోనే మాట ఇచ్చుకుంటారు. పిల్లలు పెద్దవారు అయిన తర్వాత వారు ఎక్కడవున్న కుల పెద్దలను పంపి వారి సమక్షంలో వివాహం జరుపుతారు. కొన్ని సందర్భాలలో వీరు అమ్మాయి వాళ్ళ తల్లిదండ్రులను కల్లు దుకాణానికి తీసుకెళ్ళి వారికి కల్లు తాగిపించి మీ ఆడపిల్లని మా పిల్లగా అనిపించుకునేలా మాట్లాడుకుంటారు. ఈ రకమైన సంప్రదాయం నేటికి కొనసాగుతుంది.

### పుల్లవిరుపు :-

అమ్మాయిని ముందు అనుకున్నట్లు వివాహం చేసుకోవటం ఇష్టం లేకపోతే కుల పెద్దల ముందు అబ్బాయి వారు చిన్నప్పుడు మీ పిల్లను చేసుకుందామని అనుకున్నాం. కాని ఇప్పుడు వివాహం చేసుకోవటం ఇష్టం లేదని పెద్దలకు చేప్తారు. ఇదే సమయంలో ఒక పుల్లని తీసుకొని విరిచేస్తారు. దీనితో అమ్మాయి గాని, అబ్బాయి గాని వేరే వాళ్ళని వివాహం చేసుకోవటానికి అనుమతి ఉంటుంది.

నిశ్చితార్థం రోజున వధువుకు కొత్త బట్టలు పెట్టటం లాంటివి ఏది ఉండదు. వరుని తండ్రి చుట్టాలను కులస్థుల్ని అందర్ని కల్లు దుకాణానికి పిలుచుకెళ్లి కులాచారం ప్రకారం అడిగినంత కల్లు, సారా, గుడ్లు, మాంసం ఏర్పాటు చేసి చుట్టాలకు ఏం కావాలో అన్నింటిని సమకూర్చి అమ్మాయి పిల్ల దండ్రుల్ని వరుని పక్షం జాగ్రత్తగా వెళ్ళటంతో పూలు పండ్లు కార్యక్రమం ముగుస్తుంది.[37]

## 4.4. వివాహా ఆచారాలు :-

మానవుని జీవితంలో అత్యంత ముఖ్యమైన కార్యక్రమము వివాహం. సమాజంలో ఇద్దరు వ్యక్తుల మధ్య హక్కులు, బాధ్యతలను ఏర్పరిచేది వివాహం. రెండు కుటుంబాల మధ్య ఆర్థిక స్థితిగతులు వారి ఇష్టాలు, అలవాట్లు అన్ని అంశాలను తెలుసుకొని నూతన జీవితంలో అడుగుపెట్టేది.

37. చిత్తారి రామలింగయ్య – డిండి

చతుర్విధ పురుషార్థాల సాధన (ధర్మార్థ కామ మోక్షాలు) కు పెద్దలు ఏర్పాటు చేసే బంధం. వివాహనికి **కళ్యాణం, పెళ్ళి, పరిణయం, ఆంగ్లంలో మ్యారేజ్** అనే పేర్లు నేడు ఉపయోగిస్తున్నారు. వివాహ బంధం ద్వారా ఇద్దరు వ్యక్తులు (స్త్రీ, పురుషులు) ద్వారా ఒక నూతన కుటుంబం ఏర్పరచబడుతుంది. ధర్మశాస్త్రకారులు పూర్వం వివరించి ఏర్పరచిన అష్టవిధ వివాహదశల్లో వాటి పరిణామ క్రమాలు, అలాగే వివాహం జరిగిన పద్ధతులు కన్పిస్తాయి. అష్టవిధ వివాహాలు పైశాచి, అర్ష, అసుర, రాక్షస, గాంధర్వ, బ్రహ్మ, దైవ, పాజ్రాపత్య ఈ వివాహాల్లో పూర్వం మరియు నేడు జరుగుతున్న వివాహాలు అవసరాన్ని, స్థాయిని బట్టి ఆచారాలుగా సాగిస్తున్నారు. ఈ విధంగా ఏర్పడిన వివాహ సంస్కృతి ద్వారా స్త్రీ పురుషునికి భార్య, ధర్మపత్నిగా, పురుషుడు స్త్రీకి భర్త, రక్షకుడిగా కుటుంబాన్ని నడిపించే వ్యక్తిగా ముందుకు సాగుతాడు. శిష్ట సాహిత్యంలోని వివాహ ఆచారాలను పరిశీస్తే,

వివాహ ఆచారాలను మొదటగా వివరించినది తిక్కన తన విరాట పర్వంలో ఉత్తరాభిమన్యు –లు వివాహం జరిగిన విధానాన్ని తెలిపాడు. వధూవరుల్ని తెరవద్ద నిలపటం, తెర ఎత్తటం, తలంబ్రాలు పోసుకోవటం, అలాగే వివాహ కానుకల్ని ఇవ్వటాన్ని వర్ణించాడు. [38]

శ్రీ కృష్ణదేవరాయలు గోదాదేవి శ్రీ రంగనాథుల వివాహాన్ని ఆముక్త మాల్యదలో వివరించాడు. వధూవరులను జలక (స్నానం) మార్చటం, మధుపర్కం ఇవ్వటం, కన్యదానం, తలంబ్రాలు, తాళిబొట్టు, కంకధారణ, సప్తపది, అరుంధతీ దర్శనం వంటి ఆచారాల్ని వివరణ చేశారు. [39]

వివాహం జరిగే సమయంలో చేసే ప్రతి కార్యక్రమాన్ని ప్రాచీన కవులు పార్వతీపరిణయం, కళాపూర్ణోదయం, చంద్రగద చరిత్ర, మన్నారు దాస విలాసం, ముక్తి కాంతాపరిణయం, అనే కావ్యాల్లో అలాగే విక్రమార్క చరిత్రలో జక్కన వివాహ మహోత్సవ వర్ణన చేశాడు. [40]

జానపద సాహిత్యంలో వివాహ ఆచారాలను పరిశీలిస్తే,

జానపదులలో చేసే ప్రతి ఆచారానికి తమకంటూ ఒక ప్రత్యేక పాటలను పాడుతుంటారు. గ్రామాలలో వివాహానికి సంబధించిన పాటలు అనేకంగా పాడుతారు. నలుగు పెట్టినపుడు, వధువరులు ఇంట్లోకి వచ్చే వరకు పాటలు సందర్భానుసారంగా పాడుతూ ఉంటారు. అష్టాదశ వివాహాలలో పైశాచ, రాక్షస, అసుర, గాంధర్వ వివాహాలు వీళ్ళలో కన్పిస్తాయి. అమ్మాయి తల్లి దండ్రులకు కట్నం ఇచ్చిగాని, తమ వద్ద ఉండే పశుసంపదలో కన్యాశుల్కం అనేది ప్రధానంగా ఉంది. దీనినే ఓలి అంటారు. ఈ ఓలి ప్రాచీన కాలం నుండి అన్ని కులాల్లో ఈ ఆచారం నేటికి కొనసాగుతూ ఉంది. ఓలి నేటికి వారి ఆర్థిక స్థితిని తీసుకోవటం వంటివి జరుగుతుంది.

---

38. విరాట పర్వం పంచమాశ్వాసం (389–403)

39. అమూక్త మాల్యద, సప్తమాశ్వాసం – (పుట. 54–71)

40. తెలుగు జానపద సాహిత్యం – (పుట. 239)

**మా కులంబున ఓలి మాడలు కలవు** అని బాలచంద్రుదు అన్నట్లు పల్నాటి చరిత్రలో ఉంది. వెలమలలో ఆ రోజు ఓలి ఆచారం ఉన్నట్లు దీని వల్ల తెలుస్తున్నది.[41]

చాలా తెగలలో ఓలి అనేది పూర్వం సర్వసాధారణంగా 9 రూ॥లు నుండి 25 రూ॥ లు వరకు ఉండేది. నేడు ఒక్కొక్కరి ఆర్థిక స్థోమతను బట్టి లక్షల రూపాయాలు పైగా తీసుకుంటూ వివాహా ఆచారాల్ని సాగిస్తున్నారు. సీతారామ కళ్యాణం పాటలో వల్లీయులు ఓలిని సుగుమంచి అని పేర్కొనట్లు దొణప్ప గారు తెలిపారు.[42]

ఆటవిక తెగలలో మరియు నాగరిక సమాజంలో పునర్వివాహము విడాకులు అనేవి జరుగుతూనే ఉన్నాయి. మేనరిక వివాహలు అన్ని కులాల్లోనూ జరుగుతూనే ఉన్నాయి. అక్క కూతురుని కూడా వివాహము చేకునే సంప్రదాయం కొనసాగుతుంది. వీళ్ళలో గోత్రం ఉండదు. ఇంటి పేరు మాత్రమే ఉంటుంది. ఒకే ఇంటి పేరు వున్న వాళ్ళ వివాహం చేసుకోరు. సంచార జీవనం గడిపే వారిలో బహుభార్యత్వం కూడా ఉంటుంది. లంబాడీ తెగకి సంబంధించిన వారిలో అన్న చనిపోతే అన్న భార్యని తమ్ముడు చేసుకునే సంప్రదాయం ఉంటుంది.[43]

## పొడపోతుల వారిలో వివాహ ఆచారాలు :-

పొడపోతుల వారు పూర్వం వీరు సంచార జీవనం గడిపే వారు. కావున వీరు గుడిసెలను ఏర్పాటు చేసుకునేవారు. వివాహా ఆచారానికి ముందు ఎవరైతే ముందుగా ఇడెం పెట్టుకున్న వారు వివాహం చేయాలని నిశ్చయించుకుంటారు. దీనితో (నిశ్చితార్థం) కుల పెద్దలను పిలిచి కార్యక్రమాల్ని నిర్ణయిస్తారు. ఎవరైతే అమ్మాయిని ఇస్తున్నారో వారికి పెళ్లికి ముందు వరుడు సేవ చేయాల్సి ఉంటుంది. వివాహానంతరం వరుడి నిర్ణయాలే కుటుంబ నిర్ణయంగా ఉంటుంది. నిశ్చితార్థం అనంతరం వివాహానికి ముందు వరుడి పక్షం వాళ్ళు కుల పెద్దలతో వధువు ఇంటి దగ్గరకు వస్తారు. వారు వరుడు వధువుకి వివాహం తర్వాత ఉండాల్సిన జాగ్రత్తలను వివరిస్తారు.

వివాహనికి ముందు ఇవ్వాల్సిన ఓలి కులం బొట్టు, వివిధ ఆచారాలను మాటలను ఒప్పించటం జరుగుతుంది. తర్వాత వరుడి ఇంటికి వచ్చే వధువుని చూసుకోవాల్సి జాగ్రత్తలను కుటుంబ సభ్యులకు వివరిస్తారు.

### ఓలి :-

వరుడు వధువుకి ఇచ్చే కట్న కానుకలని ఓలి అంటారు. పోడపోతుల వారిలో కన్పించే ప్రధాన ఆచారం వరుని తల్లిదండ్రులు చిన్న పళ్ళెంలో పసుపు, కుంకుమ, ఆకులు, వక్కలు పెట్టుకొని వారి కుల పెద్దను వెంట తీసుకొని వధువును ఇచ్చే వారి కుటుంబం వద్దకి వెళ్తారు. ఈ విధంగా వరుడి పక్షం వాళ్ళు ఓలిని ఇచ్చే క్రమంలో ఒక ప్రత్యేక నియమాన్ని అనుసరిస్తారు.

41. ఆంధ్రుల సాంఘీక చరిత్ర కాకతీయ యుగం – (పుట. 49)
42. జానపద కళాసంపద – (పుట. 71)
43. తెలుగు విజ్ఞానం సర్వస్వం, సంపుటి – 10– (పుట. 621)

9–వట్టి కుడుకలు, 9–ఆకులు, 9–ఒక్కలు, వధువును ఇచ్చేవారికి బోట్టుపెట్టి ఇస్తారు. అలాగే 11–పోకలు, 9–రూపాయలు కుడా ఇస్తారు. ఈ ఓలి నేడు ఆర్ధికంగా వెసులుబాటు ఉన్నవాళ్ళు 1000 నుండి పైకి వారి స్థోమతను బట్టి ఇస్తున్నారు.

## కులాచారం :-

ఓలి కట్టిన తరువాత వధువు వరుల్ని ఎవరింటి దగ్గర వాళ్ళని పసుపు రాసి స్నానం చేయించి వారికి అందుబాటులో ఉన్న బట్టలు వేసి కూర్చొబెడతారు. వీరిలో పెళ్ళికి వంటలు చేసి భోజనాలు పెట్టే పద్ధతి లేదు. ఒక వేళ భోజనాలు పెట్టిన వరుడు, వధువు కుటుంబ సభ్యులు చేరి సగం భరిస్తారు. వధువును ఇంటి ముందు కుల పెద్దల సహకారంతో వారు నివసించే గూడెంలో ఉన్నవారు. వడ్లు అయిన, బియ్యం అయిన వారి ఇంటి ముందు పోస్తారు. గ్రామంలోని వారంతా కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి కొలత చొప్పున వారి ఇంటి ముందు పోస్తారు. వడ్లు అయితే పిల్లలకు షేరు, పెద్దలకు షేరు చొప్పున పోస్తారు. అలాగే బియ్యం అయితే పిల్లలకు పావు, పెద్దలకు షేరు చొప్పున తలా ఒక్కరికి పోస్తారు. ఇలా ఆ గూడెంలో ఉండే ప్రతి ఒక్కరికి సరిపోయెలా కుల పెద్దలు సరి చూసుకుంటారు.

అలాగే వరుని కుటుంబం నుండి ఇచ్చే డబ్బుతో మూడు షేర్ల వరకు పప్పు, చింతపండు, మొదలైన సామాగ్రితో పెద్ద పొయ్యి చేసి పప్పు చారు చేస్తారు. వాటినే “గాలి పొయ్యిలు” అంటారు. ఈ పప్పు చారుని కులస్థులందరికి ఒక వెదురు కట్టి ఒక టెంకాయ పచ్చని తీసుకొని వాటికి చిన్న రంధ్రం పెట్టి డొకాయని తయారు చేస్తారు. ఆ డొకాయతో ఆ గూడెంలోని వారందరికి మనిషికి ఒక్కటి చొప్పున కుటుంబంలో ఎంత మంది ఉంటే, ఒక భాగం చొప్పున పోస్తారు. అలాగే గర్భిణీ స్త్రీలకు రెండు సార్లు డొకాయతో పోస్తారు. శైవ సంప్రదాయం మూలంగా వీరు మాంసాహరాలకు దూరంగా ఉండేవారు. కాని నేడు ఈ సంప్రదాయం కొంత వరకు ఉన్న మాంసాహారాన్ని విందులో ఉపయోగిస్తున్నారు. ఈ విధంగా వివాహ కార్యక్రమాల్ని వారి కుల పెద్ద సమక్షంలో వివాహం జరిపించి, వివాహన్ని ముగిస్తారు. వివాహంలో ఎక్కువ భాగం వరుడు నుండే వివాహ ఖర్చులన్నీ ఎక్కువ భాగం భరిస్తాడు. వచ్చిన బంధువులకు 3 సార్ల చొప్పున ఆహారాన్ని పెట్టించాలి.

## విడాకులు : –

పొడపోతుల వారు విడాకులు విషయంలో ప్రత్యేకంగా నిర్వహిస్తారు. భార్యభర్తల ఇరు పక్షాల సమక్షంలో కుల పెద్దలు తప్పులని చూసి తీర్పు ఇస్తారు. అబ్బాయి వైపు తప్పు ఉంటే వివాహ సమయంలో ఓలి రూపంలో 9 గం॥లు కలిపి 18 రూ॥లను ఇచ్చే విధంగా తీర్పు ఇస్తారు. అమ్మాయి వైపు తప్పు ఉంటే విచారించి అబ్బాయి వారికి పైసలు కట్టించే వారు. పూర్వం అయితే నేటి పరిస్థితుల్లో కట్టించటం అనేది వారి ఆర్థిక స్థోమతను బట్టి నేడు పైకం కట్టించుకుంటున్నారు. దీని తర్వాత ఇతరులను పెళ్లి చేసుకోవటానికి అనుమతి ఉంటుంది. గూడెలలో పెళ్లి పంచాయితీకి వచ్చిన కుల పెద్దలకి తప్పు చేసిన వారి నుండి ఖర్చులతో వారికి మర్యాదలు చేసేవారు.

మిగతా విషయాలు చూస్తే దొంగతనం జరిగినపుడు అనుమానం వున్న వాళ్ళమీద ఒక ప్రమాణం చేస్తారు. కులపెద్దలకి దొంగతనం జరిగిన వ్యక్తి పైసలలో ఒక గడ్డపార తీసుకొని ఏడు జానల భూమిలో ఏడు జానల గడ్డపారని తీసుకుంటారు. ఐదుబస్తాల పీడకలు పెట్టి నిప్పు అంటిస్తారు. రెండు కొత్త చాటలతో గాలిని ఊపుతూ ఎర్రగా కాల్చాలి. తప్పు చేయని వాళ్ళు ఫలాని వాళ్ళ ఇంట్ల నుండి వెండి కడెం గాని, గుడ్డ పీలిక గాని తీసుకోలేదు. దేవుడా భగవంత అని గడ్డపారని చేతిలో దూస్తారు. ఎవరి చేయి అయితే కాలుతుందో వారు తప్పు చేసినట్లు నిరూపిస్తారు. తప్పు చేయని వాళ్ళకి కాలదు అని నమ్మకం కలిగి వుంటారు. ఇదంతా దేవుని దయ వలన జరిగిందని నమ్ముతారు. తప్పు నిరూపితం అయిన వాళ్ళకి కుల పెద్దలు శిక్ష విధిస్తారు. అయితే నేడు కూడా ఇలాంటి పంచాయితీలు కుల పెద్దలతోనే తీర్పు జరుగుతున్నాయి. వీరికి పోలీస్‌స్టేషన్‌ల కన్న కులపెద్దల తీర్పు చివరిదాగా భావిస్తారు.

## ఇతరుల భార్యను ఆశించినపుడు :-

పెళ్లి అయిన తరువాత వేరొక వివాహితను ముట్టుకున్నపుడు కులపెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహిస్తారు. వివాహిత వేరే వ్యక్తి నన్ను భర్త ఉన్న ఇబ్బంది పెట్టిండు అని చేప్తే, కుల పెద్దల సమక్షంతో తప్పు చేసిన వ్యక్తికి దండగ విధిస్తారు. ఒక వేళ వివాహితది తప్పు ఉంటే కూడా ఆమెకి దండగ విధిస్తారు. ఒక వేళ వివాహితకు వ్యక్తి ఇష్టమైతే ఖచ్చితంగా కులపెద్దల సమక్షంలో వివాహితకు వ్యక్తి ఇష్టమైతే ఖచ్చితంగా కులపెద్దల సమక్షంలో వివాహం జరిపిస్తారు. వారికి విధించిన దండగ ఖచ్చితంగా కట్టాల్సిందే లేకపోతే శిక్షను విధించేవారు. ఈ విధంగా నేటికి కూడా ఈ రకమైన పంచాయితీలు కులపెద్దలు జరుపుతారు.

## వేరే కులం వాళ్ళని వివాహం చేసుకుంటే,

పొడపోతుల వారిలో వేరే కులం వారిని పెళ్ళి చేసుకుంటే కులం నుండి తీసేస్తారు. వారి సంస్కృతి నుండి ఆచారాలలో రానివ్వకుండా కులపెద్దలు తీర్పు ఇస్తారు. నేటికి ఇతర కులాల వారిని చేసుకుంటే కులపరమైన శిక్షలు విధించి కులం నుండి తీసేస్తారు. ఈ విధమైన ఆచారం నేటికి కన్పిస్తుంది.

## కుల పెద్దలకి ఇచ్చే కట్నం (కులం బొట్టు)

వివిధ కులాలలో కులపెద్ద ఉండటం అనేది సాధారణం గానే కనిపిస్తుంది. సంచార జీవనం చేసే వారిలో ఈ కుల పెద్దలు చెప్పిందే వేదంగా ఉంటుంది. వీరు పంచాయితీలలో లేదా గూడెంలోని వారందరికి నాయకుడిగా ఉండి వారిని నడిపిస్తాడు. గిరిజన తెగలు, జంగమ తెగలు మరికొన్ని ఆటవిక తెగలు కులపెద్ద పాలనలో కొనసాగుతున్నాయి. వీరు వివాహాది శుభకార్యాలకు గానీ, ప్రత్యేకంగా కులపెద్దని పిలిచినపుడు వారికి కట్నం రూపంలో కొంత మేరకు ధనాన్ని ఇస్తారు. దీనినే కులంబొట్టు అంటారు. వీరికి కార్యక్రమాల్లో ప్రత్యేక సౌకర్యాలను కల్పించి గౌరవిస్తారు.

## 4.5. కుటుంబ జీవనవిధానం :-

సమాజంలో నివసించే ప్రతి వ్యక్తికి ఒక జీవనవిధానం ఉన్నట్లే పొడపోతుల వారికి కూడా ఒక సంస్కృతి, ఒక ప్రత్యేక జీవన విధానాన్ని కలిగి ఉంది. ప్రాచీనకాలం నుంచి నేటి వరకు పొడపోతుల వారికి వృత్తిని జీవనాధారంగా ఎంచుకున్న, నేడు ఆధునిక పరిజ్ఞాన ప్రభావం, వల్ల ఇతర వృత్తులను కూడా నేర్చుకొని జీవనాన్ని సాగిస్తున్నారు. నా క్షేత్ర పర్యటనలో భాగంగా నల్గొండ జిల్లా పరిధిలోని ప్రాంతాలలోని పొడపోతుల వారిని కలిసాను. వారు మహబూబ్‌నగర్ మరియు కర్నూల్ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలుగా ఇతర రంగాలలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.

## 4.6. మిరాశి హక్కులు :-

ఒక ఆశ్రితుడు దాతకు చేసే నిర్దిష్ట సేవ, ప్రతిగా దాత ఇచ్చే నిర్దిష్ట ప్రతిఫలాన్ని “మిరాశి” అంటారు. ఒక ఆశ్రితుడు ఫలానా వారి ఇల్లు నా మిరాశిలో ఉంది అంటే ఆ ఇంట్లో యాచించి కథాగానం చేసే హక్కు అతనికే ఉంది. ఇదే మిరాశి హక్కు పై దానక్రయ విక్రయాలు చేసుకునే హక్కు ఆశ్రిత గాయకునికి ఉంటుంది.[44]

ఆశ్రిత వ్యవస్థలో ప్రధానంగా ఆశ్రితులుగా ఉన్నవారు యాచన చేసే గ్రామాలు పరిధిని నియమించుకుంటారు. అలా తమకంటూ పరిధిని ఏర్పరచుకొని యాచన చేస్తూ ఆశ్రిత వ్యవస్థలో నేటికి నిలబడి వున్న వారు పొడపోతుల వారు వీరు యాదవులను యాచన చేస్తూ తమ కంటూ కొన్ని నియమాలను ఏర్పరచుకున్నారు. యాదవ రాజులు దేవతల కథాగానం చేసే పొడపోతుల వారికి దాదాపు 40 నుండి 50 గ్రామాల వరకు పరిధిని ఏర్పరచుకుంటారు. వీరికి ఆశ్రిత వ్యవస్థలో కథాగానం చేసి దానం గ్రహించే వ్యాపారం మాత్రం హక్కుతో ఉంటుంది. ఒక్కో కుటుంబానికి కొంత ప్రాంతం కొన్ని గ్రామాలు వారికి సొంత పొలం, సొంత అస్థితో సమానంగా ఉంటుంది. ఒక ఆశ్రితకుల గాయకునికి కొన్ని గ్రామాలలో అతని దాతృకులానికి సంబంధిచిన ఇండ్లు మిరాశి హక్కులో ఉంటే ఆ హక్కు ముందు కూడా అతని వారసులకు కొనసాగుతుంది. ఈ హక్కు ఉన్న ప్రాంతాలలో వృత్తి రీత్యా మరొకరు ప్రవేశించే వీలు లేదు. అలా వృత్తి పరంగా వేరొక వృత్తి గాయకుడు ప్రవేశిస్తే కులపరమైన కఠిన శిక్షలు అమలు చేస్తారు.

నల్గొండ జిల్లా దేవరకొండ ఎల్లారెడ్డి బావికి చెందిన తూర్పాటి శంకరయ్య ప్రసుత్తం దేవరకొండ మండల పరిధిలో నివసిస్తున్నారు. వీరు యాదవకులం వారిని ఆశ్రయించే ఆశ్రిత గాయకుడు ఈయనకు నల్గొండ జిల్లా పరిధిలో 20 గ్రామాలు మరియు ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని గ్రామాలు వీరి ఆధీనంలో ఉన్నాయి. అలాగే తూర్పుటి సంజీవయ్య నల్గొండ జిల్లా వాసి ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లాలో నివాసం ఉంటున్నారు. వీరికి దాదాపు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 40 కి పైగా గ్రామాలు యాచనలో భాగంగా ఉన్నాయి. ఈ విధంగా

44. తెలుగులో కుల పురాణాలు అశ్రిత వ్యవస్థ – (పుట. 36-37)

పొడపోతుల వారు 4 సంవత్సరాలకు ఒకసారి యాచనకు వారు బయలుదేరుతారు. వీరు ప్రస్తుతం స్థిర నివాసం ఉండటం వల్ల, తిరిగి వారి గృహాలకు సంవత్సరం తర్వాత యాచన ముగించుకొని ఇంటికి చేరుతారు. నేడు ఆధునిక ప్రపంచంలో కేవలం వయస్సు పై బడిన వారే యాచన చేస్తున్నారు. వీరితో ఈ యాచన వృత్తి అంతరించేలా పోయెలా వుంది. దీనికి కారణం వారి పిల్లలు ఈ వృత్తికి సంబంధించిన కథాగానాన్ని నేర్చుకోవటానికి ఇష్టపడటం లేదు. ఫలితంగా ఎవరైతే ఈ వృత్తిని చేసుకుంటూ ఉంటున్నారో వారికి తమకు యాచనగా ఉన్న గ్రామాలు ఇతర వృత్తి గాయకునికి అమ్మే హక్కు ఉంటుంది. నేడు వేరే వాళ్ళకి ఇచ్చే సమయంలో యాచనలో వచ్చే కానుకల్ని చేరి సగం తీసుకుంటున్నారు.

పొడపోతుల వృత్తి గాయకునికి కొడుకులు లేకపోతే కుమార్తె భర్తకి హక్కు ఉన్న గ్రామాలు వంశపార్యమైనవిగా సంక్రమిస్తాయి. నేడు చాలా మంది పొడపోతుల వారు వృత్తిని వదిలి వేరే వృత్తులలోనికి వెళ్లటం వలనవీరి వ్యవస్థ శిథిలమవుతుంది. అయినప్పటికి ఇప్పటికి వీరు ఆశ్రిత వ్యవస్థలో మిరాశి హక్కులకు సంబంధించిన అంశాలు ఉదాహారణ పూర్వకమైన ప్రత్యేక్ష పరిస్థితులు క్షేత్ర పరిశోధనలో కన్పించాయి.

## 4.7. చావుతంతు :-

మానవ జీవనంలో పుట్టుక చావు అనేది సహజంగా జరుగుతూనే ఉంటుంది. పంచభూతాల వల్ల ఏర్పడిన శరీరం తిరిగి పంచభూతాల్లోనే కలుస్తుంది. కాబట్టి మరణించటాన్ని పంచత్వం పొందటం అంటారు. ప్రాణవాయువులో కలువగా శరీరం దహనం వల్ల అగ్నిలోనూ,ఖననం వల్ల భూమిల్లోనూ కలిసిపోతుంది. [45]

మనిషి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసినా శరీరం ఆత్మ గుప్తంగా ఉంటుంది. అది గాలిలో తిరుగుతూ ఆ వ్యక్తి నివసించిన పరిసరాల పట్ల పూర్వ జీవితం పట్ల ఆసక్తి చూపుతుందని ప్రాచీన మానవుడి నమ్మకం. పూర్వం నుంచి హిందువులు శ్రాద్ధకర్మలు నిర్వర్తించటానికి కారణం ప్రాచీన మానవుని ఆ విశ్వాసమే. [46]

అయితే ప్రపంచమంతటా అంతిమ కర్మలు విభిన్న పద్ధతులల్లో ఆచరింపబడుతున్నాయి. మన దేశంలో కులమతాను గుణమైన సంప్రదాయ విధానాల్లో ఈ సంస్కారాలు చేయబడుతున్నాయి. షోడశ సంస్కారాల్లో అపరకర్మ చివరిది కాబట్టి తీనినే అంతిమ సంస్కారం అన్నారు. అపరకర్మల్లో ఖననం, దహానం, భద్రపరచుట, కుళ్ల బెట్టుట ముఖ్యమైనవి. ఖననం చేసే పద్ధతి ప్రాచీన కాలం నుంచి కొనసాగుతూ వస్తున్నది. ఇప్పటికి శూద్రకులాల్లో, ఆటవిక అనాగరిక తెగల్లో, వీరశైవుల్లో ఈ పద్ధతే అమలులో ఉంది. క్రైస్తవ, ఇస్లాం మతాలలో ఖననం అనేది తప్పనిసరిగా అనుసరిస్తారు.

---

45. బుడిగె జంగాల భాషాసాహిత్య సాంస్కృతిక అంశాలు – (పుట. 189)

46. తెలుగు జానపద గేయగాథలు – (పుట. 93)

వైదిక ఆర్య సంప్రదాయం ప్రకారం దహన పద్ధతి ప్రారంభించారు. నేటికి అగ్రకులాల్లో ఈ పద్ధతి ఆచారంలో ఉంది. పెళ్లి కాని వారిని మాత్రం ఖననం చేస్తున్నారు. పట్టణీకరణ ప్రభావం ఖననానికి స్థలం దొరకటం లేదు. ఫలితంగా దహనం చేయటమే నేడు వినియోగిస్తున్నారు. టెక్నాలజీ సహాయంతో విద్యుత్ యాంత్రాలను దహనానికి వినియోగిస్తున్నారు.

ప్రాచీన కాలంలో రాజులు, మహనీయులైన వారి చనిపోయిన దేహలను భద్రపరచటం అనే పద్ధతిని వినియోగించారు. చనిపోయిన వారిపై సుగంధ తైలాలు పూసి భద్రపరిచేవారు. మైనం మరియు తదితర లేపనాలు పూసి భద్రపరిచేవారు. ఇలాంటిది ఈజిప్టులోని మమ్మీలు ఈ కోవకు చెందినవే ధశరథుని మరణాంతరం అతని శరీరాన్ని భరతుడు వచ్చే వరకు తైలంలో భాసుని ప్రతిమానాటకం వల్ల తెలుస్తుంది. నేడు ఆధునిక టెక్నాలజీ సహయంతో ప్రముఖులు మరణించినపుడు వాళ్ళ దేహాలను వైద్య సహాయంతో కొన్ని రోజుల వరకు చెడిపోకుండా ఉంచగలుగుతున్నారు. అలాగే చనిపోయిన వారిని కుళ్లబెట్టె పద్ధతి కొన్ని మతాల్లో కన్పిస్తుంది. ఉదాహరణకు పార్శీలు (జొరాస్టిన్లు) చనిపోయిన తర్వాత వాళ్ళ శరీరాలను నీరు, నిప్పు, మన్ను తాకకుండా ఏర్పాటు ఉంచుతారు.[47]

చనిపోయిన వారిని నిలువుగా పడుకోబెట్టడం, బొంద త్రవ్వి పెట్టడం అత్యధిక కులాల్లో ఆచరణలో ఉంది. వీరశైవ మతంలో ఉన్న వారిని మరణించిన సమయంలో కూర్చొబెట్టి ఖననం చేయటం వంటి పద్దతి కొనసాగింది.

**పొడపోతుల వారి చావు తంతు :-**

పూర్వం వీరిలో చనిపోవటానికి కొద్ది రోజుల ముందు వయో వృద్ధులకి ఇష్టమైన ఆహారాన్ని పెట్టేవారు. దూరంగా వున్న బంధువులని పిలిపించే వారు. మరణించిన తర్వాత ఒక పాతిన గుంజకు ఆనించి కూర్చొబెడతారు. తొడల మధ్యన చేతి ఉంచి అందులో విభూతి పండు పెడతారు. నొసట విభూతి రేఖలు పూయటం చేస్తారు. దీపం, అగరవత్తులు వెలిగిస్తారు. చనిపోయిన వారి ఇంటి ముందు పిడకలతో లేదా కట్టెలతో మంట వేస్తారు. చనిపోయిన దేహన్ని చూడటానికి వచ్చిన తర్వాత శవయాత్రకు ఏర్పాటు చేస్తారు. పొడవైన పచ్చి కట్టెలు తీసుకొచ్చి పాడెను (పీట మాదిరిది) తయారు చేస్తారు. శవయాత్రలో భార్య మరణిస్తే భర్త ముందు నడవాలి. పురుషుడు మరణిస్తే అతని పెద్ద కుమారుడు ముందు నడుస్తాడు. మూడు చిన్న వెదురు కట్టెలతో త్రిభుజాకార రూపంలో చేసిన కట్టెలపై కుండలో కూడు వండుతారు. దీనినే "అటిక" అంటారు. అటిక పై భాగంలో అగరబత్తిల గుత్తిని పెట్టి వెనుకకు చూడకుండా ముందు నడిపిస్తారు. ఈ విధంగా నడిపియ్యటాన్ని "తలగోరు/తలకొఅవి పెట్టడం" అంటారు.

---

47. తెలుగు విజ్ఞానం సర్వస్వం, సంపుటి - 10- (పుట. 153)

కొత్త కుండ ఎడమచేతిలో పట్టుకొని బావి దగ్గరకి వెళ్ళి స్నానం చేసి, తడిసిన బట్టలతో నీళ్ళు తెచ్చి మంట మీద వేడి చేస్తారు. బావి దగ్గరకి వెళ్లే ముందు గంట ఊపుతూ, శంఖ ధ్వని చేస్తూ కులపెద్ద సమక్షంలో శవయాత్రను చేస్తారు. సమాధిలో ముఖంపై మట్టి పడకుండా సమాధిని తవ్వుతారు. శివుడు ఎలాగు కూర్చుంటాడో అదే మాదిరిగా కూర్చొబెట్టి ఖననం చేస్తారు. తలను సమాధి దరికి ఒకవైపు గుంతను తవ్వి దాంట్లో పెట్టి శరీరంపై బట్టలు తొలగించి మిగతా కార్యక్రమాలు పూర్తి చేస్తారు.

దినకర్మని వీరు మూడు ఒద్దులలో పూర్తి చేస్తారు. ఈ మూడు ఒద్దులలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులందరూ పక్కకి ఉంటారు. మూడు రోజుల తరువాత కులపెద్దల సమక్షంలో శంఖంలో తీర్థం పోసి వారికి పోస్తారు. మూడు ఒద్దుల దినాన మందుతో కులపెద్దలకు విందు ఏర్పాటు చేస్తారు. దీనితో చనిపోయిన మైల పోయినట్లు, మళ్లీ యధావిధిగా వారు పనులు చేసుకుంటారు.

## 5. ముగింపు :-

చాలా సమాజాలలో ఒక తరంలో ఒక వృత్తిని ఎంచుకుంటే వారి కుటుంబంలోని వారే అదే వృత్తిని జీవనోపాధిగా కొనసాగించటం చేస్తారు. ఆశ్రిత వ్యవస్థలో ఉన్న కులాలు ఈ రకమైన క్రమాన్ని అనుసరించాయి. ఈ విధంగా పొడపోతుల వారిలో ఒకరు వృత్తిని ఎంచుకుంటే, ఆ వృత్తిని కుటుంబంలోని వారు కొనసాగిస్తూ జీవితచక్రాన్ని నడిపిస్తారు. అయితే నేడు సమాజంలో ఏర్పడిన పరిస్థితుల వలన ఈ రకమైన వృత్తిని కొనసాగించటం లేదు. దీనికి కారణాలు అనేకంగా ఉన్నప్పటికి, ప్రధానంగా మానవ మేధస్సుతో అంతరిక్షాన్ని తాకుతూ ఈ భౌగోళిక ప్రపంచాన్నే తనకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఇటువంటి క్రమంలో ఆనాదిగా సాగుతున్న ఈ జీవిత చక్రాన్ని రాబోయే తరాలకి అందించటంలో వెనుకబాటు కనిపిస్తుంది. ఇంకా చలనచిత్ర ప్రభావం టెక్నాలజీ వలన పొడపోతుల వారు ఇంకా మిగతా కులాల వారు సహాజ ప్రదర్శనకి సాహిత్యాన్ని కథలను చెప్పటానికి నోచుకొని కోణం మనకు కన్పిస్తుంది. దీని వలన యాచన వృత్తిని మానేసి మిగతా పనులలో భాగస్వాములైతున్నారు. పొడపోతులవారికి ఆదరణ క్రమంగా కొల్పోవటం వలన వీరి కళ ఆంతరించిపోయే దశలో ఉంది. వీరికి సరియైన ప్రోత్సాహం లభిస్తే వీరి కళ ముందుకు సాగించటానికి అవకాశం ఉంది.

# ఇంటర్వ్యూ

ప్ర. మీ పేరు ?

జ. తూర్పాటి సంజీవయ్య

ప్ర. వయస్సు

జ. 68 సంవత్సరాలు

ప్ర.. ఊరు ?

జ. పూర్వం (ఎల్లారెడ్డిబావి) ప్రస్తుతం చారకొండ

ప్ర. గోత్రం ?

జ. పాలకాయల

ప్ర.ఎప్పటి నుండి పొడపోతుల కళారూపాన్ని ప్రదర్శిస్తున్నారు ?

జ.50 సంవత్సరాల నుండి

ప్ర.. ఎవరి దగ్గర నేర్చుకున్నారు ?

జ.మా నాయన దగ్గర నుండి

ప్ర.ఏ వయస్సులో నేర్చుకున్నారు ?

జ. చిన్నతనం నుండి

ప్ర. ఏ సందర్భంలో ఈ కళారూపాన్ని ప్రదర్శిస్తారు ?

జ. పెద్దమ్మ పండుగ సమయాల్లో మరియ యాదవులు ప్రత్యేకంగా పిలిచిన సందర్భంలో

ప్ర. ఈ కళారూపాన్ని నేర్చుకోవడానికి ఏమైనా నియమాలు ఉన్నాయా ?

జ.అత్యంత భక్తి కలిగి ఉండాలి

ప్ర.మీరు ప్రత్యేకంగా జరుపుకునే పండుగలు ఏవి ?

జ.అందరితో పాటే అన్ని పండుగలు జరుపుకుంటాము, కానీ పెద్దమ్మ దేవత పండుగ ఎక్కువగా చేస్తాము

ప్ర. మీ కుల దైవం ఎవరు ?

జ.. పెద్దమ్మ తల్లి మరియు శివుడు

ప్ర. ఇతర సమయాల్లో ఏం చేస్తుంటారు ?

జ. వ్యవసాయాధార పనులు లేదా బయటి పనులకు వెళ్తాము

ప్ర. మీ జీవనాధారం ఏమిటి ?

జ. ప్రస్తుతం గొర్రెలు, మేకలు కాస్తాను. అప్పుడప్పుడు కళారూపాన్ని ప్రదర్శిస్తాను పండుగ సమయాల్లో

ప్ర. మీ కుటుంబ పరిస్థితులు ఎలా ఉన్నాయి ?

జ. ఈ పని లేక ఏదో ఒక తీరుగా బ్రతుకెల్ల తీస్తున్నాం

ప్ర. మీరు చదువుకున్నారా ? చదివితే ఎంత వరకు చదువుకున్నారు ?

జ. చదువు ఏం లేదు

ప్ర. మీకు ఆస్తులు ఏమైనా ఉన్నాయా ?

జ. లేవు

ప్ర. యాచనకు వెళ్ళినప్పుడు మీతో యాదవులు ఎలా ఉంటారు ?

జ. యాదవులు మమ్మల్ని గౌరవంగా చూసుకుంటారు. వారి దగ్గర ఉన్న దాంట్లో కొంత దానం చేస్తారు

ప్ర. వచ్చే తరానికి ఈ కళారూపం ఏమైనా నేర్పించారా ?

జ. లేదు, నా కొడుకు నేర్చుకోలేదు. ఇది నాతోనే పోయేలా ఉంది

ప్ర. పొడపోతుల కళారూపం గురించి చెప్పండి ?

జ. పెద్దమ్మ తల్లి పండుగ సమయాల్లో మరియు గావుకు వెళ్ళిన సందర్భంలో అత్యంత భక్తి నియమంతో చేస్తాము. యాదవ రాజుల వంశ చరిత్రను చెప్పేటప్పుడు, దేవత కథలు చెప్తుంటే చూడడానికి వచ్చే వాళ్ళు గొప్పగా ఆరాధిస్తూ కథను వింటారు.

# ఉపయుక్త గ్రంథ సూచి


1.కృష్ణకుమారి, నాయిని 2012. తెలుగు జానపద గేయగాథలు. హైదరాబాద్ : తెలుగు అకాడమి.

2.కృష్ణకుమారి, నాయిని. 1974. జానపద గేయాలు–సాంఘిక చరిత్ర.

3. కృష్ణారెడ్డి, చిగిచర్ల. 2012, తెలుగు జానపద కళారూపాలు. హైదరాబాద్ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయము.

4. కృష్ణ శ్రీ. 1955. స్త్రీల రామాయాపు పాటలు. హైదరాబాద్ : ఆంధ్ర సారస్వత పరిషత్.

5. గంగాధరం, నేదునూరి . 1968. మిన్నేరు. రాజమండ్రి : ప్రాచీన గ్రంథావళి.

6. గోపరాజు, కొఅవి. 1982. సింహాసన ద్వాత్రింశిక. హైదరాబాద్ : ఆంధ్ర సాహిత్య అకాడమి.

7. గోపి.ఎన్ .2001. రాష్ట్ర స్థాయి జానపద కళోత్సవాలు. వరంగల్ : జానపద గిరిజ విజ్ఞాన పీఠం.

8.జోగారావు, ఎస్వి. 1961. ఆంధ్ర యక్ష గాన వాఙ్మయ చరిత్ర. రాజమండ్రి : ఆంధ్ర విశ్వ కళా పరిషత్.

9.తిమ్మకవి, కూచిమంచి. రాజశేఖర విలాసము. హైదరాబాద్ : ఆంధ్ర బుక్ హౌస్.

10.తెలుగు విజ్ఞాన సర్వస్వాలు – 3,10 సంపుటాలు,

11.తిక్కన, సోమయాజి. 1971. విరాట పర్వము. హైదరాబాద్ ఆంధ్ర సాహిత్య అకాడమి హైదరాబాద్.

12.దోణప్ప, తూమాటి. 1975. జానపద కళా సంపద. హైదరాబాద్ : అభినందన సమితి.

13.ధర్మారావు, తాపి. 1977. పెళ్ళి, దాని పుట్టు పూర్వోత్తరాలు.

14.ధూర్జటి. 1968. శ్రీకాళహస్తి మహత్యము, హైదరాబాద్ : ఆంధ్ర సాహిత్య అకాడమి.

15. నారాయణ రెడ్డి,సి. 1977. ఆధునికాంధ్ర కవిత్వం – సంప్రదాయములు, ప్రయోగములు.

16.నన్నెచోడుడు. 1968. కుమార సంభవము. హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
17.ననుమాస స్వామి. 2014. జానపద కళారూపాల్లో వృత్తి పురాణాలు. సికింద్రాబాద్ : వృత్తి పురాణ పరిశోధన కేంద్రం.
18.నారాయణామాత్యుడు, అయ్యలరాజు. 1977. హంసవింశతి. హైదరాబాద్ : ఆంధ్ర సాహిత్య అకాడమి
19.ప్రతాపరెడ్డి, సురవరం. 1949. ఆంధ్రుల సాంఘిక చరిత్ర. హైదరాబాద్ : సాహిత్య వైజయంతి ప్రచురణ.
20.ప్రేమలత, రావి . 2019. తెలుగు జానపద సాహిత్యం పుర గాథలు. హైదరాబాద్ : తెలుగు విశ్వవిద్యాలయము.
21.పాణి. 2013. అస్తిత్వాలు ఆధునికత మార్క్సిజం (వ్యాసాలు). హైదరాబాద్ : విప్లవ రచయితల సంఘం.
22.మోహన్, జిఎస్. 1981. జానపద విజ్ఞాన వ్యాసావళి. మలయనూరు : శ్రీనివాస పబ్లికేషన్స్.
23.ముద్దుపళని. 1936. రాధికాసాంత్వనం. మచిలీపట్నం : శృంగార కావ్య గ్రంథ మండలి.
24.యాదగిరి శర్మ,ఎన్. 1987. జానపద బిక్షుక గాయకులు, హైదరాబాద్ : ఉస్మానియా విశ్వవిద్యాలయము.
25.రామరాజు, బిరుదురాజు. 1990. తెలుగు జానపద గేయ సాహిత్యము. హైదరాబాద్ : జానపద విజ్ఞాన ప్రచురణలు.
26.రామరాజు, బిరుదురాజు(సం). 1974.జానపద గేయాలు – సాంఘిక చరిత్ర.
27.రాధాకృష్ణ, మిక్కిలినేని. 1992. తెలుగు వారి జానపద కళారూపాలు, హైదరాబాద్, తెలుగు విశ్వవిద్యాలయము.
28.రాధాకృష్ణ, మిక్కిలినేని. 1965. ఆంధ్ర నాటకరంగ చరిత్ర. విజయవాడ :నాగార్జున ఎంటర్‌ప్రైజెస్.
29.రాములు, పిల్లలమర్రి. 2012.తెలుగులో భక్తి కవిత్వం,సామాజిక విశ్లేషణ, హైదరాబాద్ : ప్రజాశక్తి.
30.లక్ష్మీరంజనం, ఖండపల్లి– బాలేందు శేఖరం. 1966. ఆంధ్రుల చరిత్ర–సంస్కృతి, మద్రాస్.

31.వెంకట సుబ్బారావు, తంగిరాల (సం).1978.కాటమరాజు కథలు. హైదరాబాద్ : ఆంధ్ర సారస్వత పరిషత్.

32.వెంకట సుబ్బారావు, తంగిరాల.1975.జానపద సాహిత్యం– వీరగాథలు.హైదరాబాద్ : ప్రపంచ తెలుగు మహాసభలు.

33.వెంకటేశం, ఎన్ఆర్.1995. బుడిగె జంగాలు భాషా సాహిత్య సాంస్కృతికాంశాల పరిశీలన. హైదరాబాద్ : దివ్యదీప్తి ప్రచురణలు.

34.శ్రీకృష్ణ దేవరాయలు. అముక్త మాల్యద, విజయవాడ : ఎమ్మెస్కో.

35.సుందరం, ఆర్వీయస్.1976.జానపద సాహిత్య స్వరూపం, హైదరాబాద్ : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

35.సుందరం, ఆర్వీయస్. 1983. ఆంధ్రుల జానపద విజ్ఞానం. హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.

36.సుబ్బాచారి, పులికొండ.2000. తెలుగులో కుల పురాణాలు ఆశ్రిత వ్యవస్థ.

37.సాంబశివరావు, గుమ్మా. తెలుగు జానపద ప్రదర్శన కళారంగం.

38. సోమనాధుడు, పాల్కురికి. 1989. బసవ పురాణం, హైదరాబాద్ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం.

39.సోమనాధుడు, పాల్కురికి. 1989. పండితారాధ్య చరిత్ర. హైదరాబాద్ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలము.

**ఇతర ఆధారాలు :-**

1. స్వరూపరాణి,చల్లపల్లి. 2019 జనవరి 15. “వివక్షలో బుడుంగుమన్న జంగాలు ” సారంగ పత్రిక.
2. అక్టోబర్.2002. “బుడిగె జంగాలు” ప్రస్థానం సమగ్ర – సాహిత్య పత్రిక

## Websites :

1. www.wikipidia.com (**జంగం కథలు**)
2. www.wikiwand.com (**జంగం కులం**)

# ఛాయ చిత్రాలు



ప్రదర్శన చేస్తున్న తూర్పాటి సంజీవయ్య & సాయమ్మ



పాడపోతుల వారి గృహములో
పెద్దమ్మ దేవత మరియు ఇతర దేవతల చిత్రం













పాడపోతుల వారికి హక్కు ఇచ్చినట్లుగా ఉన్న రాగి పలక











ప్రదర్శన సమయంలో వారు ఉపయోగించే వస్త్రాలు, ఇతర వస్తువులు